

website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

## బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు :
" సమాజ సేవారత్న " ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
అక్టోబర్ 2017 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-



ప్రముఖుల పరిచయం



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్

**శ్రీ వేమూరి ఆనంద సూర్యతో**

" యజ్ఞోపవీతం " ప్రత్యేక ఇంటర్వ్యూ విశేషాలు లోపలి పేజీల్లో...





మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు



**Type-1**

## " యజ్ఞోపవీతం "

పత్రిక నూతన చందాదారులుగా చేరాలనుకునే వారికి అద్భుత అవకాశం .

జీవిత సభ్యులుగా రూ. 2000/-లు చెల్లించే వారికి 14 సం॥రాల పాటు " యజ్ఞోపవీతం " పత్రిక పంపబడుతుంది. వీరికి యజుర్వేద సంధ్యా వందనం వి.సి.డి + సంధ్యా వందనం పుస్తకం + గాయత్రి అమ్మవారి ల్యామినేషన్ ఫోటో ఉచితంగా ఇవన్నీ పంపబడుతాయి. అంతే కాదు యజ్ఞోపవీతం పత్రిక ప్రచురించే గ్రంధాలకు మరియు ప్రమోట్ చేసే పుస్తకాలన్నింటికి 10% కమీషన్ తగ్గించి ఇవ్వబడుతుంది.

అక్టోబరు 1వ తేది నుండి డిశంబర్ 31 లోపు చెల్లించే వారికి ఈ సదవకాశం కలదు. త్వరపడండి.

జీవిత చందా రూ. 2000/- చెల్లించిన భార్యభర్త వారి ఫోటో మల్టీకలర్‌లో పత్రికలో ప్రచురించబడును.

**Type-2**

## జీవిత సభ్యత్వ పొందే వారికి మరో అద్భుత అవకాశం.

రూ. 2000/-లు రెండు విడతలుగా పంపే అవకాశం కలదు. మొదటి విడతగా రూ. 1000/- చెల్లిస్తే వారికి యజుర్వేద సంధ్యా వందనం వి.సి.డి. + సంధ్యా వందన పుస్తకం పంపబడుతుంది. రెండు నెలల కాలపరిమితిలో రెండవ విడత రూ. 1000/-లు చెల్లిస్తే శ్రీ గాయత్రి మాత ల్యామినేటెడ్ ఫోటో పంపబడును.

ఈ సదవకాశం అక్టోబరు 2017 నుండి డిశంబర్ 17 వరకు మాత్రమే.

రెండు విడతల పైకం చెల్లించిన వెంటనే జీవిత చందా దారుని భార్యభర్తల ఫోటో మల్టీకలర్‌లో ప్రచురించబడును.

**Type-3**

## యజ్ఞోపవీతం పత్రిక కొత్తగా చందాదారులను చేర్పించే వారి కోసం

10 మంది వార్షిక చందాలు చేర్పించిన వారికి శ్రీ గాయత్రిమాత ల్యామినేషన్ ఫోటో పంపబడును.

20 మంది వార్షిక చందాలు చేర్పించేవారికి యజుర్వేద సంధ్యా వందనం వి.సి.డి. + సంధ్యా వందనం పుస్తకం ఉచితంగా పంపబడును.

ఈ సదవకాశం అక్టోబరు 1 నుండి డిశంబర్ 31 వరకు మాత్రమే.

**Type-4**

## " యజ్ఞోపవీతం "

పత్రికకు 2 సం॥రాలు చందా రూ. 400/- చెల్లించే వారికి శ్రీ గాయత్రి మాత ల్యామినేషన్ ఫోటో ఉచితంగా పంపబడును.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316.

అకౌంట్ నెం. స్టేట్ బ్యాంక్ ఇండియా ఆన్‌లైన్ నెం. 30186257961

ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ వారి కొరకు IFS Code : SBIN0012918

సిండికేట్ బ్యాంక్ ఆన్‌లైన్ అకౌంట్ నెం. 36673070001720, IFS Code:SYNB00013667, యజ్ఞోపవీతం, మార్కాపురం పేరుతో పంపవచ్చు.

# ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక**

## ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి
2.హిందుత్వం
3.ఆస్తికత్వం
4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ
6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శప్రాయుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

## యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANK-ING I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.
S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.60/- చెల్లించవలెను.

**డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.**

వివరాలకు: యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.
సెల్: 9966250595.

ప్రకటనదారులు కూడా పైచిరునామాను సంప్రదించగలరు.

సెల్:9440458966.
ఫోన్: 08596-222325.
08596-222216.

ప్రారంభం:అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.



### గాయత్రి మంత్రం

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్



సంపుటి : 15(9) అక్టోబర్ -2017 సంచిక : 7

## విషయసూచిక


| | |
|---|---|
| యజ్ఞోపవీతం వివాహబంధం లభించు ప్రాంతాలు | : 4 |
| సంపాదకీయం | : 5 |
| నవంబరు,డిసెంబరు నెల ముహూర్తాలు,పండుగలు,సెలవులు | : 6 |
| ఏ.బి.సి ఛైర్మన్ శ్రీఆనందసూర్య పరిచయం | : 7 |
| ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ | |
| వేమూరి ఆనంద సూర్యతో ఇంటర్వ్యూ | : 8 నుండి11 |
| బ్రాహ్మణ కార్పొరేషన్‌కు అంకురార్పణ ఇక్కడే | :12 |
| చంద్రబాబుగారు అర్చకుల సమస్యలను తీర్చండి-ఆనందసూర్య వినతి | :13 |
| తెలుగుబ్రాహ్మణ సంఘ సేవలు అమోఘం | :14 |
| స్ఫూర్తి:- లలితాజ్యువలరీ అధినేత కిరణ్ పరిచయం | :15 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం | :16,17 |
| తెలంగాణ అర్చకులకు కే.సి.ఆర్ కానుక | : 18 |
| వార్తలు | : 19 |
| పరిచయం:- తెలుగు బ్రాహ్మణ మహిళకు అరుదైన గౌరవం | : 20 |
| రూ100కోట్లను వదలి,3ఏడేళ్ళపాపను దత్తత ఇచ్చి సన్యాసం తీసుకున్న దంపతులు | |
| కొచ్చెర్లకోట వంశ చరిత్ర | : 21 |
| **ధారావాహికం:**బ్రాహ్మణౌన్నత్వము -శ్రీమేరికపూడి సీతాపతిరావు | : 22 |
| **ధారావాహికం:**:ఉపనిష్కథలు-ఉషన్తి | : 23,24 |
| **ధారావాహికం:** వ్యక్తిత్వ వికాసం- వందమేకలను యగగుండంలో బలివ్వవచ్చా? | : 25 |
| రాష్ట్రస్థాయి సంఘాలు బ్రాహ్మణులకు ఏమిచేసాయో తెలుపగలవా? | : 26 |
| వార్తాచిత్రాలు | : 27 |
| **ధారావాహికం: మహనీయులు:** విజయకృష్ణగోస్వామి | : 28 |
| **ధారావాహికం:** ఆరోగ్య యజ్ఞం-రాళ్ళ ఉప్పులోని రహస్యాలు | |
| **ధారావాహికం:** మగబిడ్డకోసం | : 30 |
| ఏదేవుళ్ళకు ఏనైవేధ్యం పెట్టాలి | : 31 |
| **ధారావాహికం:** విద్యా,ఉద్యోగ సమాచారం | : 32 |
| **ధారావాహికం:** చిన్నారుల పేజి-ఆశ్రయరిత్యాగ దోషం | : 33 |
| **ధారావాహికం:** అక్టోబర్ నెల రాశిఫలాలు | : 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 36 |
| *వివాహసమాచారం* | : 37,38 |


email : yagnopaveetham@gmail.com
Website : www.yagnopaveetham.com

గమనిక: ఈపత్రికలో ప్రచురించిన వ్యాసాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలే. వాటికి పబ్లిషర్‌కు గానీ, ఎడిటర్‌కు గానీ సంబంధంలేదని స్పష్టం చేయుచున్నాము.-సంపాదకులు

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫతేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమత్తి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.
శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.
శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.
శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోప్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.
శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్ చేయవచ్చును.**

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. ఒరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.మీరు ఈ. యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ ఖర్చు కూడా లేకుండా నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు. అయితే మీరు ఏరోజు, ఎంత మొత్తం, ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966 250 595/ 9440458 966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు పోస్టాఫీసులో 0.50 పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. *అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.*

**యజ్ఞోపవీతం,శివాలయంవీధి, మార్కాపురం-523316, ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

*గమనిక:* యజ్ఞోపవీతం పత్రికపై మీ అభిప్రాయాలను ఒక పోస్టు కార్డుమీద అర్థయ్యేలా వ్రాసి పంపండి.ప్రచురిస్తాం!
-సంపాదకులు

## యజ్ఞోపవీతం పత్రిక, సాయిసన్నిధి,వివాహబంధం -5 ఈ ప్రాంతాల్లో కూడా లభించును.

హైదరాబాద్‌లో - శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924.
హైదరాబాద్‌లో - చందానగర్,హైదరాబాద్,సెల్: 7702221053.
తమిళనాడులో - పోరూరు,మద్రాసు,సెల్:9500039386.
కర్ణాటకలో: ధార్వాడా - సెల్:8660478528.
నెల్లూరులో- శ్రీకామేశ్వరప్రసాద్-సెల్: 9492933026,8309768129.
ఒంగోలులో -ఖద్దర్‌రోడ్ సెల్:8886133123.
వారిని సంప్రదించి అక్కడనే డబ్బు చెల్లించి పొందవచ్చును.

### సెప్టెంబర్ నెలలో యజ్ఞోపవీతం పత్రిక చందాలు చేర్పించిన ఆత్మీయులు

శ్రీకొండూరి వేంకట సుబ్రహ్మణ్యం,ఉండి- 12మంది వార్షికచందాలు
శ్రీవంకా శ్రీహరి ప్రసాదరావు,నెల్లూరు - ముగ్గురి వార్షిక చందాలు
అఖిల బ్రాహ్మణ నిత్యాన్న దాన సత్రం,త్రిపురాంతకం-5వార్షిక చందాలు.
వీరందరికీ ధన్యవాదాలు!

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి !!**


**చందాదరులకు గమనిక:**
**ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

### రచయితలకు విజ్ఞప్తి

బ్రాహ్మణులను చైతన్యపరిచే వ్యాసాలు,బ్రాహ్మణ ఔన్యత్యం చాటే వ్యాసాలు,కవితలు,బ్రాహ్మణుల ప్రముఖుల పరిచయాలు(వారిఫోటోతో) మాకు పంపిన మీ పేరుతో ప్రచురించగలం. -సంపాదకులు.

**అసాధ్యమన్న పదం మూర్ఖుల నిఘంటువులోనే ఉంటుంది.**

గాయత్రి యంత్రం







# సంపాదకీయం

## తెలంగాణా అర్చకులపాలిట కే.సి.ఆర్.ప్రత్యక్ష దైవమే!

తెలంగాణ అర్చకులు కలలో కూడా ఊహించని వరాలను ముఖ్యమంత్రి కే.సి.ఆర్ 'దసరా కానుక' గా ఇచ్చారని రాష్ట్రంలోని వివిధపత్రికలు కొనియాడాయి. వాస్తవానికి తెలంగాణా అర్చకులకు కే.సి.ఆర్ పునర్జీవితాన్నే ప్రసాదించారని చెప్పవచ్చు. నిత్యం తాము భక్తిశ్రద్ధలతో పూజించే భగవంతుడే అర్చకులను ఆదుకోవాలన్న ప్రయత్నం చేయలేదనే చెప్పాలి. అర్చకులు స్వామివార్ల అష్టోత్తరశతనామాలు పఠించి,వచ్చిన వ్యక్తుల గోత్రనామాలు బిగ్గరగా చదివి ఆశీర్వచనాలు అందిస్తే, అనేకనేకమంది ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులు కూడా అర్చకుని యోగక్షేమాలు తెలుసుకోకుండానే పదోపరకో శఠారలో వేసివెళ్లారు. కొందరైతే అర్చకునికి శఠారలో డబ్బిస్తే తమ దర్పం తగ్గుతుందని అన్నీ ఉచితంగా చేయించుకొని, రిక్తహస్తాలు చూపి వెళ్తున్న ఈ తరుణంలో అర్చకుల యోగక్షేమాలను కనుగొని అర్చకుని స్థితిగతులు మెరుగుపర్చాలని చిత్తశుద్ధితో చేసిన పనే ఇది. అర్చకులను ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా పేస్కేలు,పి.ఆర్.సి అమలుపర్చబడు తుందని వెల్లడించడమేగాక వాటి తాలూకు జి.ఓలను వారిచేతిలో పెట్టడం నిజంగా కే.సి.ఆర్. ప్రత్యక్ష దైవమే అని చెప్పాలి.

చాలీచాలని జీతాలతో తాతముత్తాలనుంచి నమ్ముకున్న అర్చకత్వంను ఇన్నాళ్లు ఆచరిస్తున్నందున కె.సి.ఆర్ భగవంతుడై ఆదుకున్నాడని అర్చకులు హర్షం వ్యక్తపరిచారు. పేస్కేలుతో ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న అర్చకునికి ఇక సమాజం వారిని జాలితో చూడకుండా 'ఆయనకేమండీ! మంచి జీతం,మంచి హోదా,మంచి కుటుంబం' అంటూ గౌరవమర్యాదలను ఇహ అర్చకులు పొందే అవకాశం ఏర్పడింది. అంతేకాదు ఈరోజువరకు కూడా ఒక దేవస్థాన అర్చకునిగా తనకు చేదోడు, వాదోడుగా తన దేవాలయంలో పనిచేసే పిల్లవాడికి పిల్లనిచ్చే స్థితి లేదు. కానీ ఈరోజు మా అబ్బాయికి మంచి జీతం ఎవరినీ దేహీ అని అడగాల్సిన పనిలేదని ఎపుడు తృప్తిగా చెప్పగలడో ఆ అబ్బాయికి వివాహం పెద్ద సమస్యే కాదు. వాస్తవానికి ఒక్క హైదరాబాద్,సికింద్రాబాద్ జంటనగరాల్లో పెళ్ళి కావాల్సిన అర్చకులు 6వేలమందికిపైగా ఉన్నారు. ఇక వారికి ఆసమస్యే ఉండదని ఘంటాపథంగా చెప్పవచ్చు.రాష్ట్రంలో 8వేల 625మంది అర్చకులు లబ్ది పొందుతున్నారంటే ఇంతకన్నా గొప్పవిషయం మరొకటి లేదని చెప్పవచ్చు. కే.సి.ఆర్‌కి బ్రాహ్మణులు,అర్చకులు ఎల్లవేళలా కృతజ్ఞతాభావంతోనే మెలిగి, ఆయనకు అన్నివిధాలా సహకరించవలసి ఉంది. 2017 నుండి అర్చకులపాలిట ప్రత్యక్ష దైవం కే.సి.ఆరే,ఇదే రీతిలో ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు అర్చకులకు పేస్కేలు,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు తెస్తే ఆంధ్ర రాష్ట్రంలో కూడా చంద్రబాబునూ దైవంగా అర్చకులు తమ గుండెల్లో పెట్టుకుంటారు. ఇందులో ఎలాంటి సందేహం లేదు.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు



# నవంబర్,డిసెంబర్ నెలల ముహుర్తాలు,పండుగలు,

**కార్తిక మాసం 20-10-2017 నుండి 18-11-2017 వరకు నవంబరు 2017**

1బుధవారం: కార్తిక శుద్ధ ద్వాదశి ఉత్తరాభాద్రా వృశ్చిక ఉ.7.56 అన్నప్రాసన.
3శుక్రవారం: కార్తిక శుద్ధ చతుర్దశి అశ్విని వృశ్చిక ఉ.7.48 అన్నప్రాసన.
6సోమవారం: కార్తిక బహుళ తదియ రోహిణి వృశ్చిక ఉ.7.37 అన్నప్రాసన.
9గురువారం: కార్తిక బహుళ షష్ఠి పునర్వసు వృశ్చిక ఉ.7.25 అన్నప్రాసన.
10శుక్రవారం: కార్తిక బహుళ సప్తమి పుష్యమి వృశ్చిక ఉ.7.21 అన్నప్రాసన.
12ఆదివారం:, కార్తిక బహుళ నవమి మఘ వృశ్చిక ఉ.7.13 **వివాహం**
15బుధవారం: కార్తిక బహుళ త్రయోదశి చిత్ర సింహ తె.1.36 **వివాహం.**
కార్తిక బహుళ ద్వాదశి హస్త వృశ్చిక ఉ. 7.02 **వివాహం,** అన్నప్రాసన.

**ార్గశిర మాసం 19-11-2017 నుండి 17-12-2017 వరకు**

**నవంబరు 2017**

23గురువారం: మార్గశిర శుద్ధ పంచమి ఉత్తరాషాఢ సింహ తె.1.04 వివాహం.
24శుక్రవారం: మార్గశిర శుద్ధ షష్ఠి శ్రవణం సింహ తె.1.00 వివాహం.

**శుక్రమౌఢ్యమి:** 29-11-2017రా.1:26ని॥ల నుండి 20-2-2018ఉ.5:21 వరకు

**పుష్యమాసం 19-12-2017 నుండి 17-1-2018 వరకు డిసెంబరు 2017**

22శుక్రవారం: పుష్య శుద్ధ చవితి శ్రవణం కుంభ ఉ.11.34 వ్యాపారం
24ఆదివారం: పుష్య శుద్ధ షష్ఠి శతభిషం కుంభ ఉ.11.26 వ్యాపారం.

## నవంబరు,డిసెంబరు నెలల పండుగలు,సెలవులు

| | |
|---|---|
| **1వతేది ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం చాతుర్మాస్య వ్రత సమాప్తి.** | **1వతేది మిలాద్-ఉన్-నబీ** |
| **4వతేది కార్తీక పౌర్ణమి,గురునానక్ జయంతి** | **2వతేది జ్యేష్ఠకార్తె** |
| **6వతేది విశాఖ కార్తె** | **3వతేది దత్తాత్రేయ జయంతి** |
| **7వతేది సంకష్టహర చతుర్థి** | **5వతేది పరశురామ జయంతి** |
| **10.గురుమౌఢ్యమి త్యాగం.** | **6వతేది సంకటహర చతుర్థశి** |
| **14వతేది బాలల దినోత్సవం.** | **9వతేది ఫలసప్తమి** |
| **16వతేది మాసశివరాత్రి** | **10వతేది కాలభైరవాష్టమి** |
| **19వతేది అనూరాధ కార్తె.** | **16వతేది మూల కార్తె,మాసశివరాత్రి.** |
| **23వతేది నాగపంచమి.పుట్టపర్తిసాయిబాబా జయంతి.** | **23వతేది నాగపంచమి.పుట్టపర్తిసాయిబాబా జయంతి.** |
| **24వ తేది సుబ్రహ్మణ్యషష్టి.** | **24వ తేది సుబ్రహ్మణ్యషష్టి.** |
| **27వతేది కాలభైరవాష్టమి** | **25వతేది క్రిస్మస్** |
| **30వతేది గీతాజయంతి.** | **26వతేది బాక్సింగ్ డే** |
| | **29వతేది ముక్కోటి(వైకుంఠ)ఏకాదశి** |

చేసిన తప్పును అంగీకరించేవాళ్ళు చాలా చాలా తక్కువమంది.

# బ్రాహ్మణ ఆత్మీయులు,బ్రాహ్మణ సంఘ నాయకులు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీవేమూరి ఆనందసూర్య పరిచయం . . .



*ఎక్కడోపుట్టి,ఎక్కడో పెరిగి చదువులమ్మ. . . ఈపాట అందరికీ గుర్తుండే ఉంటుంది.* స్టూడెంట్ నెం1లోని పాట. అయితే *ఇక్కడే(ఆంధ్రలో)పుట్టి... ఇక్కడే పెరిగి(ఆంధ్రలో)...బ్రతుకుబాటలో తెలంగాణాకేగి....ఇది ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య విషయం.* ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుజిల్లా భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో జన్మించిన ఆనందసూర్య, తూర్పు గోదావరిజిల్లా అత్తిలి మండలం స్కిన్నెరపురంలో కొంతకాలం ఉన్నారు. అనంతరం విజయవాడలో డిగ్రీ చదివిన తర్వాత హైదరాబాద్‌కు వెళ్లి అక్కడే స్థిరనివాసం ఏర్పరచుకున్నారు.

1959ఆగష్టు20న జన్మించిన ఆనందసూర్య, బి.ఏ చదివారు. 1980 ప్రాతంలో ఒంగోలు ఏ.పి.యస్.ఆర్.టి.సిలో 54రోజులపాటు గోడవున్ ఇన్‌చార్జిగా పనిచేశారు. ఏ.పి.యస్.ఆర్.టి.సిలో కాకినాడ సముద్ర లిబియాన్ షిప్‌ను యం.వి.దోనమార్గరితలో చేశారు. అనంతరం రంగారెడ్డిజిల్లా నాచారంలో మునిలాయిడ్స్ ప్రైవేట్ లిమిటెడ్,మరియు లక్ష్మీస్టార్చ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో తాత్కాలిక ఉద్యోగిగా కొంతకాలం పనిచేశారు. అనంతరం స్వయంగా రియల్ఎస్టేట్ వ్యాపారాన్ని హైదరాబాద్ ప్రారంభించి ఉన్నత స్థితికి చేరుకున్నారు. వీరికి 1993 నవంబరు 18వ తేదీన వీరికి వివాహం జరిగింది. రియల్ఎస్టేట్ రంగంలో తనదైన మెళుకువలతో ముందుకు సాగారు.


అనంతరం 1980లో భారతీయజనతాపార్టీ మరియు భారతీయ మగ్దూర్ సంఘ్‌లలో సామాన్య కార్యకర్తగా చేరి, కొలది కాలంలో ఆనందసూర్య తనదైన నాయకత్వ పఠిమతో చురుకైన ఆర్గనైజర్‌గా పెంపొందారు. తెలుగుదేశంపార్టీ విధానాలకు ఆకర్షితుడై 2003లో ఆ పార్టీలో చేరారు. సాధారణ కార్యకర్తగా చేరిన ఆనందసూర్య అనతికాలంలోనే టి.యన్.టి.యు.సి సంయుక్త కార్యదర్శిగాను, అనంతరం అధ్యక్షునిగాను పనిచేశారు.

హైదరాబాద్ నగర బ్రాహ్మణ సంఘ అధ్యక్షునిగా అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా కార్తీక సమారాధనలో వేలాదిమంది బ్రాహ్మణులను సంఘటితం చేసి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, హైదరాబాద్ నగరంలో ఒక బ్రాహ్మణ సంఘ నాయకునిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇదే ఉత్సాహంతో 2012లో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన అనే సంఘాన్ని స్థాపించారు. తెలంగాణా ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రాలలో విస్తృతంగా పర్యటించి,బ్రాహ్మణుల ఐక్యతకు కృషిచేశారు. ఆనందసూర్య బ్రాహ్మణవర్గంలో బలమైన నాయకులుగా మెలిగారు. తోటి బ్రాహ్మణుల పట్ల అభిమానంతో తన స్వంతనిధులను విపరీతంగా ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోయారు. అయినా ఆయన చెక్కుచెదరకుండా తోటి బ్రాహ్మణుడ్ని అక్కున చేర్చుకొని,ఇతోధిక సహాయం అందించడంలో ఆయనకు ఆయనేసాటి,ఇప్పటికి ఎవరూ సాటిరారనే చెప్పాలి.

తెలుగుదేశం పార్టీ అన్నా,తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబన్నా ఆయనకు ఎనలేని మక్కువ. 2014లో చంద్రబాబు‘వస్తున్నా!మీకోసం పాదయాత్ర”లో హైదరాబాద్ పుండి సుమారు 150బస్సులతో వేమూరి ఆనందసూర్య స్వస్థలమైన గుంటూరుజిల్లా రేపల్లిమండలం సూరేపల్లికి వచ్చి అక్కడ బహిరంగసభను ఏర్పాటుచేసి, బ్రాహ్మణుల తరుపున ఒక వినతిపత్రం చంద్రబాబుకు అందించారు. ఆనందసూర్య ఇచ్చిన వినతిపత్రంలో“బ్రాహ్మణులకు వెల్ఫేర్‌కార్పొరేషన్” ఏర్పాటు చేయాలనికోరగా, ఆ సభలోనే చంద్రబాబు తాము ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత బ్రాహ్మణులకు వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటుచేస్తానని,500కోట్ల నిధులు కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆ కార్పొరేషన్ తొలి ఛైర్మన్‌గా నియమితులుకాకపోయినా కొంతపరిణితిచెందిన కార్పొరేషన్‌కు రెండవ ఛైర్మన్‌గా నియమితుకావడం బ్రాహ్మణజాతి గర్వించదగ్గ విషయం.

చిన్న అవకాశాలే గొప్ప విజయాలకు దారి ఏర్పరచుతాయి.

# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీవేమూరి ఆనందసూర్యతో ఇంటర్వ్యూ...



*శ్రీవేమూరి ఆనందసూర్య ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పదవీస్వీకారంచేసి శతదినోత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా "యజ్ఞోపవీతం"పత్రికకు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ వివరాలు మా పాఠకుల కోసం. . .*

సంపాదకులు:*కార్పొరేషన్ ఛైర్మన్‌గా మీరు శతదినోత్సవాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మా శుభాకాంక్షలు!*

**ఛైర్మన్: ధన్యవాదాలు !**

సంపాదకులు: *బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మీరు తృప్తి చెందుతున్నారా?*

**ఛైర్మన్:** తృప్తిచెందడమేకాదు. చంద్రబాబు నాకు ఇచ్చిన ఈ అద్భుత అవకాశాన్ని నాజాతివారికి సహాయపడే *అవకాశం దక్కినందుకు మరింత తృప్తి చెందుతున్నాను.*

సంపాదకులు: *మీరు ఛైర్మన్ అయిన తర్వాత కొత్త పథకాలు ప్రారంభించారా?ఉన్న పథకాలు నిర్వహణలో లోపమేదన్నా కనిపించిందా?*

**ఛైర్మన్:** పాత పథకాలన్నీ కంటిన్యూ చేస్తున్నాం.కశ్యప పథకంలోనే భర్త వదిలేసిన వధువులకు,అలాగే 50ఏళ్ళగా పెళ్ళిచేసుకొని కన్యలకు అహల్య అనే కాన్సెప్ట్‌తో నెలకు రూ.1000/-ల పెన్షన్ ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టాం. సెప్టెంబర్ 30 తో ఈపథకం గడువుపూర్తిచేశాం.

సంపాదకులు: *చైతన్య వంటి ఋణపథకాలు రాష్ట్రంలో చాలామంది నిరుద్యోగ యువకులను నిరాశపర్చింది.దీనిపై మీ అభిప్రాయం?*

**ఛైర్మన్:** నిరుద్యోగ బ్రాహ్మణయువతకు ఉపాధికోసం ఏర్పాటు చేసిన ఈ చైతన్య పథకం చాలామంది నిరుద్యోగయువతను నిరాశపర్చినమాట వాస్తవమే. అందుకే ప్రత్యేకదృష్టితో జిల్లాలవారిగా గతంలో బ్యాంకు విల్లింగ్ లెటర్ ఇచ్చిన వారందరికీ ఇంటర్వ్యూలను నిర్వహించి ఇపుడిపుడే అన్నీ క్లియర్ చేస్తున్నాం.అతిత్వరలోనే వారికి ఋణసదుపాయం కలుగుతుంది.

సంపాదకులు: *బ్రాహ్మణవెల్‌ఫేర్‌కోసం కేటాయించిన టోల్‌ఫ్రీ నెంబరు **18001083579**.చాలామంది పనిచేయడంలేదని, పనిచేసినా తగిన రెస్పాన్స్ ఇవ్వడంలేదన్న విమర్శలు వస్తున్నాయి? ఈ సమస్య మీదృష్టికి వచ్చిందా?*

**ఛైర్మన్:** ఈ సమస్య నా దృష్టికి వచ్చింది.అందుకే ప్రత్యేక దృష్టితో రెస్పాండ్‌కావాలని సిబ్బందిని ఆదేశించాము. వారు ఒక కాల్ రిజిష్టర్‌చేసి వారు అందులో ఎవరు,ఎక్కడ నుంచి,దేనికోసం చేశారని వివరంతో ఒక రిజిష్టర్‌ను మెయిన్‌టైన్ చేస్తున్నాం.

సంపాదకులు: *క్రెడిట్ సొసైటీ మీ కార్పొరేషన్ క్రిందే ఉందా? దానిద్వారా ఏమైనా ఋణాలు ఇస్తారా?*

**ఛైర్మన్:** బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చెందినదే బ్రాహ్మణ సహకార కోఆపరేటివ్ సొసైటీ. దీనిద్వారా అతిత్వరలోనే ఋణసదుపాయం అరుంధతి,వశిష్ట పథకాల ద్వారా ఇస్తాము.ఏలూరులో బ్రాహ్మణ సహకారసొసైటీ 3వేల సభ్యత్వం ఉన్నందున అక్కడ కోఆపరేటివ్ బ్యాంకును ఏర్పాటుచేశాం.3వేల సభ్యత్వం దాటిన ప్రాంతాల్లో సహకార బ్యాంకులను ఏర్పాటుచేస్తాం.

సంపాదకులు: *వివాహంకాని పురోహితులకు,అర్చకులకు వివాహప్రోత్సాహం క్రింద ఏర్పాటు చేసిన "చంద్రశేఖర పథకం" ఏమయ్యింది? ఇప్పటివరకు ఎంతమంది సద్వినియోగపర్చుకున్నారు?వివరాలు చెప్పగలరా?*

**ఛైర్మన్:** వాస్తవానికి గతంలోనే ఈపథకం రూపొందించారు. అయితే అమలుకాలేదు. నేను ఛైర్మన్‌గా వచ్చిన తరువాత ఈపథకంను స్టడీచేయగా,ఇతర కార్పొరేషన్‌వారు రూ.50వేలు ఇస్తుండగా,మనవారు లక్షరూపాయలుగా రూపొందించారు.

మిగతా ప్రక్కపేజీలో . . .

8వ పేజీ తరువాయి. . .



దీన్ని అన్ని కార్పొరేషన్ల మాదిరిగానే మనం కూడా రూ.**50**వేలు ఇవ్వాలని నిర్ణయించాం.పెళ్ళి శుభలేక అప్‌లోడ్‌చేయాలి.వధువు,వరుని జాయింట్ పేరుతో **10**సంవత్సరాల కాలపరిమితితో డిపాజిట్ చేసి మేము అందజేస్తాం.ఇందులో వేదపండితులు కూడా వారి వివాహ సమయంలో దరఖాస్తుచేసుకోవచ్చు.

సంపాదకులు: *వేదవ్యాస పథకం ఎంతమంది వేదం చదివే విద్యార్థులు వినియోగించుకుంటున్నారు?*

**ఛైర్మన్:** ఈ పథకం ద్వారా వేదవిద్యను ప్రోత్సహించేందుకు కృషి జరుగుతుంది. ఇప్పటి వరకు **105**మందికి **12**లక్షల**60**వేలు విద్యార్థులకు ప్రోత్సాహంగా ఆగష్టు **17** వరకు అందజేయబడింది.

సంపాదకులు: *ఈ పథకం ద్వారా ఏ ఏ కోర్సులకు ఎంతెంత స్కాలర్‌షిప్ ఇస్తున్నారు? వివరిస్తారా...*

**ఛైర్మన్:** ఈ పథకం ద్వారా **8**స॥లనుండి **19**సం॥లోపు స్మార్తం నేర్చుకునే విద్యార్థికి నెలకు రూ.**1000/-**లు స్కాలర్‌షిప్ ఇవ్వబడుతుంది. ఈ స్మార్తం **6**ఏళ్ళుపూర్తయ్యేంత వరకు ప్రతినెలా స్కాలర్‌షిప్ ఇవ్వబడుతుందని,అలాగే మూలం చదివే **8-14**సం॥ల వయసులోపు వారికి **6**సం॥లు ప్రతినెలా వెయ్యిరూపాయలు,పథం నేర్చుకొనే **13**నుండి **17**సం॥లవయసు కలిగిన విద్యార్థులకు **3**సంవత్సరాలపాటు నెలనెలా **2**వేల రూపాయలు,క్రమం నేర్చుకునే **15**నుండి **17**సం॥ల లోపువారికి ఒకసం॥పాటు నెలకు రూ.**2**వేల **500**రూపాయలు,జఠనేర్చుకునే **16**నుండి **18**సం॥లోపు విద్యార్థులకు ఒక సంవత్సరంపాటు నెలకు రూ.**3**వేలు, గణం నేర్చుకునే **17-19**సం॥లోపు విద్యార్థులకు ఒక సంవత్సరంపాటు నెలకు రూ.**3**వేలు అందజేయబడుతుంది. తిరుపతి దేవస్థానం లేదా దేవాదాయశాఖ గుర్తింపు పొందిన వేదపాఠశాల విద్యార్థులకు మాత్రమే ఈ స్కాలర్‌షిప్ ఇవ్వబడుతుంది.

సంపాదకులు: *గాయత్రి క్యాష్ అవార్డు ఎవరైనా దరకాస్తుచేస్తున్నారా?*

**ఛైర్మన్:** ఈ పథకం ద్వారా **1-9**వ తరగతుల్లో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థికి రూ.**2**వేలు,**10**వతరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థికి రూ.**7,500/-**,ఇంటర్‌కు రూ.**10**వేలు,డిగ్రీకి రూ.**15**వేలు,పి.జికి రూ.**20**వేలు విద్యార్థుల్లో ప్రతిభకనపర్చిన వారికి కార్పొరేషన్ ఇవ్వబడుతుంది.ఇప్పటి వరకు **547**మందికి **59**లక్షల**80**వేలు పంపిణీచేయబడింది.

సంపాదకులు: *భారతీ పథకం ద్వారా ఇంతవరకు ఎంతమంది లబ్ధి పొందారు? ఎంత స్కాలర్‌షిప్ ఇవ్వబడింది?*

**ఛైర్మన్:** ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు **21**వేల**160**మంది లబ్ధి పొందగా,**25**కోట్ల**46**లక్షల**50**వేల రూపాయలు పంపిణీ చేయబడింది.అన్ని పథకాల్లో ఈపథకం ఎక్కువ పాపులర్ అయింది. వేలాదిమంది పేద బ్రాహ్మణ విద్యార్థులు ఎంతో ఆదుర్ధాగా ఎదురుచూస్తున్న పథకం ఇది.

సంపాదకులు: *విద్యార్థులకు స్కిల్ డవలప్‌మెంటు పోగ్రాం క్రింద ఎంతమంది లబ్ధి పొందారు?*

**ఛైర్మన్:** శిక్షణ మరియు స్కిల్ డవలప్‌మెంటుకు **357**మంది శిక్షణ పొందారు.వారికై కోటి రూపాయలు ఖర్చయ్యింది.

సంపాదకులు: *చాణిక్యపథకం ద్వారా ఇప్పటి వరకు లబ్ధి పొందినవారెందరు? .*

**ఛైర్మన్:** ఈ పథకం ద్వారా **4**వేల**189**మందికి రూ.**53**కోట్ల **45**లక్షల **31**వేలు సబ్సిడీగా అందించారు.

సంపాదకులు: *కశ్యప స్కీంద్వారా ఎందరు లబ్ధి పొందుతున్నారు? .*

**ఛైర్మన్:** కశ్యపలో ఆశ్రమాల్లో ఉండే వేయి **947**మందికి నెలకు రూ.**3**వేలు చొప్పున **136**లక్షల **29**వేలను,కశ్యపలో **60**ఏళ్ళు నిండిన వృద్ధులకు,వికలాంగులకు,వితంతువులకు ఆగష్టు **17**వరకు **13**వేలమందికి **15**కోట్లా **60**లక్షలు పంపిణీచేయబడింది.

సంపాదకులు: *గరుడపథకం-మృతిచెందినవారకి అంతిమసంస్కార ఆర్ధిక సహాయం ఎందరకు చేశారు?*

**ఛైర్మన్:** ఇప్పటి వరకు **579**మందికి **57**లక్షల**90**వేలు పంపిణీచేయబడింది.

సంపాదకులు: *వివిధ బ్రాహ్మణ సంక్షేమ పథకాల ద్వారా మొత్తం ఎందరు లబ్ధి పొందారు?*

**ఛైర్మన్:** **2017** మార్చి వరకు **41**వేల**884**మంది వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందగా,**98**కోట్లా**18**లక్షల **40**వేలు ఖర్చు చేయబడింది.

మిగతా ప్రక్కపేజీలో. . .

9వ పేజీ తరువాయి . . .



*సంపాదకులు: 2017-18 ఆర్థిక సంవత్సరంలో కార్పొరేషన్ వివిధ పథకాల ద్వారా ఎంత మంది లబ్ధి పొందుతారని భావిస్తున్నారు? ఎంత ఖర్చు కాగదని అంచనా ఉన్నదా?*

**ఛైర్మన్:** ఈ ఆర్థిక సంవత్సరంలో 46వేల 485మంది కొత్తగా లబ్ధిపొందనున్నారని, వీరికి 59కోట్ల 50లక్షలు ఖర్చుకాగలదని అంచనా.భారతి,గాయత్రి,వేదవ్యాస స్కాలర్ షిప్‌లకు 30వేలమంది లబ్ధికి,ఆగష్టు 17 నాటికి 19వేల5 దరకాస్తులు వచ్చాయని, 20కోట్ల రూపాయలు.వశిష్ట మరియు ద్రోణాచార్య స్కిల్ డవలప్‌మెంట్‌కు వేయి 350మంది లబ్ధి పొందను న్నారని,వీరికి కోటి రూపాయలు ఖర్చుకాగలదని అంచనా కాగా,ఆగష్టు 17నాటికి 357 దరకాస్తులు వచ్చాయని, చాణిక్యపథకం క్రింద ఈ యేదాది 1635మందికి 14కోట్ల 50లక్షల రూపాయలు ఖర్చురాగలదని అంచనా కాగా, ఇప్పటికి 2వేల900దరకాస్తులు పరిశీలనలో ఉన్నాయి.కశ్యప మరియు గరుడ క్రింద 13వేల 500మంది లబ్ధి పొందగలరని,వారికి రూ. 19కోట్లరూపాయలు,ఆగష్టు 17నాటికి,అంతకు ముందు వరకు పెండింగులో ఉన్న వాటిని కలిపి 15వేల 5మంది లబ్ధి పొందేలా చూడాల్సి ఉంది.

*సంపాదకులు: రాష్ట్రంలోని 13జిల్లాల్లో అత్యల్పంగా బ్రాహ్మణ సంక్షేమ పథకాలు వినియోగించుకుంటున్న జిల్లాలు ఏవి? అలాగే ఎక్కువ మంది అబ్ధిపొందుతున్న జిల్లాలు ఏవి?*

**ఛైర్మన్:** 13జిల్లాల్లో వై.యస్.ఆర్.కడపజిల్లాలో అన్ని పథకాలకు **అత్యల్పంగా** కేవలం 832మంది మాత్రమే లబ్ధి పొందారు.ఆ తర్వాత స్థానం విజయనగరం జిల్లాలో వేయి 391మంది మాత్రమే వినియోగించుకున్నారు. ***అత్యధికంగా*** వినియోగించుకుంటున్న జిల్లా తూర్పుగోదావరిజిల్లా.ఈ జిల్లాలో 5వేల124మంది వినియోగించుకున్నారు.ఆతర్వాతి స్థానంలో కృష్ణాజిల్లా ఉంది.ఈ జిల్లాలో 4వేల 273మంది లబ్ధిపొందారు.

*సంపాదకులు: కార్పొరేషన్ నిర్వహణక్రిందకి వచ్చిన సత్రాలు ఏమిటి?*

**ఛైర్మన్:** నెల్లూరుజిల్లాలోని ఐలూరు వెంకయ్య పంతులు సత్రం బిల్డింగ్‌ను తమ ఆధీనంలో ఉన్నదని,ఈ బిల్డింగ్‌లో షాపుల బాడుగలను కార్పొరేషన్ పొందుతున్నది. ఈ బిల్డింగ్‌లో బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యాలయాన్ని త్వరలో ప్రారంభిస్తాము.రెండవది. గుంటూరుజిల్లా యడవల్లివారి సత్రం కూడా కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకో బడిందని,అక్కడ అపర ఖర్మలు చేసుకొనేందుకు వీలు కల్పించబడుతుంది. రాష్ట్రంలో ఇంకా బ్రాహ్మణుల సత్రాలు అన్యాక్రాంతమై ఉంటే వాటిని కార్పొరేషన్ దృష్టికి తీసుకువస్తే వాటిని స్వాధీనపర్చుకొని, సత్ర స్థాపకుల లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహిస్తాము.

*సంపాదకులు: శ్రీకృష్ణ సుధామ దాన నిధి,అలాగే అక్షయ బ్రాహ్మణ నిధి గురించి వివరిస్తారా? వాటిద్వారా కార్పొరేషన్‌కు ఎన్ని నిధులు సమకూరాయి?*

**ఛైర్మన్:** శ్రీకృష్ణ సుధామ దాన నిధి ఇంత వరకు ఒక్కరూపాయి కూడా నిధి కూడా గతంలోగానీ, ఇపుడు గానీ సేకరించ బడలేదు.ఇక అక్షయ బ్రాహ్మణ నిధి క్రింద ఇప్పటి వరకు రూ.8లక్షల70వేల 234 మాత్రమే విరాళంగా వచ్చాయి.ఈ అక్షయ పథకం ద్వారా బ్రాహ్మణులు రూ.100/-ల నుండి ఎంతమొత్తమైనా విరాళంగా ఇచ్చిన బ్రాహ్మణులకు వినియోగపడే వివిధ పథకాలకు ఖర్చు చేయబడుతుంది.

*సంపాదకులు: ప్రకాశం స్వచ్ఛంధ సేవకుల పథకం ఎంతవరకు వినియోగపడుతుంది?*

**ఛైర్మన్:** కార్పొరేషన్‌పై ఆర్థిక భారం పడకుండా ఈ పథకం ఏర్పాటుచేయబడింది. అందుకే మండలస్థాయిలో బ్రాహ్మణుల అభ్యర్థుల నుండి దరఖాస్తుకోరాం విశేష స్పంధన వస్తున్నది. సమయం,శ్రమ,నైపుణ్యాలను వారినుంచి మేము కోరుతున్నాం.

*సంపాదకులు: భార్గవ భాగస్వామ్య పథకం ఎంతమంది లబ్ధి పొందారు?*

**ఛైర్మన్:** ఈస్కీము క్రింద ఇంతవరకు ఎవరూ వినియోగించుకోలేదు.మూడు దరకాస్తులు ప్రసుత్తం పరిశలనలో ఉన్నాయి. సర్టిఫైడ్ ఇంజనీర్‌తో ఎస్టిమేషన్,స్థలం వారి వారి కమిటీపేరుతో ఉండాలి. అంతేకాదు కమిటి రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి. ముందుగా 50శాతం నిధులతో సంబంధిత కట్టడం నిర్మించాలి.ఆతర్వాత 50శాతం నిధులు కార్పొరేషన్ విడుదలచేస్తాం.

10వ పేజీ తరువాయి . . .



సంపాదకులు: *మీరు ఛైర్మన్ గా వచ్చీరాగానే జిల్లా కో ఆర్డినేటర్లను,నియోజకవర్గ కో ఆర్డినేటర్లను తొలగించారు. ఈ చర్య వల్ల మీకు చెడ్డ పేరు వచ్చింది కదా! మీ సమాధానం-*

**ఛైర్మన్:** బ్రాహ్మణ కార్పొరేషన్ బ్రాహ్మణులకు సేవలందించాలన్న లక్ష్యంతో ఏర్పడింది. కోఆర్డనేటర్లకు,నియోజక కోఆర్డినేటర్లకు గౌరవవేతనం చెల్లిస్తున్నాం.ఇది ప్రస్తుతం కార్పొరేషన్‌కు కొంచెం భారమే.దీనికితోడు కొందరు కార్పొరేషన్ సంబంధించిన నియమనిబంధనలు కట్టుబడి పనిచేయడంలేదని గుర్తించాం. అందుకే అందర్నీ తొలగించాం.అంతేగాక కార్పొరేషన్‌కు ఉచితసేవలందిస్తామనే వారు అనేకమంది దరకాస్తుచేశారు. గతంలో బాగా పనిచేసినవారిని వారి ప్రొఫార్మన్స్‌తో మళ్ళీ రిక్రూట్ చేస్తాం. ఇది బ్రాహ్మణ సంస్థ. బ్రాహ్మణుల కోసమే వినియోగపడు తుంది. అదీ సేవాభావం ఉండేవారికి అగ్రతాంబూలం ఇస్తాం.

సంపాదకులు: *తెలుగుదేశంపార్టీ వారినే రిక్రూట్ చేయాలనే మీరు ఇలా చేస్తున్నారని కొందరు బ్రాహ్మణసంఘ నాయకుల విమర్శకు మీ సమాధానం-*

**ఛైర్మన్:** ఇందులో తప్పేం ఉంది. కార్పోరేషన్ ఏర్పాటుచేసింది,నిధులు కేటాయించింది,బ్రాహ్మణులకు వివిధ పథకాల ఫలాలను అందిస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వమే కదా! నిరుపేదలైన బ్రాహ్మణ లబ్ది దారులు సహాయపడటమే లక్ష్యం కదా!

సంపాదకులు: *చాణిక్య పథకం ఇంటర్వ్యూలో మీరు ప్రత్యేకంగా అధికార పార్టీ యం.యల్.ఏ లేదా తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జీల శిఫారసులేఖలు అడుగుతున్నారన్న ఆరోపణకు మీ సమాధానం-*

**ఛైర్మన్:** ఇందులో కూడా తప్పుగా భావించడంలేదు.. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది.ప్రభుత్వ పరంగా ఉన్న కార్పొరేషన్ మాది.ఇందులో కొంతలో కొంత మా పార్టీవారికి లబ్దిచేకూర్చి, వారి జీవితాలను వెలుగునింపుతున్నాం. మేము ఇస్తున్నది నియమనిబంధనలు పాటించే బ్రాహ్మణులకే కదా.

సంపాదకులు: *ఇటీవల జరిగిన నంద్యాల ఉప ఎన్నికల్లో,కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో మీ ప్రచారం వల్ల బ్రాహ్మణుల్లో తెలుగుదేశం పార్టీ ఓటుశాతం పెరిగిందని భావిస్తున్నారా?*

**ఛైర్మన్:** బ్రాహ్మణులు ఈ రెండు ఎన్నికల్లో **90**శాతం మేర తెలుగుదేశం పార్టీకే ఓటువేశారు. ఎన్నికల తర్వాత మావద్ద గల శాస్త్రీయ టెక్నాలజీతో ఇది గుర్తించాం.

సంపాదకులు: *రాష్ట్రంలోని బ్రాహ్మణసంఘాలను మీరు కలుపుకోవడం లేదని విమర్శ. మీరేమంటారు?*

**ఛైర్మన్:** మాతో కలిసేవారందరికీ మేము ఎప్పుడూ ఆదరణతో ఆహ్వానిస్తునే ఉంటాం.కార్పొరేషన్ మెరుగుదలకు వారి సలహాలు, సూచనలు తీసుకుంటాం.

సంపాదకులు: *మీకూ ఐ.వై.ఆర్‌కు సరిపడదా?*

**ఛైర్మన్:** ఆయనంటే నాకు వ్యక్తిగతంగా ఎనలేని గౌరవం.ఒకపార్టీకి చెందిన ప్రభుత్వంలో ఉండీ ప్రభుత్వాన్ని,ఆపార్టీ నాయకుడ్ని విమర్శించడం సరికాదు.అందువల్ల ఆయన విమర్శకు ప్రతి విమర్శ చేయక తప్పదు మరి.

సంపాదకులు: *కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్నపుడు ఆయన అధికార,నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారా?*

**ఛైర్మన్:** నో కామెంట్.చంద్రబాబుగారు ఆయనకు గౌరవంగా ఆ పదవి ఇచ్చింది.అవసరం అనుకున్నప్పుడు చెబుతాం.

సంపాదకులు: *బ్రాహ్మణ కార్పొరేషన్‌ను బి.సి.కార్పొరేషన్‌లో చేరుస్తారన్న వదంతులున్నాయి.మీ సమాధానం?*

**ఛైర్మన్:** ఐ.వై.ఆర్‌ను తొలగించిన సందర్భంలో చంద్రబాబు తాను నమ్మిన వ్యక్తి తనపై విమర్శించారన్న ఆవేదనకుగురై బి.సి.కార్పొరేషన్ నిర్వహణలోకి తేవాలని నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమే. అయితే ఈ విషయంపై ప్రస్తుత కార్పొరేషన్ జనరల్‌మేనేజర్ భవానీప్రసాద్, జనరల్ మేనేజర్ (ప్రోగ్రాం మరియు మార్కెటింగ్)కు చెందిన కె.వెంటక శాస్త్రిగార్లతో నేను సి.యంను కలిసి,మా మనుగడకు ముప్పు ఏర్పడుతుందనే ఆవేదనను విశ్లేషణతో వివరించడంతో బాబుగారు సహృదయంతో మా వినతిని ఆలకించి దేవాదాయ శాఖ క్రిందికే మన కార్పొరేషన్‌ను ఉంచారు. ఈ విషయంలో సహకరించిన బ్రాహ్మణ కార్పొరేషన్ అధికార బృందానికి కృతజ్ఞతలు.

మిగతా 12వ పేజీలో. . .

# 2013లో చంద్రబాబు "వస్తున్నా మీకోసం" పాదయాత్ర లో ఆనందసూర్య చేసిన విజ్ఞాపనే మన "బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్"



*ఈ ఫోటోకు అంత ప్రాధాన్య ఇచ్చేరేమిటండి అని మీరనవచ్చు. అయితే ఇది సిజంగా ప్రాధాన్యతగల ఫోటోనే. చంద్రబాబు 2013 ఫిబ్రవరి 23వ తేదీన గుంటూరుజిల్లాలో రేపల్లిమండలంలోని సూరేపల్లి గ్రామంలో ఇప్పటి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్,అప్పటి రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ముఖ్య కోఆర్డినేటర్,తెలుగుదేశం పార్టీ రాష్ట్రనాయకులు అయిన శ్రీవేమూరి ఆనందసూర్య చంద్రబాబు నాయుడుకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఆ వినతి పత్రంలో **బ్రాహ్మణులకు రూ.500కోట్లతో "బ్రాహ్మణ నిధి"ని ఏర్పాటు చేయాలని ప్రధాన డిమాండ్‌గా కోరియున్నారు. దీనిపై స్పంధించిన చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే బ్రాహ్మణు కోసం కార్పొరేషన్ ఏర్పాటుచేసి,వారి సంక్షేమానికి రూ.500కోట్ల నిధులను ఏర్పాటుచేయగలని హామీ ఇచ్చారు.** ఈ సభలో ఆనందసూర్యతోపాటు ప్రస్తుత పౌరసరఫరాశాఖామాత్యులు పత్తిపాటి పుల్లారావు,ఒంగోలుకు చెందిన తెలుగుదేశం నాయకులు టి.శ్రీరామమూర్తి తదితరులు ఉన్నారు.కార్పొరేషన్ అంకురార్పణ ఇక్కడే శ్రీకారం చుట్టబడింది.బాబు అధికారంలోకి రాగానే బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌ను ప్రారంభించారు. 2014-15 కు రూ. 25కోట్లు తొలి విడతగా మంజూరుచేశారు. 2015-16లో రూ. 35కోట్లు,2016-17లో రూ. 75కోట్లు,2017-18లో రూజ75కోట్లు,మొత్తం ఇప్పటి వరకు రూ. 210కోట్లను మన కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేశారు.దీనిలో రూ. 40కోట్లు క్రెడిట్ సొసైటీ ఖాతాకు జమయ్యింది.*

11వ పేజి తరువాయి....

సంపాదకులు: ***కార్పొరేషన్ లో నిధుల లేమి ఉందని ఐ.ఐ.ఆర్ తరచు చెప్పేవారు.ఇందులో నిజమెంత? మీరు ఛైర్మన్ అయినతర్వాత నిధులు ఎక్కువ కావాలని మీరు సి.యంను కలిసారా?***


**ఛైర్మన్:** ఐ.వై.ఆర్ నిధులు కోరడంలో తప్పులేదు. కార్పొరేషన్‌కు ఎక్కువ నిధులు ఉంటే ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది. అయితే ఉన్న నిధులు నిజమైన అర్హులైన పేదవాడడికి అందించేందుకు కృషిచేస్తున్నాం. నిర్ధిష్టంగా ప్రణాళికతో చంద్రబాబును కలిశాను. కేటాయించిన నిధులు సద్వినియోగంతో ఖర్చు చేయండి.అవసరమైతే మరికొంత నిధులు ఇవ్వగలమని హామీ ఇచ్చారు. బ్రాహ్మణ సంక్షేమార్ధం మరికొన్ని పథకాలు ఏవి ప్రవేశపెట్టాలి. వాటికి ఎంత నిధులు అవసరమైతాయి అని బ్రాహ్మణ మేథావులతో సలహాలు,సూచనలు తీసుకొని అనంతరం బాబును కలిసి విన్నవించి,నిధులను కోరతాం.

## ఒక పురోహితుని కుమారుని ఆరోగ్యానికి నెలా నెలా రూ.30వేలు అందిస్తున్న బ్రాహ్మణ కార్పొరేషన్


అనిల్‌శర్మ కుటుంబసభ్యులు


ఈఫోటోలోని వారు కర్నూలుకు చెందిన అనిల్ అనే పురోహితుని కుటుంబం. అనిల్,అతని భార్య మరియు కుమారుడు అజయ్‌శర్మ.కర్నూలులో పౌరోహిత్యం చేసుకుంటున్నారు.ఈ అబ్బాయికి హైపర్‌సిటివిటి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తండ్రి కార్పొరేషన్‌ను కలువగా ఆ అబ్బాయి ఆరోగ్యానికి అయ్యే మొత్తంను కార్పొరేషన్‌నే అందజేస్తున్నది. **సింధుతాయ్ సఫకల్ పథకం** క్రింద ప్రత్యేక పరిస్ధితుల్లో సహాయం ప్రతినెలా ఈ అబ్బాయి ట్రీట్‌మెంట్‌కు రూ. 30వేలు కార్పొ రేషన్ ఇస్తున్నది.గత ఏడాదిగా ఈ ట్రీట్ మెంటు జరుగుతున్నది. ఆరోగ్యం కొంత కుదటపడింది. ఆరోగ్యం పూర్తిగా బాగయ్యేంతవరకు కార్పొరేషన్ ఆర్ధికంగా సహాయపడుతుందని జనరల్ మేనేజర్ (ప్రోగ్రాం అండ్ మార్కెటింగ్) కె.వెంకటశాస్త్రి తెలిపారు.

కడుపు కాలుతున్న వ్యక్తి దేశభక్తుడిగా ఉండలేడు.



# చంద్రబాబు గారు!

# అర్చకులను ఆదుకోండి! - ఆనందసూర్య వినతి



ఆంధ్రప్రదేశ్‌లో అర్చకులు అనుభవిస్తున్న స్థితి గతుల గురంచి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబును కలిసి తగురీతిన అర్చకులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

సాంప్రదాయ వృత్తులలో బ్రాహ్మణులు నిర్వహించే వృత్తి అర్చకత్వం.నియమనిష్టలతో,నిత్యం దైవారాధనతో గడుపుతూ, పవిత్రంగా జీవించే అర్చకులపట్ల సమాజంలో ముఖ్యంగా గ్రామీణప్రాంతంలో విశేషమైన గౌరవ ప్రపత్తులు ఉండటమే గాక వారి సలహాలను,సూచనలను ప్రజలు అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుందనే విషయం మీరెరుగనిది కాదు.

దేవాదాయశాఖవారి గణాంకాల ప్రకారం మన రాష్ట్రంలోని 13జిల్లాలలో 22వేల253 వివిధ కేటగిరిలకు చెందిన దేవాలయాలు ఉన్నాయి.వీటికి అదనంగా మరో 2వేల221 సత్రాలు,ట్రస్ట్‌లు ఉన్నాయి. వీటిలో అధికారిక లెక్కల ప్రకారం సుమారు 7వేల359మంది అర్చకులు పనిచేస్తున్నారు.

రాష్ట్రంలోని ఆలయాలను ఆదాయ పరంగా 6ఏ,6బి,6సి కేటగిరిల క్రింద విభజించడం జరిగింది. వీటిలో ఏటా 25లక్షల రూపాయల ఆదాయం వున్న ఇలయాలు (6ఏ)క్రింద 207 దేవాలయాలు ఉన్నాయి.వీటిలో పనిచేసే వేయా449మంది అర్చకులకు నెలసరి వేతనం సగటున రూ.20వేల773 ఉంది. 6బి క్రింద సాలీనాలక్షల నుండి 5లక్షల రూపాయల ఆదాయం కలిగిన దేవాలయాలు వేయి327 ఉండగా,వీటిలో పనిచేస్తున్న 837మంది అర్చకుల సగటు వేతనము రూ.5వేల519గా ఉంది. ఇదే కేటగిరికి చెందిన 5 నుంచి 25లక్షల ఆదాయం కలిగిన 798 దేవాలయాలలో పనిచేస్తున్న 860మంది అర్చకుల సగటు నెల వేతనము రూ.5వేల519గా ఉంది.సగటు ఆదాయం 2లక్షల లోపు వున్న 6సి కేటగిరి ఆలయాలు 21వేల947కాగా,వీటిలో పనిచేస్తున్న 4వేల2016మంది అర్చకులగటు నెల వేతనం రూ.3వేల940గా ఉంది.వీరిలో పే కమీషన్ వేతనాలు అందుకునే వారి సంఖ్య వేయి 356మంది మాత్రమే.మిగిలిన 5వేల996మంది కన్సాలిడేటెడ: వేతనం గానీ,ధూప దీప నైవూద్యం పథకం కింద అందించే గ్రాంటు గాని అందుకుంటున్నారు.ధూపదీప నైవేద్యం పథకం క్రింద సగటున నెలకు రూ.2వేల 500 పుంచొ రూ.5వేలు అందుతున్నది.

సుంప్రీకోర్టు తీర్పు ననుసరించి ఏ.పి.చారిటబుల్ మరియు హిందూ రిలిజయస్ ఇనుస్ట్యూషన్ మరియు ఎండోమెంట్ చట్టం,1987 (యాక్ట్30/87) సెక్షన్ 65కు అదనంగా 65ఏ జోడించడం జరిగింది.సుప్రీంకోర్టు తీర్పులో డబ్ల్యు.పి(సి)నెం.638/ 1987 అర్చకులకు ఇతర దేవాలయ సిబ్బందికి వేతన నిధిని కార్పస్‌గా ఏర్పాటు చేయమని ఆదేశించారు.ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.417 తేది 20-12-2014లో 250కోట్ల రూపాయలతో ఈ కార్పస్ నిధిని ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో దేవాదాయ శాఖ కమీషనర్‌వారి 50కోట్ల రూపాయలు,తిరుమల తిరుపతి దేవస్థానం 100కోట్ల రూపాయలు,ఇ.ఏ.యఫ్ కాంట్రిబ్యూషన్ ద్వారా జమచేయబడిన 100కోట్ల రూపాయలతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి ఎండోమెంట్స్ చట్టం 30/87, సెక్షన్ 6 కింద నోటిఫై చేయబడ్డ దేవాలయాలలో పనిచేస్తున్న అర్చకులకు ఇతర థార్మిక సిబ్బందికి కనీస వేతనంగా నెలకు రూ.6వేలు,వేతనంగా ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేశారు.కొన్ని దేవాలయాలలో ఎండోమెంట్స్‌శాఖ ద్వారా పెన్షన్,ఇతర సదుపాయాలు పొందుతున్న ఉద్యోగులను మినహాయించడం జరిగింది.సోక్షన్ 65,సబ్ సెక్షన్ 5 కింద ఉన్న దేవాలయాల సొమ్ము వార్షికంగా ఈ కార్పస్ ఫండ్‌కు చెల్లించవలసిన సొమ్మును కూడా ప్రభుత్వ జి.ఓ.యం.యస్.820,తేది.1-7-2008,రెవిన్యూ (ఎండోమెంట్స్,1) డిపార్టుమెంటు ద్వారా ప్రకటించారు.కానీ ఉత్తర్వులు ఇంతవరకు అమలుకు నోచుకోలేదు.తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఏటా 100కోట్ల రూపాయలను చిన్న జీయర్‌స్వామి ట్రస్టుకు చెల్లిస్తున్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఇందుకోసం 100కోట్లరూపాయలు చెల్లించడం ఇబ్బందికరం కాదు.కనుక ప్రభుత్వం గతంలో జారి చేసిన ఉత్తర్వులు అమలు జరిపితే అర్చకులకు మేలు చేకూరుతుంది.కావున ముఖ్యమంత్రిగారు దయతో తగు చర్యను తీసుకోవలసిందిగా కోరుతూ. .



ఇట్లు
మీ.. వేమూరి ఆనందసూర్య

న్యాయబుద్ది ఉన్నవాళ్ళకే మనశ్శాంతి సాధ్యం.

# తెలుగు బ్రాహ్మణ మహాసభ సేవలు అమోఘం


ఐవైఆర్ కృష్ణారావును మెమెంటోతో సత్కరిస్తున్న నిర్వాహకులు

ప్యారీస్: ఆర్థికంగా చితికిపోయిన తెలుగుబ్రాహ్మణులకు,విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేస్తూ తెలుగు బ్రాహ్మణ మహాసభ (టి.బి.యం) విద్యాధన్ ట్రస్ట్ ఘనకీర్తిని స్వంతం చేసుకున్నదని ఏ.పి.బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ రిటైర్డ్ ఐ.ఏ.యస్.అధికారి ఐ.వై.ఆర్.కృష్ణారావు ప్రశంసించారు. స్థానిక వెస్ట్ మాంబళం కోవిలూర్ మఠాలయంలో సెప్టెంబర్10వతేదీన తెలుగు బ్రాహ్మణ మహాసభ టిఇ.బి.యన్ విద్యాధన్ ట్రస్ట్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. బ్రాహ్మణ విద్యార్థులు బ్రాహ్మణేతర విద్యార్థులు 69మందికి రూ.2.89లక్షల నగదును పంపిణీచేసి అభినందించారు. గురువులు సీనియర్ సిటిజనను ప్రముఖులను వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. టి.బి.యం అధ్యక్షులు ఆర్.శంకరన్ ఆహ్వానం పలుకగా,కార్యదర్శి గోటేటి వెంకటేశ్వరరావు టి.బి.యం.విద్యాధన్ సేవల గురించి సభకు వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐ.వై.ఆర్.కృష్ణారావు సభనుద్దేసించి మాట్లాడుతూ ఆర్థికంగాచితికిపోయిన వారిని ఆదుకోవడం సామాజిక ధర్మమని ఆసేవలను టి.బి.యం 35 ఏళ్ళగా కొనసాగించడం ప్రశంసనీయ మని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఏర్పాటుచేసిన నగదు పురస్కార్ సభకు తాను ముఖ్య అతిథిగా పాల్గొనడం ఆనందదాయకమన్నారు. తమిళనాడులో నివసిస్తున్న తెలుగువారు మాతృభాషపట్ల మమకారం పెంచుకోవాలని భాష ఉనికి కోల్పోతే దానికి మూలమైన సంస్కృతి, సాంప్రదాయాలు మనుగడను కోల్పో



యే ప్రమాదం ఉందని అభిప్రాయం వ్యక్త చేశారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్‌గా తాను వ్యవహరించిన సమయంలో ఎలైట్ సమావేశాలు జరిపి పలు స్వచ్ఛంధ సంస్థల ద్వారా రిజర్వేషన్ సౌకర్యంలేని వర్గాలకు చెందిన విద్యార్థులకు సహాయం అందజేసేలా చేసిన కృషివల్ల లక్షలాదిమంది విద్యార్థులు లబ్దిపొందారని తెలిపారు. టి.బి.యం కూడా సమాజంలో ఒకస్థాయిని సంపాదించుకున్న వ్యక్తులను గురించి వారి సహాయసహకారాలు పొంది,సేవలను మరింత విస్తృతం చేయాలని కృష్ణారావు సూచించారు.ఈ కార్యక్రమంలో ముందుగా గోటేటి వెంకటేశ్వరరావు తన కీనోట్ ప్రసంగంలో తన ట్రస్టు తరుపున విద్యా,వసతి,వివాహం తదితర కార్యక్రమాలను 33ఏళ్ళగా దాతల సహకారంతో విజయవంతంగా కొన సాగిస్తున్నామని తెలపారు.వలసరవాకంలో ఉన్న ఫ్లాట్‌లో సి.ఏ విద్యార్థులకు ఉచిత కోచింగ్ నేర్పడంతోపాటు 50మంది పేద విద్యార్థులను సంవత్సరం పాటు చదివించేందుకు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.21మంది నిర్వాహకులు 21మంది కమిటీ సభ్యుల సహకరాంతో విద్యార్థులకు సహాయం చేస్తామని వెంకటేశ్వరావు తెలిపారు.టి.బి.యం.విద్యాధన్ ట్రస్ట్ ఛైర్మన్ బి.యస్. మూర్తి,కార్యదర్శి టి.శంకర్,మాజీ అధ్యక్షులు ఆత్మరామన్ ముత్యాల్‌పేట హయ్యర్ సెకండరీస్కూలు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు జె.కుమారరామన్ పలువురు సీనియర్ సిటిజన్లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖాంధ్ర సంపాదకులు గోటేటి శ్రీరామారావు,ద్రావిడదేశం వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణారావు,సంస్థ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు. ఆత్మారామన్, కుమార రామన్‌లు సంస్థసేవల నిమిత్తం తలా రూ.10వేలు విలువగల చెక్కులను అందజేశారు.

చదవండి! **సాయిసన్నిధి** సెల్:9966250595.

**బాబా ఆత్మీయుల మాసపత్రిక**, వార్షిచందా రూ.200/–, విడిప్రతి రూ.15/–

**చిరునామా:**–సాయిసన్నిధి,5/51,శివాలయం వీధి,మార్కాపురం–523316. ప్రకాశంజిల్లా

# స్ఫూర్తి లలితాజ్యూవలర్ అధినేత కిరణ్ గురించి. . .



ఇటీవల అన్ని టి.వీల్లోను,పత్రికల్లోను విశేషంగా ప్రకటనలు జుప్పిస్తున్న లలితా జ్యూవలర్స్ అధినేత కిరణ్ గురించి తెలుసుకుందాం! ఒక సాధారణవ్యక్తి ఈరోజు దేశంలో 12 జ్యూవెలరీ షోరూమ్సు నిర్వహిస్తు,సుమారు 250కోట్లరూపాయల టన్నవర్ చేస్తున్న వ్యక్తి పుట్టిపెరిగింది ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో. అయితే వారి పూర్వీకులు రాజస్తాన్‌కు చెందినవారు. తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్‌కు వలస వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. పెద్దగా చదువుకోని కిరణ్ బంగారు పని చేసే వర్కర్లతో అనుబంధం కలిగి,వారితో కలిసి బంగారు వస్తువులను తయారుచేసి మద్రాసులో లలితా జ్యూవలరీ షాపులో విక్రయిస్తుండేవాడు. కొలది కాలంలోనే మంచి వ్యాపారవేత్తగా ఎదిగారు.ఆ సమయంలో మద్రాసులోని లలితా జ్యూవలర్స్ సంస్థ సంక్షోభంలో ఉండగా కిరణ్ 1999లో ఆ సంస్థను కొనుగోలు చేసి ఈరోజు 250కోట్ల టన్నవర్‌గల సంస్థ అధినేతగా ఎదిగారు. దేశంలో 12వరకు పెద్ద జ్యూవలరీ షోరూములు నెలకొల్పగా మన తెలుగు రాష్ట్రాల్లోనే ఐదు షోరూములు ఉన్నాయి.

ఒకప్పుడు కిరణ్ దేశంలోని ప్రధాన జ్యూవలరీ షోరూమువారికి బంగారు వస్తువులు తయారుచేసి వారి విక్రయించడం చేసేవారు.కిరణ్ వర్కర్‌గా తన ప్రతిభను పరిక్షించేందుకు తన తల్లి బంగారు గాజులను కరిగించి,దాంతో కొత్త వస్తువులను తయారుచేసి, ఆ నగలు మద్రాసులోని లలితా జ్యూవలరీ షాపులో ఎక్కువ ఆదాయంతో విక్రయించారు.అనంతరం ఆషాపువారి కావలసిన డిజైన్లను తన ప్రతిభతో తయారుచేసి విక్రయించడం ప్రారంభించారు.


నేటి యువతకు కిరణ్ స్ఫూర్తి. చదువు ఉన్నతంగా చదవకపోయినా,తాను కష్టపడి,ఇష్టపడిన బంగారు పనిలో మెళుకువలు నేర్చుకొని,కొన్ని కోట్లమందికి ఆదర్శంగా నిలిచారు.ఈరోజు దేశంలోని అన్ని ప్రధానమైన జ్యూవలరీ షాపు అధినేతలకు గొప్ప పోటీదారుడయ్యారు.0.1శాతం లాభమే తనకు చాలని,నిజాయితీగా సంపాదిస్తే అదే తనకు తృప్తి అని,బంగారు వ్యాపారంలో వ్యాపారస్తులు ఇంతకాలం ఎక్కువ లభాలను దోచుకున్నారని ఆయన స్పష్టంగా వెల్లడిచేస్తున్నారు.

**దానశీలిగా. . .**

కిరణ్ తన స్వస్థలమైన రాజస్థాన్‌లో దాదాపు 12కోట్ల రూపాయల వ్యయంతో ఒక పాఠశాలను,వైద్యశాలను నిర్మిస్తున్నారు. 2018 తర్వాత తన సంపాదనలో సగాన్ని స్వచ్ఛంధ సేవలకు వినియోగించాలని నిర్ణయించారు.స్వయం కృషితో ఎదిగిన ఈ కిరణ్ జీవితం నేటి యువతకు మార్గదర్శి.

నేడు లలితాజ్యూవలరీ తెలుగురాష్ట్రాలలో షోరూములు ప్రారంభిచాక కోట్ల రూపాయల టర్నవర్‌లో విజయవంతంగా నడుస్తున్నాయి. అలాగే వినియోగదారులు తక్కువ వెలకే తమకు నచ్చిన రకరకాలైన నగలను కొనుగోలు చేస్తున్నారు. ఇది శుభపరిణామం.

## క్రైస్తవ ప్రచార సారథికి తిరుమల తిరుపతి దేవస్థాన ఛైర్మన్ పదవా?







గత తిరుమల తిరుపతి దేవస్థాన పాలకవర్గంలో ఒక ధర్మకర్తగా ఉన్న పుట్టా సుధాకర్ యాదవ్‌ను నూతనంగా నియమించనున్న తిరుమల తిరుపతి దేవస్థాన పాలకవర్గ ఛైర్మన్‌గా నియమించనున్నట్లు వివిధ పత్రికల్లో ప్రచురితమైంది. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా గ్రీన్‌సిగ్నల్ కూడా ఇచ్చినట్లు పత్రికల్లో ప్రధాన వార్తలుగా వచ్చాయి. ఈయన మన ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుని వియ్యంకుడు.అయితే ఈ పుట్టా సుధాకర్‌యాదవ్ గతంలోనే తి.తి.డి.పాలకవర్గ సభ్యులుగా, ప్రొద్దుటూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జిగా ఉన్న ఈయనక్రైస్తవ సభకు ముఖ్య అతిధిగా పాల్గొన్నారని ఒక పోస్టర్‌లో పేర్కొనబడింది.పుట్టా సుధాకర్‌యాదవ్ క్రైస్తవ మత ప్రచార సభ అయిన **యేసు స్వస్థతగిరి తిరుణాల మహోత్సవంలో** ఆయన ఫోటోతో ముఖ్య అతిధిగా ముద్రించ బడింది.ఇది 2016నవంబరు 14,15 తేదీలలో మైదుకూరులోని హైవేలో జరిగిన సభ తాలూకు పోస్టర్. క్రైస్తవ ప్రచారకునికా తి.తి.డి.ఛైర్మన్ పదవి అని నెట్‌లో ఈ పోస్టర్‌తో హల్‌చెల్ చేస్తున్నది.

***కొసమెరుపు:- నెట్‌లో ఈవార్త ప్రచారం కావడంతో సి.యం ఈ ప్రతిపాదనను విరమించుకున్నట్లు తెలిసింది.***

వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

ధారావాహికం

# ఆధ్యాత్మ రామాయణం



-శ్రీ గోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

*గతసంచిక తరువాయి. . .*

## సుందరాకాండము



**రా**మంకితమగు ముద్రిక గల ఉంగరమును జూచి, సీత అత్యంతానంద భరితురాలై, కళ్ళకు అద్దుకుని, శిరమున ధరించి, కళ్ల వెంట ఆనంద భాష్పములు రాలుచుండగా- "వానరోత్తమా-నీవు నా ప్రాణదాతవు, బుద్ధిశాలివి, రామునియందు భక్తియుతుడవు, ప్రియకరుడవు, నీయందు రాఘవునికి ప్రబల విశ్వాసము కలదన్నట్టు తోచుచున్నది. కాకున్నచో అన్యుణ్ణి రాముడెటుల పంపును ? హనుమా-! నా దు:ఖాదికమంతయూ చూచితివి కదా-నాయందు ఎటుల దయ కలుగగలదో ఆ విధముగా రామునికి వివరింపుము. ఉత్తమశీలీ! నా ప్రాణము యింక రెండు నెలలపాటే నిలుచునని రామునికి తెలుపుము. రాముడే ఇటకు రానిచో, ఆ దుర్మార్గుడు నన్ను భక్షించగలడు. అందుచే శీఘ్రముగ కపీంద్రుడగు సుగ్రీవునితో కూడి, వానర సైన్యము వెంట నిడుకుని రావణుని యుద్ధమునందు సపుత్ర సపరివారముగా సంహరించి, నన్నిటనుంచి విడిపించమని తెలుపుము. వేదముల్లో, ఋషులూ మునులచే, బ్రాహ్మణులచే వర్ణింపబడిన అతని పరాక్రమునకు తగినదీ రావణ సంహరమని తెలుపుము. ఎంత శీఘ్రముగా రాముడు రావణున్ని వధించి, నన్ను తరింపచేయునో, అట్టి విధముగా నీవు తెలియచేయుము. హనుమా! నీ వాక్కుతో ఈ ధర్మకార్యమును చేయుము' అనీ సీతమ్మ దీనముగా పలికినది.

తల్లీ! నేను చూచునది చూచినట్లు రామునికి వివరించి చెప్పెదను, అంతట రాముడు లక్ష్మణునితో, సాయుధులైన వానర సైనికులతో సుగ్రీవుడు వేగిరమే రాగలరు. దశకంఠుని సకుటుంబ సపరివారముగ సంహరించి, నిన్ను అయోధ్యకు గొనిపోగలడు. ఇది నిశ్చయము, సందేహము వలదు అంటూ ధైర్యవచనములు పలికెను.

జానకి మరల ఇట్లనెను -**'రాఘవుడు అసమాన్యుడైననూ ఇంతటి సువిశాల సాగరమును వానర సైన్యముతో ఎటుల దాటి రాగలడు'** అని ప్రశ్నించగా- రామలక్ష్మణ పురుష పుంగవులిరువురూ నా భుజస్కందములపై నధిరోహించి రాగలరు. వానరేశ్వరులు సుగ్రీవుడు సైన్యముతో సహా ఆకాశ మార్గమున క్షణములో రాగలడు. ఇందెట్టి సందేహము గానీ, సంశయము గానీ పడవలదు.

తల్లీ! నాకనుజ్ఞ నిమ్ము. రాముణ్ణి, అతని సోదరుణ్ణి చూచుటకు త్వరగా వెళ్ళవలెను, వారిని చూచి , నీకడకు తొందరగా వచ్చుటకు త్వరపెట్టెదను. దేవీ-రాఘవుడు నన్ను విశ్వసించుటకై ఏదైనా ఒకటి అభిజ్ఞానముగ నీయుము. ఇక నేను వేగిరముగ మరలి పోయెదను' అనంగనే-

జనక సుత తన కేశపాశమునున్న చూడామణి తీసి యిచ్చెను. దీనితో లక్ష్మణ సహితుడగు రాముడు తప్పక విశ్వసించగలడు- అని యిస్తూ, నాయనా హనుమా- గుర్తుకై మరోకటి కూడా నీకు చెప్పెదను, వినుము! ఒకనాడు చిత్రకూటమునందు ఏకాంతమున మేముండగా, నా అంకమున రాఘవుడు శిరస్సు నుంచుకుని నిద్రించుచుండెను. అంతట ఇంద్ర పుత్రుడు కాకిరూపమున వచ్చి, మాంసమును ఆశతో నా ఎర్రని పాదాంగుష్ఠమును గోళ్లతో పలుమారులు చీరెను. అంతట నిద్దురనుంచి లేచిన రాఘవుడు నా పాదము గాయపడినది చూచి, ప్రియసఖీ - ఏ దురాత్మునిచే నీకిట్టి అప్రియ కార్యము జరిగినది' అని అనుచుండగనే ఆ వాయసము మరల రక్తసిక్తమగు గోళ్ళతో పరుగిడిచూ వచ్చుచుండుట జూచి, రాఘవుడు కోపము చెంది. ఒక గడ్డిపరకను తీసి దివ్యాస్త్రముగ అభిమంత్రించి, ఆ వాయసముపై వదలగా, అది జ్వలించుచు వాయసము వెంట పడెను. ఆ వాయసము భయపడుచు లోకములన్నియు తిరిగెను. ఇంద్ర బ్రహ్మాదులెవ్వరూ రక్షింపలేకపోయిరి. అప్పుడా వాయసము తిరిగి వచ్చి రాముపాదాలపై బడెను. శరణాగతుడగు రామచంద్రుడు అతని పట్ల కరుణారసభరితుడవుతూ-

**'నా అస్త్రమునకు తిరుగులేదు. అందువలన ప్రతిగా ఒక కన్నును సమర్పించి పొమ్ము'**-అనగా వాయసము ఎడమ కన్ను యిచ్చి పోయెను. రాముడంతటి పౌరుషశాలీ, ధీశాలీ! నా పట్ల ప్రేమమూర్తీ అయ్యుండీ, ఎందుకు నాపట్ల ఉపేక్ష వహించుచుండెను, అతడు రఘువంశ దీపకుడే -యని అనుచుండగా-హనుమ-తల్లీ! నీవు యిక్కడ ఉంటివని రఘూత్తము డెరింగి యుండిన, రాక్షసులతో నిండిన లంకను క్షణములో భస్మము చేసి యుండెడివాడు.

అపుడు జానకి **'వత్సా! నీవు అతి చిన్న శరీరము కలవాడివే! ఎటుల రాక్షసులతో పోరగలవు, వానరులందరూ నీవంటి వారే అగుదురు కదా'** యని సంశయం తెలిపెను.

మిగతా ప్రక్కపేజీలో . . .

శాంతి లేనిచోట కష్టాలకు అంతూ పొంతూ ఉండదు.

16వ పేజీ తరువాయి. . .



హనుమ మేరు పర్వత సమానమంత రూపమున కెదిగెను. మహా పర్వతము వంటి హనుమరూపమును చూచి, సీత అత్యంత హర్షము చెంది, హనుమతో "మహాసత్వా –నీవు సమర్థుడవు, రాక్షసులు మహా బలశాలివగు నిన్ను చూచెదరు. మార్గమున శుభమగును. రాముని సన్నిధీకి వెంటనే పొమ్ము–అనంగనే హనుమ **'అమ్మా నీ దర్శన మైనది. రామకార్యము సిద్ధించినది, ఇక ఆకలిగ ఉన్నది. నీకంటికి ఎదురుగానున్న ఫలములన్నియు భుజించి వెళ్లెదను'** అని అనుమతిగోరెను.జానకి అటులనే కానిమ్ము అనంగనే అక్కడ కల ఫలములన్నియు భుజించి, జానకికి నమస్కరించి బయ ల్దేరెను. కొంత దూరము వెళ్లిన పిదప తనలో తాను ఇట్లు యోచించెను.ఓ పనినుద్దేశించి దూతగా వచ్చినవాణ్ణి స్వామి కార్యానికి విరోధము కల్పింపనివాడు, అధముడనిపించు కుంటాడు. కావున తాను లంకకు వచ్చి కట్టె కొట్టె తెచ్చె యని వెడలిన ఏమీ ప్రయోజనముండును! ఏదో ఒక విశేషంతో రావణుని చూచి, సంభాషించి వెడలిన ఒక ప్రయోజనముగా ఉండునని నిర్ణయించుకుని అటు తరువాతనే రామ దర్శనము కేగుదునని తలంచి, చెట్లను పీకి పారవేయుదును అంటూ సీతా మహాదేవి ఉన్న ప్రదేశము తక్క, తక్కిన ప్రదేశముల్లో ఉన్న వృక్షములన్నిటినీ కూల్చివేతును అను నిర్ధారణకు వచ్చి వనమంతా చిందరవందర చేయినట్లు ఒక్కొక్క వృక్షమునే కూల్చివేసెను. ఇది చూచి రాక్షస స్త్రీలు నిశ్చేష్టులైరి. ఎవడితడు, వానరుడై ఉ ండీ వనమునంతనూ ధ్వంసము చేసినాడు – అంటూ శింశు పా వృక్షనీడనున్న సీతను ప్రశ్నించిరి.


'నాకేమీ తెలియును, రాక్షసుల మాయలు రాక్షసులకే అవగతమగును. నేను దు:ఖపూరితనై ఉంటిని' అని ఆమె జవాబి వ్వడం గని, రాక్షస స్త్రీలు రావణుని కడకు వెళ్లి– "దేవా!ఎవడో ఒక వానరుడు సీతాదేవితో మాట్లాడి, ఆలయ మండపమును పెకలించడమే గాకుండా, అశోక వనమునంతనూ చిందర వందర చేసినాడు, వృక్షములన్నిటినీ వేళ్లతో సహితమూ నేలకూల్చి నాడు. ప్రాసాదము కావలి వారిని సహితమూ చంపి అక్కడనే వున్నాడు!'అంటూ హనుమ సలిపిన విధ్వంసములను పూసగుచ్చి నట్లు వివరింపగా, రావణుడు కోపోద్రిక్తుడై పది లక్షల మంది సైనిక భటులను పంపగా–హనుమ ప్రాసాదపు మొదటి ఆవరణం దు నిలిచి, అక్కడున్న లోహస్థంభమును పెరికి తన ఆయుధంబుగా చేసుకుని, వాలంబు నటు నిటు వచ్చిన వారిపై విసురుతూ, ఓ సింహనాదమును అతి బిగ్గరగ చేసెను. అది విని రాక్షస మూక నిశ్చేష్టులైరి, భీతికొనిరి. మరికొందరు మారుతిపై వివిధ ఆయుధ ములను విసిరి వైచిరి. హనుమ వారందర్నీ క్రోధావేశంతో నిహతు ల్ని కావించిరి. ఇది విని రాక్షసరాజు అయిదుగురు బలిష్ఠులైన సేనాధిపతులను పంపెను.

వారిని కూడా హనుమ లోహస్థంభముతో హతుల్ని చేసి, మిగతా వచ్చు వారికోసం తానున్న యధాస్థాన శిధిల మండపునకే వెళ్లెను. అంతట రావణ కుమారుడూ, ప్రతాపశాలి యైన అక్షుడు సైన్యముతో వచ్చెను వారిని హనుమ చూచి ఒక గంతువేసి, ఆకసమున కెగిరి చేతనున్న లోహస్థంభముతో అక్షునితో వచ్చిన సైన్యము నందర్నీ చంపివేసెను. దీనితో రావణుడు చకితుడై, కుమారుని మరణమునకు చింతిల్లుతూ, తన కుమారుడు ఇంద్రజిత్‌తో– వాడెవడో సామాన్యునిగా తోచుటలేదు, ఇంతమంది ని చంపగలిగిన వాడు సామాన్యుడు కాడు. నేను వెళ్ళి వానిని స్వయంగా చంపెదను అనెను.

ఇంద్రజిత్ 'తండ్రీ మీకెందుకు విచారము, మీరెందుకు వెడలవలెను, నేను జీవించి వుండగా ఎందులకు మీరు శోకకరమగు మాటలనుచున్నారు. ఆ వానరుణ్ణి నేనే వెళ్లి బ్రహ్మపాశమును సంధించి పట్టి తెచ్చెదను' అంటూ హనుమ వున్న స్థానమునకు ఇంద్రజిత్ రథముపై వెళ్లెను. హనుమంతుడు మరింత క్రోధావేశ ముతో లోహస్థంభమును చేబూని, గరుత్మంతుని వలె ఆకాశము కెగసి ముందు సారధిని చంపి, రథమును తునాతునకలు చేసెను. మరో సింహనాదము చేయుచు గుర్రములతో సహా అందర్నీ భస్మము చేసెను. అంతట ఇంద్రజిత్ మరొక రథమును వేగముగా అధిష్టించి–హనుమపై బ్రహ్మాస్త్రము సంధించి, వానర పుంగవుడైన హనుమను బంధించి, కొలువై ఉన్న రావణుని సన్నిధికి గొనిపో యెను.ఏ నామమును సతతమూ స్మరిస్తూ, అజ్ఞానాకృత బంధముల నుండి విముక్తులగుచున్నారో, అట్టి శ్రీరామచంద్రుని నామము పాదముద్రికల్ని మనసున నిలుపుకున్న మారుతి నీ బంధములేవి బంధించగలవు?హనుమ బ్రహ్మపాశ బద్ధుడైనట్లు నటిస్తూ, ఇంద్రజిత్ వెనుక నడుస్తూ, లంకా నగర వీధులగుండా ఇంద్రజిత్తుచే కొనిపోబడుచున్నట్లు వెళ్లుచున్నాడు. నగర పౌరులతణ్ణి ముష్టి ఘాతములతో మర్ధించుచున్ననూ మౌనముగనే వెడుతూ పరిసరము లన్నిటినీ పరిశీలిస్తున్నాడు.

మిగతా వచ్చేసంచికలో. . .

**ఆశ పేదవాడి ఆహారం.**



# తెలంగాణ అర్చకులకు కే.సి.ఆర్ కానుక

తెలంగాణాలోని దేవాలయాల్లోని 5వేల 625మంది అర్చకులకు,ఉద్యోగులకు ప్రభుత్వం దసరాకానుక అందించింది. వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వేతనాలను అందిస్తామని ముఖ్యమంత్రి కే.సి.ఆర్ ప్రకటించారు.నవంబరు నుంచి వారికి పేస్కేల్ అమలుచేస్తామని తెలిపారు. ప్రతినెలా ఒకటవ తేదీనే వేతనాలు చెల్లిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులకు పి.ఆర్.సిని అమలు చేసినపుడు అర్చకులు,దేవాలదాయ ఉద్యోగులకు వేతనాలు పెంచుతామని తెలిపారు. రాష్ట్రంలోని మరో 3వేల దేవాలయాల్లో ధూపదీప నైవేద్యపథకం అమలు చేస్తామని మొత్తం 4వేల 205దేవాలయాలకు ఈ పథకం క్రింద నెలకు 3వేల రూపాలయ చొప్పున నిధులను అందిస్తామన్నారు. దేవాలయ నిర్వహణ సంబంధిత అంశాలను పర్యవేక్షించడానికి ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రగతిభవన్‌లో దేవాలయ అర్చకులు,ఉద్యోగులతో కె.సి.ఆర్ సమావేశమాయ్యరు. ఈ సందర్భంగా మూడు ప్రధానమైన నిర్ణయాలకు సంబంధించిన జి.ఓను అందించారు. మంత్రులు ఇంద్రకిరణ్‌రెడ్డి,హరిష్‌రావు,తలసాని శ్రీనివాసయాదవ్, తుమ్మల నాగేశ్వరరావు,నాయిని నరసింహారెడ్డి,జూపల్లి కృష్ణారావు, రాజ్యసభసభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు,ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి,యం.యల్.సిలు పురాణం సతీష్, కర్నెప్రభాకర్, శ్రీనివాసరెడ్డి,దేవాదాయ కమీషనర్ శివశంకర్,జాయింట్ కమీషనర్ కృష్ణవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.యం.మాట్లాడారు.

అర్చకులకు గౌరవ మర్యాదలు బాగానే లభిస్తున్నా పూటగడవడమే కష్టంగా ఉందిఇ. గుడిలో పూజలు చేసే అర్చకులకు పిల్లను ఇవ్వడానికి కూడా వెనకాడే దుస్థితి ఉంది. వారు జీతభత్యాల కోసం ఆలయ కమిటీలమీదనో,మరెవరో దయాదాక్షిణ్యాలమీద ఆధారపడాలి. ఇప్పటినుంచి ఈ పరిస్థితిలో మార్పు వస్తుంది.స్వాతంత్ర్యవచ్చిన తరువాత ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు ఏ ఒక్క ఆలయానికి కూడా ఎకరా భూమి ఇవ్వలేదు. ఆలయభూముల అన్యాక్రాంతమైనా, కబ్జా లకు గురి అయినా నిర్లక్ష్యంగా వ్యవహరించాయి. సమైఖ్యపాలనలో తెలంగాణాలో మరింత ఎక్కువగా అన్యాయం జరిగింది. మన గుళ్లను అభివృద్ధి చేయలేదు. మన పుష్కరాలను పట్టించుకోలేదు. తెలంగాణా వచ్చిన తరువాత ఆలయాలు,అర్చకుల సమస్యలు,బ్రాహ్మణుల అభివృద్ధిపై దృష్టిపెట్టి ఒక్కోపని చేస్తున్నాం. యాదాద్రి,ధర్మపురి,వేములవాడ,భద్రాద్రిలను పద్ధతి ప్రకారం అభివృద్ధి చేస్తున్నామని,గతంలో కేవలం 1వేయి 805దేవాలయాలకు రూ.2,500ల చొప్పున ధూపదీపనైవేధ్యాలకు ఇచ్చారు. దాన్ని రూ.6వేలకు పెంచాము. ఇపుడు రాష్ట్రంలో 83వేల ఎకరాలు ఆలయాల ఆధ్వర్యంలో ఉన్నయి. ఈ భూములు రక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. అర్చకులు కూడా దేవాలయాల నార్వహణ దైవసంబంధ కార్యక్రమాలపై మరింత ఎక్కువ దృష్టి సాగించాలి. ఉద్యమ సమయంలో మీరంతా బాగా పూజలు చేసి ప్రత్యేక రాష్ట్రం రావాలని కోరుకున్నారు. నేను ఏ గుడికి వెళ్ళినా మనోవాంఛాఫల సిద్ధిరస్తు,తెలంగాణా ప్రాప్తిరస్తు అని దీవించేవారు. దేవుడు కూడా అనుగ్రహించాడు. దీవెనలు ఫలించాలి. తెలంగాణా రాష్ట్రం కూడా చ్చింది. ఇపుడు కూడా దేవాలయాల అభివృద్ధి, అర్చకుల సంక్షేమం,బ్రాహ్మణుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాం.

***దేవాలయాలపై సర్కారు పెత్తనం పోవాలి:-*** దేవాలయాలపై పెత్తపం చేసే దుస్థితి పోవాలని అంతుకే ధార్మిక పరిషత్తును ఏర్పాటు చేశాం ఇప్పటికే బ్రాహ్మణుల సంక్షేమానికి రూ100కోట్లతో ప్రత్యేక సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటు చేశాం. ధార్మిక పరిషత్‌ను మరింత విస్తృత పరుస్తాం. శృంగేరి పీఠాధిపతులు,చిన్నజియ్యర్‌స్వామి,కంచిపీఠాధిపతుల సలహాలు,సూచనలు పాటించి ధార్మిక పరిషత్ కార్యక్రమాలను రూపొందిస్తాం.అర్చకులు,ఉద్యోగుల్లో బ్రహ్మానందం: సి.యం.నిర్ణయాలను ప్రకటించి,జి.ఓ ఇచ్చిన వెంటనే అర్చకులు,ఉద్యోగుల్లో ఆనందం వ్యక్తమయ్యింది. అర్చక ఉద్యోగుల నేతలు భంగుభానుమూర్తి, రంగారెడ్డి,కృష్ణమాచారి, శ్యామ్‌ప్రసాద్,అర్చకులంతా సి.యంకు ఆశీర్వచనాలు అందజేశారు. చాలీచాలనివేతనాలతో తమ పడిన కష్టాలు తీర్చిన ముఖ్యమంత్రకి ఆజన్మాంతరం రుణపడి ఉంటామని చెప్పారు.

**8వేల625మందికి లబ్ధి:-** రాష్ట్రప్రభుత్వం నిర్ణయం వల్ల 8,625మందికి లబ్ది చేకూరనుంది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో దీనికి సంబంధించిన మార్గదర్శకాలను నిర్దేశించింది.ప్రస్తుం 848 ఆలయాల్లో 5వేల 625మంది పనిచేస్తున్నారు. ఆలయాలు,వాటి ఆదాయ వనరుల ప్రాతిపదికగా ఏ.బి.సీ కేటగిరీల కింద వేతనాలు అందుతున్నాయి.మొత్తం 5వేల 625మందిలో 2వేల 427మందికి ఇప్పటికే పేస్కేలు ఆలయాల నుంచి ఇస్తున్నారు. మిగిలిన 3వేల188మంది ఒప్పంద,తాత్కాలిక,దినసరివేతన ఉద్యోగులు,వీరిని కేడర్ పరిధిలో చేర్చి కొత్తగా పేస్కేళ్లను పరిగణలోనికి తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.సమానపనికి సమానవేతనాన్ని పరిగణలోనికి తీసుకుంటే అందరి వేతనాలు ఒకేలా ఉంటాయి. దేవాదాయ కమీషనర్ అర్చకులతో చర్చించిన తర్వాత దీనిని ఖరారు చేసి, ప్రభుత్వానికి నివేదిస్తారు.దానిని సీ.యం. ఆమోదిస్తారు.గతంలో ఆలయాల ద్వారా చెల్లించే వేతనాలను ఇకపై ప్రభుత్వం భరిస్తుంది. ధార్మిక పరిషత్‌కు గ్రాంట్లను కేటాయించి,వాటి ద్వారా జీతభత్యాలు ఇవ్వనున్నారు. పరిషత్ నుంచి నేరుగా అర్చకుల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమ చేస్తారు.

ఈ ప్రపంచంలో మానవత్వంఅంతా దివ్యమైనదేదీ లేదు.

## బ్రాహ్మణ సంస్థ పథకాలు సద్వినియోగం




ఏలూరు: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంస్థ ద్వారా ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు సద్వినియోగం అవుతున్నాయని ఏ.పి. బ్రాహ్మణ సహకార పరపతి సంస్థ సంచాలకులు యన్.బి.యస్. శర్మ చెప్పారు. స్థానిక శ్రీశ్రీ పాఠశాలలో ఇటీవల ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ.పి.బ్రాహ్మణ సంస్థకు రాష్ట్రప్రభుత్వం రూ.500కోట్లు కేటాయించి,అందులో 200కోట్లే విడుదలచేసిం దన్నారు. ఏ.పి.బ్రాహ్మణ సంస్థకు అనుబంధ విభాగమైన సహకార పరపతి సంస్థకు రూ.40కోట్లు విడుదల అయినట్లు పేర్కొన్నారు. ఏ.పి.బ్రాహ్మణ సహకార పరపతి సంస్థకు సంబం ధించి జిల్లాలో అత్యధికంగా 3వేలమంది వరకు సభ్యత్వాలు స్వీకరించడం ద్వారా రాష్ట్రంలో ముందంజలో నిలిచిందన్నారు. ఏ.పి.బ్రాహ్మణ సంస్థ ఛైర్మన్‌గా వేమూరి ఆనందసూర్య నియమితు లయ్యాక,సంస్థను మరింత అభివృద్ధి పథంలో పయనించడంకోసం అనేక సంస్క రణలు చేపడుతున్నారని తెలిపారు. అందులో భాగంగా నియోజక వర్గ స్థాయి సమన్వయకర్తలతో పాటు మండల స్థాయి సమన్వయ కర్తలను నియమించేందుకు తగిన చర్యలు చేపడుతున్నా రన్నారు. ప్రస్తుతం నియోజకవర్గస్థాయి సమన్వయకర్తలుగా పనిచే స్తున్న వారి పనితీరు ఆధారంగా మార్పులు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో కొంతమందిఇ తమ కొలువులు ఎక్కడ పోతాయో అన్న భయంతో ఏ.పి.బ్రాహ్మణ సంస్థ చైర్మన్‌పై లేనిపోనినిందలు వేస్తున్నారన్నారు. కొంతమంది వ్యక్తులు అనుసరిస్తున్న విధానాల వల్ల సంస్థకు చెడ్డపేరు తెచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తచే శారు.ఏ.పి.బ్రాహ్మణ సహకార పరపతి సంస్థ ద్వారా అర్హులైన నిరుపేద బ్రాహ్మణులకు వివిధ రకాల రుణాలను సక్రమంగా అంది స్తున్నట్లు పేర్కొన్నారు. ఏ.పి.బ్రాహ్మణ సహకార పరపతి సంస్థ జిల్లా గౌరవ సలహాదారు బి.వి.సుబ్రహ్మణ్యేశ్వరరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు గోకరాజు వెంకటరామయ్య,ఆర్.విష్ణు ప్రసాద్, వి.సత్య శైలేంద్ర,పి. ఆర్.ఓ.సాయిశరత్ సమావేశంలో పాల్గొన్నారు.

### యజ్ఞోపవీతం చందాదారులకు గమనిక:-

ప్రతినెలా "యజ్ఞోపవీతం" పత్రిక మీకు 20వ తేదీ లోగా అందక పోతే సెల్:9966250595కు 20వ తేదీ తరువాత యస్.యం.యస్ చేయండి.మీకు మరో పత్రిక పంపుతాం. 28వతేదీ తర్వాత తెలిపితే పత్రికను తిరిగి పంపడం వీలుకాదని మనవి చేస్తున్నాం. -సంపాదకులు

## ఘనాపాఠీలుగా వేదవిద్యార్థులు



ఆకివీడు: చిన్న వయసులోనే వేదఘనాపాఠీలుగా వేద విద్యా ర్థులు తయారవుతున్నారు. మండలంలోని ఐ.భీమవరంలో వున్న వెంకటే శ్వర వేదపాఠ శాల ఏర్పాటు చేసిన ఆరు ఏళ్ళకే వేదఘనా పాఠీలు ఇద్దరు తయారయ్యారు. దవళేశ్వరం గ్రామానికి చెందిన గోపరాజు కృష్ణవంశి,టేకి గ్రామానికి చెందిన కూచిదత్త ఆంజనేయశర్మ,శుక్ల యజుర్వేదాన్ని 12ఏళ్ళకు పూర్తి చేయాల్సివుండగా,8ఏళ్ళకే సలక్షణ గణాంకం పూర్తిచేసి పలు పీఠాల్లో విజయం సాధించి ఘనాపాఠీలు అయ్యారని వేద పాఠశాల ప్రిన్సిపాల్ లింగాల సత్యనారాయణ మూర్తి తెలిపారు.శృంగేరీ పీఠం,మైసూరు,రాజ మహేంద్రవరంలోని వేదశాస్త్ర పరిషత్, కంచికామకోటి పీఠం,జియ్యర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు సరిపల్లి,రాయల శీమ ప్రాంతాల్లోని పీఠాధిపతులు నిర్వహించే పరిక్షల్లో ఉతీర్ణుల య్యారని ఆయన వివరించారు. వారికి లింగాల సూర్యసుబ్రహ్మణ్య గురుదత్త దుర్గాప్రసాదు అధ్యాపకులుగా కొనసాగారన్నారు.వారిని టి.టి.డి.మాజీ ఛైర్మన్ కనుమూరి బాపిరాజు,యం.పి.గోకరాజు గంగరాజు,యం.యల్.ఏ.శివరామరాజు,మాజీ యం.యల్.ఏ. పాతపాటి సర్రాజు అభినందనలు తెలిపారు.

## లోకకళ్యాణార్థమై వేదపారాయణ



ఇరగవరం: లోకకళ్యాణార్థమే వేదపారాయణమని సర్వమానవాళి ముక్తిని పొందడానికి వేదఘోష అవసరమని వేదపండితులు తంగిరాల సత్యశ్రీనివాసశర్మ గుళ్ళపల్లి చిన్న ఆంజనేయ ఘనాపాఠీ లు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన ఆధ్వర్యంలో సుమారు 40మంది వేదపండితులతో రేలంగిలోని స్వయంభూశ్రీలక్ష్మీ నరసింహస్వామి దివ్య సన్నిధిలో ఇటీవల సంపూర్ణ వేదపారాయణం నిర్వహించారు. మధ్యాహ్నం 3గం॥ల నుంచి సాయం॥ 7గంటల వరకుయ ఈ పారాయణంలో జిల్లాలోని వేదపండిదులందరూ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేదనాదమే ఒక పూజ అని పరమాత్ముడు పశువులోను,పుట్టలోను,చెట్లలోనూ ప్రతిదానిలోనూ ఉన్నాడని వేదం చెబుతుందన్నారు. ఆలయం ప్రాంతంలో వేదం ఎంతవరకు వినిపిస్తుందో అంతవరకు సుద్ధి కలిగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లుతాఆరని తెలిపారు.వేదపారా యణానికి స్థానిక ఆలయ కార్యనిర్వహణాధికారి పి.హరేరామ ప్రసాదు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో వేదపండితులతోపాటు స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# తెలుగు బ్రాహ్మణ మహిళకు జాతీయ గౌరవం



**దే**శ రాజధాని ఢిల్లీలోని ఆకాశవాణి కేంద్రం అత్యంత కీలకమైనది. అక్కడి నుంచి వార్తలుకాని, వ్యాఖ్యలుకాని, ప్రసంగాలుకాని విదేశాలకు కూడా ప్రసారమౌతాయి. అది ప్రతిష్ఠాత్మకమైన ఆకాశవాణి కేంద్రం. ఆ కేంద్రానికి డైరక్టర్ కావడమే గౌరవం, ఘనత. **ఆ కేంద్రానికి ఇంతవరకు తెలుగు మహిళలెవ్వరూ డైరెక్టర్‌కాలేదు.** ఆ గౌరవం ఇప్పుడు తొలిసారిగా ఒక తెలుగు మహిళామణికి దక్కింది. ఆమె పేరు శైలజా సుమన్! ఆమె చాలాకాలం హైదరబాద్ దూరదర్శన్ కేంద్రానికి డైరక్టర్‌గా వున్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత విజయవాడలోని దూరదర్శన్ సప్తగిరి కేంద్రానికి కొంత కాలం డైరక్టర్‌గా పనిచేశారు. **మల్లాది శైలజా సుమన్ ఆమె పుట్టినిల్లు గుంటూరు జిల్లా కాగా, మెట్టినిల్లు కృష్ణాజిల్లా. ఆమె తండ్రి జంధ్యాల రాధాకృష్ణ మచిలీపట్నంలోని జాతీయ కళాశాలకు వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు.** అప్పటిలో ఆమె బాల్యం మచిలీపట్నంలో గడిచింది. మద్రాసు యూనివర్సిటీలో ఎమ్ఎస్సీ చదువు తుండగానే ప్రముఖ **తెలుగు, సంస్కృత భాషా పండితుడు, కొన్ని చలన చిత్రాలకు కూడా రచనలు చేసిన మల్లాది రామకృష్ణ శాస్త్రి కుమారుడు సుమన్‌ను ఆమె వివాహం చేసుకున్నారు.** శైలజ విదుషీమణి. ఎమ్ఎస్సీ పరీక్ష రాసిన వారం రోజులకే పూనాలోని ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో ప్రోగ్రాం ఎక్జిక్యూటివ్‌గా 1982 లో ఉద్యోగం వచ్చింది. మాస్ కమ్యూనికేషన్ జర్నలిజాలలో పిజి డిప్లొమో కూడా చేశారు.

## అవార్డుల పంట

ఇలాంటి విదుసీమణికి ఉద్యోగంలోనేమి, వృత్తిలోనేమి అవార్డులు, రివార్డుల పంట లభించడంలో ఆశ్చర్యమేమున్నది? అటు దూదర్శన్‌లోనూ, ఇటు ఆకాశవాణిలోను వివిధ హోదలలో విభిన్న బాధ్యతలు నిర్వహించినప్పుడు మహిళామణి ఎన్నో విజయాలు సాధించారు. విద్య ఆవశ్యకతపై ఆమె రూపొందించిన డాక్యుమెంటరీకి **'స్వర్ణనంది'**లభించింది. బతుకమ్మ బోనాల వంటి పండుగలపైన, రిపబ్లిక్ డే వంటి జాతీయ ఉత్సవాలపై ఆమె చేసిన కవరేజీలకు ప్రశంసలు లభించాయి. **'ముహూర్తబలం'** పేరుతో ఆమె దూరదర్శన్‌లో ప్రసారం చేయించిన 153ఎపిసోడ్లకు ప్రేక్షకుల ప్రశంసలు లభించాయి. శైలజాను ఏడెనిమిది సార్లు నంది అవార్డులు వరించడంలో ఆశ్చర్యంలేదు. **'యూనిసెఫ్'** అంతర్జాతీయ సంస్థ కూడా శైలజాను గుర్తించింది.

## మనలో మాట

అందువల్లనే, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఆమెకు మరో ఘనత వరించింది. ప్రధాని నరేంద్రమోడీ నెలనెలా చేసే **'మన్ కీ బాత్'** (మనలో మాట) ప్రసార కార్యక్రమాల పర్యవేక్షణ భాధ్యత లభించింది. ఇది జాతీయస్థాయిలో గొప్ప గుర్తింపు దూరదర్శన్‌లో ఆమె పని చేసినప్పుడు ఆ సంస్థకు **'పట్టిందల్లా బంగారమే'** ఆంధ్రప్రదేశ్ విభజనానంతరం విజయవాడలో **'సప్తగిరి దూరదర్శన్'**ను కేవలం పదిరోజులలో సమాయత్తం చేశారు. అంతేకాదు కేవలం ఆరునెలలు వ్యవధిలో ఆ సంస్థకు రూ. 75 లక్షల ఆదాయం రావడానికి ఆమె కృషేకారణం. గోదావరి పుష్కరాలలో రెండు రాష్ట్రాలలో కోటి 20 లక్షల ఆదాయం ఆ సంస్థలకు చేకూరింది. హైదరాబాద్ దూదర్శన్‌లో పనిచేసినప్పుడు ప్రసార భారతికి ఏకంగా రూ. 25కోట్లు ఆదాయం లభించింది. విజయవాడ దూదర్శన్ నుంచి ముంబాయి ఆకాశవాణిలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌గా పనిచేసి ఇప్పుడు ఢిల్లీ ఆకాశవాణి డైరెక్టర్‌గా వెళ్లిన మల్లాది శైలజా సుమన్' **ముదితల్ నేర్వగరాని విద్య కలదే ముద్దార నేర్పించినన్'** అన్న చేమకూర వెంకట కవి వాక్కును మరోసారి మరో రూపంలో వాస్తవం చేయలేదా?

**ఇంటర్వ్యూ: శ్రీతుర్లపాటి కుటుంబరావు,సేకరణ: కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి.**

# వందకోట్ల ఆస్తిని, 3ఏళ్ల కూతుర్ని వదిలి సన్యాసం తీసుకున్న దంపతులు




మధ్యప్రదేశ్‌కు చెందిన ఉమిత్,అనామిక అనే దంపతులు వంద కోట్ల ఆస్తులను,3ఏళ్ళ తమ సొంత కూతుర్ని వదిలి సెప్టెంబరు 23వ తేదీన సన్యాసం తీసుకున్నారు.జైన్‌మత పెద్దల సమక్షంలో జైన సన్యాసిగా మారారు. ముందుగా తన కుమార్తెను బంధువులకు దత్తత ఇచ్చారు. కష్టపడి సంపాదించిన ఆస్తిని అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురిని వదిలేసి వెళ్లవద్దని వారి బంధువులు ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ ఈ దంపతులు తమ నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. భవబంధాలను తెంచుకుని ఆధ్యాత్మిక జీవితమే లక్ష్యంగా వారు ఈ నిర్ణయం తీసుకున్నారు.




***గతంలో కూడా ఓ టాపర్:*** - గుజరాత్ ప్లస్ టు ఎగ్జామ్స్‌లో 99.99శాతం ఫస్ట్ ర్యాంక్ సాధించిన వర్షిల్ షా....కూడా గతంలో తాను జైన్ సన్యాసం తీసుకోనున్నట్టు ప్రకటించి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేశాడు. అంత మెరిట్ స్టూడెంట్ ఈ నిర్ణయం తీసుకోవడం ఏమిటని చాలామంది పెదవి విరిచారు. తాజాగా ఈ దంపతులు ఇలా చేయడంతో మరోసారి జైనిజం వార్తల్లో అంశంగా నిలిచింది.

## కొచ్చెర్లకోట వంశ వంశవృక్షం




కొచ్చెర్లకోట వంశ వృక్షం అను పుస్తకాన్ని రూపొందించారు.వారి వంశంలో ఆది(మూల) పురుషుడు నుంచి 2016 వరకు ఈ వంశంలో జన్మించిన వారిపేర్లు,వారు ఎక్కడ జీవించారు ఏం చదివారు,ఎక్కడ ఉద్యోగం చేశారు. వారి ఇతర వ్యాపకాలు,వారి చిరునామాలు చాలా శ్రద్ధగా సేకరించి 108పేజీలతో ఏ4సైజులో ముద్రించారు. ఈ కొచ్చెర్లకోట వంశస్తులకు ఇది ఎంతో ఉపయోగకరమైనది. ప్రకాశంజిల్లా మార్కాపురం రెవిన్యూ డివిజన్ త్రిపురాంతక మండలంలోని కొచ్చెర్లకోట వారి వంశం అక్కడనుండి (హోరిజన్) ప్రారంభమైనట్లు వారు వివరించారు.జిల్లాకేంద్రమైన ఒంగోలుకు ఈ కొచ్చెర్లకోట గ్రామం 121కిలోమీటర్ల దూరంలో ఉంది. కొచ్చర్లకోటవారి గోత్రనామాలు: కశ్యపస గోత్రం-సప్తారిషేయ-కశ్యప, వత్సర, రేప,రైప,నైదుర్వ,శాండిల్య మరియు శాండిల్య.కొచ్చెర్లకోట వంశస్తుల్లో మూలపురుషుడు కొచ్చెర్లకోట నాగరాజుఅని,70వశతాబ్దంలో నుండి ఈ వంశ ఆనవాళు ్ళ ప్రారంభమయ్యాయని,ఆయన కొచ్చెర్లకోట గ్రామంలోనే నివసించాడని పేర్కొనబడింది. అనంతరం వీరంతా కృష్ణాజిల్లా మచిలీపట్నంకు వలస వెళ్ళారని తెలుపబడింది. కొచ్చెర్లకోట వెంకటసుబ్బారావుఒక చేతవ్రాత ప్రతి 1915లో వ్రాసిన ఆధారంతో తాము పుస్తకం రూపొందించగలిగామని పేర్కొనబడింది. ఈ ఒరిజినల్ ప్రతి కొచ్చెర్లకోట శ్రీరంగనాయకరావు వద్ద ఉన్నదని,పశ్చిమగోదావరిజిల్లా సిద్ధాంతపురం సమీపంలోని నడుపుడిలో నివసిస్తున్నా రని పుస్తకంలో పేర్కొనబడింది. ఇప్పటివరకు ఈ వంశములో మొత్తం 939మంది ఉన్నట్లు గుర్తించారు.వీరిలో 573మంది మగవారుకాగా, 366మంది మహిళలు ఉన్నారన్నారు. ఈ కొచ్చర్లకోట వంశస్తులు తూర్పు,పశ్చిమగోదావరి, ఒరిస్సా, హైదరాబాద్‌లో నివసిస్తున్నా రన్నారు. మొత్తంమీద ఈ వంశవృక్ష పుస్తకన్నా రూపొందించడం అభినందనీయం.వచ్చే జనరేషన్‌కు ఈ హోరిజన్ విషయాలు ఎంతో ఉపయుక్తం. వీరి అడుగుజాడల్లో ఇతరులు కూడా వంశవృక్షం రూపొందించబడిన వారి వంశీయులకు ఎంతో ఉపయోగపడుతుందనడంలో సందేహం లేదు. **మీ వంశ చరిత్రకు మీరూ సమాయాత్తమవ్వండి మహాశయా!**



# బ్రాహ్మణౌన్నత్యము

రచన:- శ్రీ మేరికపూడి
సీతాపతిరావు,గుంటూరు

గతసంచిక తరువాయి. . .

ద్రోణాచార్యులు:-మహాభారతంలో భీష్మద్రోణులు చాలా విషయాల్లో సమతుల్యులు. ఇద్దరూ 400సంవత్సరాలు జీవించారు.ఇద్దరు కూడా వారి చేతుల్లో ధనుర్బాణాలున్నంత వరకు మమ్ములను ఇంద్రుడు కాదు శివుడు కూడా ఓడించలే దన్నవారే. నిజంగానే మరో భారతయుద్ధంలో అట్లాగే వ్యవహ రించారు. ద్రోణాచార్యులు బాగా బీద స్థితిలో ఉన్నప్పుడు ఆదరించి గౌరవించి తనతోపాటు సమానంగా గౌరవించి ఆదరించిన వాడు భీష్ముడు. ద్రోణాచార్యులు ఆ అభిమానంతోనే తాను గూడా భీష్ముడితో పాటుగా భారతయుద్ధంలో కౌరవులవైపు నిలిచి యుద్ధం చేశాడు.మన ఆలోచన ప్రకారం చూస్తే ద్రోణా చార్యుల పని కౌరవ పాండవులకు యుద్ధవిద్యలు నేర్పటం వరకే.కాని ఆయన కూడా భీష్ముడివలెనే సేనాధిపత్యం వహించి యుద్ధం చేశాడు.భీష్మద్రోణులిరువురూ పరశురాముని శిష్యులే. భీష్ముడు ద్రోణాచార్యుల మొదటి పరిచయంలోనే నిన్ను బాహు బలంలోను అస్త్రశస్త్రవిద్యల్లోను పరశురాముడితో సాటి వచ్చే వాడివని విన్నానన్నాడు. దీనినిబట్టి అప్పటికే ద్రోణాచార్యులకు గొప్ప ధానుష్కునిగా పేరున్నదని తెలుస్తుంది.

కొన్ని పురాణాలలో స్త్రీలు లేకుండానడగనే కొందరు జన్మించినట్లు కనిపిస్తుంది.శ్రీశుకుడు గూడా తల్లి లేకుండానే కేవలం వ్యాసమహర్షికి జన్మించాడు. అదేవిధంగా జనుమహర్షికి భార్యలేకుండగనే ద్రోణాచార్యులు జన్మించాడు. భరద్వాజ మహ ర్షి గంగ ఒడ్డున ఘోర తపస్సాచరిస్తునానడు. ఒకనాడా యన స్నానానికి గంగకు వెళ్లాడు. అదేసమయంలో ఘృతాచి అనే అప్సరస స్నానం చేస్తుంటే ఆమె వస్త్రాలు తొలగిన స్థితిలో భరద్వాజ మహర్షి చూపు ఆమెమీద పడి ఆయన నుండి దివ్య తేజస్సు వెలువడింది. ఆయన దానిని ఒక దొన్నెలో ఉం చగా ఆ దొన్నె నుండి ద్రోణాచార్యులు జన్మించాడు. స్త్రీ లేకుండా ఒక వ్యక్తి జన్మించటం నేటి మర విజ్ఞాన శాస్త్రానికి మన ఊహకు అందని విషయం.ఇది ఐదువేల ఏళ్లనాటి విషయం. మధ్యలో మనకు తెలియని మార్పులు చాలా జరిగినవి. ఇదే సమయంలో భరద్వాజమహర్షి మిత్రుడు పృటాతుడనే రాజు పాంచాల దేశాన్ని పరిపాలించేవాడు. (నేటి పంజాబు) కూడా ఘోరతపస్సు చేస్తూ ఒకనాడు తన సమీపంలో వాసంతికా పుష్పాలను కోస్తున్న మేనక అనే అప్సరసను చూచి కామ పరవశుడై రేతస్సు విడు దల కాగా దానిని తన పాదంతో కప్పి వేశాడు. దానిలో నుంచి ద్రుపదుడనే వాడు జన్మిం చాడు. పృషతుడు వానిని భరద్వాజ ఆశ్ర మంలోనే వదలి తన దేశానికి వెళ్ళిపోయాడు. ద్రుపదుడు అక్కడే పెరిగి పెద్ద అవుతూ ద్రోణాచార్యులతో కలసి విద్యనభ్యసిం చాడు. తరువాత ద్రోణాచార్యులు అగ్నిదేవుడి దగ్గర అస్త్రశస్త్రా విద్యలు నేర్చాడు. ద్రోణాచార్యులు శుక్రుడి అంశతో జన్మించాడు. విద్యాభ్యాసానంతరం ద్రోణాచార్యులు కృపాచార్యుడి చెల్లెలు కృపి అనే అమ్మాయిని వివాహమాడాడు. వాళ్లకు ఒక పిల్లవాడు జన్మిచాడు. వాడు పుట్టగానే అందరిలాగా ఏడవక గుర్రంలాగా సకిలించాడు. అందుకని ఆ కుర్ర వాడిని అశ్వత్థామ అని పేరు పెట్టాడు. ద్రోణాచార్యులు ద్రుపదుడు ఇద్దరూ కలిసి చదువుకొనేటప్పుడు చాలా మార్లు ద్రుపదుడు ద్రోణా చార్యులతో నేను తరువాత యువరాజునవుతాను. ఆ తరువాత రాజు నవుతాను. నేను రాజునయినప్పుడు నీవు నా దగ్గరకు వస్తే నాతో పాటు సమంగా రాజభోగాలను భవించవచ్చు, రమ్మని అనేవాడు.పరశురాముడు బ్రాహ్మణులకు విరివిగా దానధర్మాలు చేస్తున్నాడని ఎరిగి మహేంద్రగిరిమీద పరశురాముడు తపస్సు చేస్తుంటే ఆయన దగ్గరకు వెళ్లినేను భరద్వాజుడను నీవు బ్రాహ్మణు లకు దానాలు చేస్తున్నావని ఎరిగి నీ దగ్గరకు వచ్చాను. నాకేమయినా దానం చేయమన్నాడు.పరశురాముడు ఇంతకుముందే నా దగ్గర ఉన్నదంతా బ్రాహ్మణులకు దానమిచ్చాను. భూమి కశ్యపునికి దానం చేశాను. ఇపుడు నా దగ్గర శరీరము అస్త్రశస్త్రాలున్నవి వీటిలో నీకేది కావాలంటే దానిని గ్రహించమన్నాడు. ద్రోణాచార్యులు ధనములలో అత్యుత్తమ ధనములు శస్త్రాస్త్రములు అవే నాకిమ్మన్నాడు. పరుశురాముడు ద్రోణాచార్యులకు అస్త్ర శస్త్రాలిచ్చాడు. అవి నేర్చి ద్రోణాచార్యులు నాటి శస్త్రాస్త్ర ధురీణులలో మేటి అయినాడు.

ఒకనాడు అశ్వత్థామ తోటిపిల్లలు త్రాగుదుంటే చూసి ఇంటికివచ్చిన వాళ్లమ్మను పాలిమ్మన్నాడు. వాళ్లకు గోవులు లేవు. కృపినీళ్లలో తెల్లని పిండిని కలిపి కొంచెం తెల్లబడిన నీళ్లను పాలని ఏమార్చి అశ్వత్థామకిచ్చింది. అతను సంతోషంతో అవేపాలనుకొని తోటిపిల్లల దగ్గర కు వెళ్ళి చూపించితాగుతుంటే ద్రోణాచార్యులు గమనిం చాడు. ఒక ఆవుకూడా లేని చిన్నపిల్లవాడి ఆకలి తీర్చ టానికి శక్తిలేని తనమీద తనకే బాధకలిగి ఈ దరిద్రం నుండి బయటపడే మార్గమేమిటో అని ఆలోచిస్తుంటే చాన్నవాడు ద్రుపదుడు మాటి మాటికి తన దగ్గరకు రమ్మన్న మాట గుర్తుకు వచ్చింది.

మిగతా వచ్చే సంచికలో. ..

కవి దేనైనా సహిస్తాడు కానీ,అచ్చుతప్పును మాత్రం సహించలేడు.

# ఉపనిషత్కథలు: ఉషస్తి



**కు**రుక్షేత్రం ఆర్య సంస్కృతికి, వేద విజ్ఞానానికి పట్టుకొమ్మ. ఒకసారి అక్కడ వడగళ్ళ వాన పడింది. పెద్ద పెద్ద రాళ్ళు పడినట్టు ఆగకుండా పడిన వడగళ్ళ వలన పంటంతా నాశనమైపోయి కురుక్షేత్రం మొత్తం కరువు వ్యాపించింది. పంట వరకు వచ్చిన పైరు చేతి కందక ప్రజలు తిండి లేక అల్లాడిపోయారు.

చక్రఋషి కుమారుడు ఉషస్తి గొప్ప పండితుడు. అతడి భార్య చాలా చిన్నపిల్ల. వాళ్ళిద్దరూ అదే రాజ్యంలో ఉంటున్నారు. అక్కడ ఏర్పడిన కరువుకాటకాల వలన ఉషస్తి కుటుంబం కూడా ఆకలి బాధతో విలవిలలాడింది. ఆకలి బాధ తట్టుకోలేక ప్రాణాలు నిలుపుకోవడం కోసం ఉషస్తి భార్యతో కలిసి తన గ్రామాన్ని వదిలిపెట్టి వేరే ప్రదేశానికి బయలుదేరాడు. దారిలో ఒక మావటివాడు ఆకలిబాధను తట్టుకోలేక నాసిరకమైన గుగ్గిళ్ళు తింటూ కనిపించాడు. ఉషస్తి అతడి దగ్గరికి వెళ్ళి తనకి కూడా తినడానికి ఏదైనా పెట్టమని అడిగాడు. ఆ మావటివాడు **మహాత్మా! మీరు బ్రాహ్మణులు. మాకు పూజనీయులు, ప్రస్తుతం నేను తింటున్న ఈ ఎంగిలి గుగ్గిళ్ళు తప్ప నా దగ్గర ఇంకేమీ లేవు. ఉన్నవన్నీ నేను తింటున్న ఎంగిలి పాత్రలోనే ఉన్నాయి. నేను ఎంగిలి చేసిన ఈ గుగ్గిళ్ళని మీకు పెట్టలేను. మీకు పెట్టడానికి తగిన ఆహారం నా దగ్గర లేదు. నన్ను క్షమించండి,** అన్నాడు వినయంగా. **" నేను ఇప్పుడు ఏదో ఒకటి తినకపోతే నా ప్రాణమే పోతుంది. నా ప్రాణం నెలబెట్టుకోవడానికి నీ దగ్గర ఉన్న ఆ గుగ్గిళ్ళే పెట్టు. నా ప్రాణం నిలబడితే చాలు"** అన్నాడు ఉషస్తి.

మావటివాడు తను తింటున్న ఎంగిలి పాత్రలో ఉన్న గుగ్గిళ్ళని తీసి ఉషస్తికి పెట్టాడు. అవి తిని బయలుదేరుతుంటే తను తాగగా మిగిలిన నీళ్ళని కూడా ఇస్తూ **" ఈ నీళ్ళు కూడా తాగి వెళ్ళండి"** అన్నాడు.

అందుకు ఉషస్తి **"మావటివాడా! ఈ నీళ్ళు తాగితే నేను నీ ఎంగిలి నీళ్ళు తాగినవాణ్ణి అవుతాను. ఆ పని నేను చెయ్యకూడదు"** అన్నాడు.మావటివాడు **"మహాత్మా! ఇంతకు ముందు మీరు తిన్న గుగ్గిళ్ళు కూడా ఎంగిలివేగా?అవి కూడా మీరు తినకూడని ఆహరమేగా? మరి వాటిని తినడం వల్ల మీకు దోషం రాదా?"**అని అడిగాడు.

ఉషస్తి అతడికి కలిగిన సందేహాన్ని తీరుస్తూ **"సోదరుడా! నేను నువ్విచ్చిన గుగ్గిళ్ళు తినకపోతే బ్రతకను. అవి తినడం వల్ల నా ప్రాణం నిలబడింది. ఇప్పుడు నువ్విస్తున్న నీళ్ళు ఎక్కడైనా దొరుకుతాయి. పైగా అవి తాగకపోతే ఇప్పుడు నా ప్రాణం పోదు. ఎప్పుడైనా తాగవచ్చు ప్రాణాన్ని నెలబెట్టుకోవడం కోసం తిన్నాను కనుక దోషం కలుగదు.**

**ప్రాణం నిలబడ్డాక నువ్వు ఇచ్చే ఎంగిలి నీళ్ళు తాగితే నాకు తప్పకుండా దోషం కలుగుతుంది. కనుక నువ్విచ్చే ఈ నీళ్ళు నేను తాగకూడదు** అన్నాడు.

ఉషస్తి, మావటివాడు ఇచ్చిన గుగ్గిళ్ళు కొన్నింటిని తను తిని మిగిలినవి భార్యకిచ్చాడు. ఆమె వాటిని తినకుండా తన భర్తకు అవసరమైనప్పుడు ఇవ్వడానికి దాచిపెట్టింది. మర్నాడు ఉదయం దగ్గరలో ఒక రాజు యాగం చేస్తున్నట్లు తెలిసింది. తను పండితుడు కనుక, అక్కడికి వెళ్ళగలిగితే రాజు తప్పకుండా తనకు సంభావన ఇస్తాడు. తనను ఋత్విక్కుడిగా గౌరవించవచ్చు. కాని, అంత వరకు వెళ్ళేందుకు తనకు ఓపిక లేదు. ఏదైనా కొంచెం ఆహారం తీసుకుంటే నడిచే ఓపిక వస్తుంది అనుకున్నాడు.

అదే విషయాన్ని భార్యకి చెప్పి **"తినడానికి ఏదైనా ఉంటే అది తిని కొంచెం ఓపిక తెచ్చుకుని అక్కడికి వెళితే మన కష్టాలు తీరిపోతాయి. ముందు రోజు మావటివాడు ఇచ్చిన గుగ్గిళ్ళు తినడం వల్ల ప్రాణం నిలబడింది. ఈ రోజు రాజు యాగం చేసే ప్రదేశం వరకు నడిచి వెళ్ళేందుకు తగిన ఓపిక లేదు. ఇప్పుడు ఎవరైనా కొంచెం ఆహారం పెడితే నడవగలుగుతాను"** అన్నాడు.

ఉషస్తి భార్య **"స్వామీ! నిన్న మీరు నాకు తినమని ఇచ్చిన గుగ్గిళ్ళు దాచి ఉంచాను. వాటిని తిని రాజు చేస్తున్న యాగానికి వెళ్ళిరండి"** అని తను దాచి ఉంచిన మినుములు ఉషస్తికి పెట్టింది. వాటిని తిని కొంచెం నీళ్ళు తాగి ఓపిక తెచ్చుకుని నెమ్మదిగా నడుస్తూ ఉషస్తి యాగాస్థలానికి చేరుకున్నాడు. ప్రస్తోతలు స్తోత్రం చేసే ప్రదేశం దగ్గరికి వెళ్ళి కూర్చున్నాడు.

మిగతా ప్రక్కపేజీలో. ..

బాధా క్రమంలో వచ్చే విరామమే సంతోషం అంటే.

**23వ పేజీ తరువాయి. . .**



ప్రస్తావ, ప్రతిహార మరియు ఉద్గీథ అనేవి యాగ సమయంలో చదివే సామవేద మంత్రాలు. ప్రస్తావ మంత్రాలను చదివేవారిని ప్రస్తోత అని, ప్రతిహార మంత్రాలను చదివేవారిని ప్రతిహర్తా అని, ఆద్గీథ మంత్రాలను చదివేవారిని ఉద్ధాథ అని పిలుస్తారు. యాగమండపం దగ్గర కూర్చున్న ఉషస్తి ప్రస్తోతతో ఓ ప్రస్తోతా! ప్రస్తావ భక్తికి అధిష్ఠాన దేవత ఎవరో తెలుసుకోకుండా ప్రస్తావ గానం చేస్తే నీ తల తెగి పడిపోతుంది అన్నాడు. అదే విధంగా ఉద్గీ**థతో ఓ ఆద్గీథ! ఉద్గీథ అధిష్ఠాన దేవత ఎవరో తెలుసుకోకుండా ఉద్గానం చేస్తే నీ తల తెగి పడిపోతుంది అన్నాడు. తరువాత ప్రతిహర్త వైపు తిరిగి ఓ ప్రతిహార్తా! ప్రతిహర్తా అధిష్ఠాన దేవతని తెలుసుకోకుండా ప్రతిహరణ గానం చేస్తే నీ తల తెగి కింద పడిపోతుంది"** అన్నాడు

ఎక్కడినుంచో వచ్చి తమపక్కనే కూర్చుని తమనే శపిస్తున్న ఉషస్తిని చూసి ప్రస్తోత, ఉద్గాత, ప్రతిహర్తలు ముగ్గురూ నిశ్చేష్టులయ్యారు. తాము చేస్తున్న గానానికి అధిష్ఠాన దేవతలు ఎవరో తెలియదు. తెలుసుకోకుండా గానం చేస్తే తలలు తెగి కింద పడతాయని శపిస్తున్నాడు. నిజంగా అదే కనుక జరిగితే మరణం దగ్గరపడినట్టే. ఎంత గొప్ప పండితుడు కాకపోతే అంత ఖచ్చితంగా చెప్పగలుగుతాడు. భయంతో ఆ ముగ్గురూ తమ పని మానేసి నిశ్శబ్దంగా కూర్చుండిపోయారు.జరుగుతున్నదంతా చూస్తున్న రాజు ఉషస్తిని చూసి **"మహాత్మా! గౌరవనీయులైన తమరెవరో తెలుసుకోవాలని అనుకుంటున్నాను"** అన్నాడు. అది విని ఉషస్తి రాజుతో **"నేను చక్రఋషి కుమారుణ్ణి. నా పేరు ఉషస్తి** అన్నాడు.

ఉషస్తి పేరు వినగానే రాజు సంతోషంతో **"స్వామీ! ఈ యాగానికి అవసరమైన కర్మలన్నీ మీతో చేయించాలని మీ కోసం ఎంతగానో వెతికించాను. మీరు కనిపించక పోవడం వల్ల వీళ్ళని నియమించాను. ఇప్పుడు మీరు వచ్చేశారు. నాకు చాలా సంతోషంగా ఉంది. యజ్ఞపురుషుడే మిమ్మల్ని పంపించి ఉంటాడు. పూర్తి జ్ఞానం కలిగిన మీరు నేను తలపెట్టిన ఈ యాగాన్ని ఋత్విక్కుల్లో పెద్దగా ఉండి నడిపించండి"** అన్నాడు. రాజు ప్రార్థన విని ఉషస్తి తన అంగీకారాన్ని తెలియచేశాడు. రాజుతో " **ఈ యాగాన్ని అన్ని దేవతల యొక్క స్వరూపాన్ని తెలిసిన నేను పెద్దగా ఉండి నడిపిస్తాను కనుక, ఋత్విక్కులందరూ ఇంతకుముందు ఉన్నట్టే ఉండి తమ పనులు తాము చేసుకోవచ్చు. అందువల్ల వాళ్ళకి ఎటువంటి దోషం ఉండదు. ఇప్పుడున్న ఋత్విక్కులకి ఎంత దక్షిణ ఇస్తున్నారో నాకు అంత దక్షిణ ఇవ్వాలి" అన్నాడు.** ఉషస్తి చెప్పినదానికి రాజు కూడా అంగీకరించాడు.

రాజుకి ఉషస్తికి మధ్య జరిగిన సంభాషన విన్నాక ఋత్విక్కులకి ప్రశాంతత కలిగింది. ప్రస్తోత వినయంగా ఉషస్తి దగ్గరికి వచ్చి **"మహర్షీ! మీరు నాతో ఓ ప్రస్తోతా! ప్రస్తావ భక్తికి అధిష్ఠాన దేవత గురించి తెలియకుండా గానం చేస్తే తల తెగి పడుతుందని అన్నారు కదా... ఆ దేవత గురించి తెలియచేస్తారా ?**అని అడిగాడు. అలా వినయంగా అడిగిన ప్రస్తోతకి ఉషస్తి మహర్షి ఈ విధంగా ఉపదేశించాడు: **"ప్రస్తోతా! ప్రస్తావ భక్తికి ఆరాధ్యుడు ప్రాణం. సమస్త జీవులు ప్రాణం నుంచే పుడతాయి, అందులోనే లయమవుతున్నాయి.** తరువాత ఉద్గాత ఉషస్తి దగ్గరికి వచ్చి వినయంగా అడిగాడు: **"పూజ్యుడా! ఉద్గీథ భక్తికి సంబంధించిన ఉపాస్య దేవత ఎవరు?దాని స్వరూపం ఏమిటి?"**

ఉషస్తి ఈ విధంగా చెప్పాడు: **"ఉద్గీథ భక్తికి ఉపాస్య దేవత అదిత్యుడు. సమస్త ప్రాణికోటి సూర్యుణ్ణి గురించే గానం చేస్తూ ఉంటుంది. సూర్యమండలం మధ్యలో స్వయంప్రకాశ రూపమైన పరబ్రహ్మ స్వరూపము, అతి ఉన్నతుడైన స్థితి కలిగిన సూర్యుని యొక్క స్వరూపమే ఉద్గీథ ప్రణవంలో ఉపాస్య దేవతగా ఉన్నాడు. దాన్ని ఉపాసించి, స్వరూపాన్ని తెలుసుకుని అనుభూతిని పొందు"** అని చెప్పాడు.

ఆ తరువాత ప్రతిహర్త ఉషస్తి దగ్గరికి వెళ్ళి అడిగాడు: **"మహర్షీ ! ప్రతిహార యొక్క అధిష్ఠాన దేవత ఎవరు? దాని స్వరూపం ఏమిటి? నాకు తెలియ చెయ్యండి".**

ఉషస్తి ఋషి **"ప్రతిహర్తా! భక్తికి సంబంధించిన దేవత అన్నం సమస్త ప్రాణికోటీ అన్నాన్నే తిని జీవిస్తున్నాయి. 'అద్యతేత్తిచ భూతాని'అని అన్నింటికీ ఆధారమైన ఈ అన్న దేవత ప్రతిహర్తను ఉపాసనా దేవతగా చెప్పబడుతోంది."** అని చెప్పాడు.

ఈ విధంగా ఉపదేశం పొందిన ప్రస్తోత, ఉద్గాత, ప్రతిహర్తలు ఉషస్తి ఋషి చెప్పినట్లు చేసి రాజు తలపెట్టిన యాగాన్ని శాస్త్రబద్ధంగా నిర్వహించారు. పూర్ణాహుతి తరువాత రాజు సమర్పించిన దక్షిణలు తీసుకుని అందరూ తమతమ నివాసాలకి వెళ్ళిపోయారు. ఉషస్తి కూడా రాజు నుంచి దక్షిణ తీసుకుని తన నివాసానికి చేరుకుని కరువు బారినుంచి బయట పడ్డాడు.

**మిగతా వచ్చే సంచికలో. . .**

ఆకలితో చచ్చేవాళ్ళకంటే ఖడ్గం దెబ్బలకు మరణించేవారే నయం.

# వ్యక్తిత్వ వికాసం

## నూరుమేకలను యాగకుండంలో బలిగా ఇవ్వవచ్చా?




ఒకప్పుడు బింబిసారుడనే రాజు ఉండే వాడు. ఆయన వద్దకు ఒక రోజు ఒక జ్యోతిష్కుడు వచ్చి, **"రాజా ! మీకు దీర్ఘాయువు, సకల సంపదలు కచ్చితంగా చేకూరాలంటే, నేను చెప్పిన క్రతువును మీరు చెయ్యాల్సి ఉంటుంది. మీరు ఒక యాగం నిర్వర్తించాలి. ఆ యాగకుండంలో నూరు మేకలను తోసి బలిగా సమర్పించాలి"** అని చెప్పాడు. అది విని బింబిసారుడు, జ్యోతిష్కుడు చెప్పినట్లే యాగం చేయడానికి నిశ్చయించుకున్నాడు. వెంటనే రాజాజ్ఞ మేరకు నూరు మేకలు తీసుకురావడానికి తగిన ఏర్పాట్లు జరిగిపోయాయి. త్వరలోనే నూరు మేకలు తేబడ్డాయి. వాటిని యాగకుండంలో తోసి బలి ఇవ్వడానికి సర్వ సన్నాహాలు పూర్తయ్యాయి.

ఈ వార్త బుద్ధ భగవానుడికి తెలిసింది. ఆయన తిన్నగా బింబిసారుని వద్దకు వచ్చి, **"రాజా ! మీరు అతిక్రూరమైన కార్యానికి ఒడిగట్టబోతున్నారు. నూరు మేకలను వధించడం క్షమించరాని తప్పు. మీకు ఉన్న ప్రాణమే ఈ మేకలకూ ఉన్నదనే విషయం విస్మరించారు ! యాగకుండంలో ఈ మేకలు అల్లల్లాడిపోయి మరణించడాన్ని వెంటనే ఆపించండి"** అని విన్నవించాడు.

అందుకు బింబిసారుడు, **" ఈ మేకలు ఎంతో పుణ్యం చేసుకొన్నాయి, ఈ యాగకుండంలో నూరు మేకలను తోసి వేయగానే అవి తిన్నగా స్వర్గానికి వెళ్ళి మోక్షం పొందుతాయి. వీటికి మోక్షం లభించడం మీకు ఇష్టంలేదా?"**అని ప్రశ్నించాడు. ఆ మాటలు విన్న బుద్ధుడు, **"ఈ నూరు మేకలు స్వర్గానికి పోవడం నిజమైతే, మొదట నేను చెప్పింది చెయ్యండి. అంటే, మీ భార్యాపిల్లలను యాగకుండంలో తోసెయ్యండి. వాళ్ళు స్వర్గానికి వెళ్ళిన తరువాత, రాజైన మీరూ యాగకుండంలో దూకెయ్యండి. అందువల్ల మీరందరూ తిన్నగా స్వర్గానికి పోవచ్చు. అక్కడ స్వర్గ సుఖాలను అనుభవిస్తూ, అభిలషించిన, సకల సంపదలు మీరు చేకూర్చుకోవచ్చు"** అన్నాడు.బుద్ధుని మాటలు బింబిసారునిలో ఒక పెద్ద మార్పును తెచ్చాయి. తన తల మీద పెద్ద పిడుగుపడినట్లు రాజుకు అనిపించింది. అతడు దిగ్భ్రాంతికి లోనయ్యాడు. భార్యాపిల్లలను తలచుకొన్నాడు, తన తప్పును గ్రహించాడు. నాటి నుండి యాగాలు చేయడానికి స్వస్తి పలికాడు.

## వికాస మంత్రాలు



గుర్రుపెట్టి నిద్రిస్తున్న పెద్ద ఏనుగు కన్నా
కష్టించి పనిచేసే చిన్న చీమే మిన్న!
మీకో సంగతి తెలుసా? చీమలు
ఎన్నడూ నిద్రించవు.

## కృషితో నాస్తి దుర్భిక్షం

0.శ్రమించడం మనల్ని మూడు అరిష్టాల నుండి దూరం చేస్తుంది... విసుగు చెందడం,పాప ప్రవృత్తి మరియు పేదరికం.

0.పరిశ్రమించడమే అదృష్టానికి మూలం,అలసత్వమే పాపాచరణానికి నాంది.

0. ఈ లోకంలో పట్టుదలకు మరేది సాటి రాలేదు. ప్రతిభ సరాపోదు. ఓటమిపాలైన ప్రతిభావంతులకు ఈలోకంలో కొరితే లేదు. మేధస్సు సరిపోదు. సాఫల్యాన్ని పొందని మేథాసంపత్తి దాదాపు లోకప్రసిద్ధం. చదువు సరిపోదు.నిరుపయోగులైన విద్యావంతులతో ఈ లోకమంతా నిండిపోయింది.పట్టుదల,సంకల్పబలాలు మాత్రమే అజేయమ్వైనవి.‘ప్రయత్నించడం మానకు’అనే నినాదం.ఎన్నో సమస్యల్ని పరిష్కరిం చింది. ఎప్పటికీ పరిష్కరిస్తూనే ఉంటుంది కూడా!

0.కష్టించడంలోనూ నకాలున్నాయి.బుద్ధిబలంలో పని చేసేవారు పరిపాలిస్తారు.శారీరక బలంలో పనిచేసే వారు పరిపాలించబడతారు.

ఎప్పుడూ నవ్వుతున్నంత మాత్రాన విలన్ కాకుండా పోడు.

# రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘాలు బ్రాహ్మణులకోసం ఏమి చేయగలిగాయో వెల్లడించాలి.

ఆంధ్రప్రదేశ్‌లో అయితే ఓ అరడజను పైగా రాష్ట్రస్థాయి సంఘాలు ఉన్నాయి.ఒక్కప్పటి "బ్రహ్మగర్జన"తప్ప ఆతర్వాత మనం చెప్పుకోదగ్గ కార్యక్రమం ఒక్కటీ మన రాష్ట్ర చరిత్రలో జరుగలేదనే చెప్పాలి. దానివల్ల కూడా బ్రాహ్మణ ఐక్యతను చాటిచెప్పగలిగాం తప్ప పెద్దగా మనకు ఒరిగింది ఏదీలేదు. రాజకీయ ఎదుగుదలకోరిన పలువురికి అపుడు నిరాశే కలిగింది. అప్పుడు చంద్రబాబు కూడా ఒక్క అసెంబ్లీ సీటు కూడా ఇవ్వలేదు. ఆరోజుల్లో ఒకే ఒక్క రాష్ట్రస్థాయి సంఘం ఉండేది.ఇపుడేమో అరడజను రాష్ట్రస్థాయి సంఘాలు ఏర్పడ్డాయి. వారికి తమ వెంట ఎంతమంది బ్రాహ్మణులు ఉన్నారన్నది కాదు. పదవిరాని నిరుద్యోగుల్ని గ్రూపుకట్టి సంఘాలుగా ఏర్పాటుచేశారు. ఒక్కటీ ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవు.వ్యక్తిగత ద్వేషంతోనే పోటీ సంఘాలు ఏర్పడ్డాయి. ఐక్యంగా ఒకటిగా ఉన్నపుడు సాధించలేనిది ఇన్ని సంఘాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తే ఏమి సాధిస్తాం.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య(దీన్ని సింపుల్‌గా త్రిబుల్ యస్ అంటారు).ఉమ్మడి తెలుగురాష్ట్రంలో ఆఖరి అధ్యక్షులు నెల్లూరుకు చెందిన వెల్లంచేటి చంద్రమౌళితో ముగిసింది.(ఉమ్మడి రాష్ట్రముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిలా) ఆ తర్వాత ఆల్ ఇండియా బ్రాహ్మిణ్‌ఫెడరేషన్ ముఖ్య సలహాదారు కోట శంకరశర్మ ఆధ్వర్యంలో ఒక సెలక్ట్ కమిటీతో ఎంపికచేసిన కమిటీ ఏర్పడింది. దీనికి జ్వాలాపురి శ్రీకాంత్ అధ్యక్షునిగాను,కోనూరి సతీష్ కార్యదర్శిగా ఎంపికచేశారు.ఆతర్వాత శ్రీకాంత్‌శర్మ కోటశంకరశర్మను విభేదించడంతో శంకరశర్మ ఆల్ ఇండియా యూత్ బ్రాహ్మిణ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ద్రోణంరాజు రవికుమార్‌ను ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతన అధ్యక్షునిగా ప్రకటించారు. ఇది రెండవ సంఘం.కాగా ఉమ్మడి రాష్ట్రంలో విడిపోయిన సంఘం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షునిగా సి.వి.యల్.సుబ్రహ్మణ్యం అధ్యక్షునిహోదాలో ఉమ్మడి నిధినుండి ఈ సంఘానికి రూ.2లక్షల నిధులు సమకూడిన సంఘం ఇది. కాగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య (త్రిబుల్ యస్) ఒక్కక్కరూ ఒక్కో యస్‌ను పట్టుకొనిపోయి (సేవా(యస్) సంఘ(యస్) సమాఖ్య(యస్)) మూడు సంఘాలు(ముక్కలు)గా తయారయ్యింది. ఈ మూడు సంఘాలలో కేవలం శ్రీకాంత్ ఆధ్వర్యంలోని ఒక సంఘమే యాక్టివ్‌గా పనిచేస్తున్నది. మిగతా సంఘాలు నామినల్‌గా ఉన్నాయి. శ్రీకాంత్ ఆధ్వర్యంలోని ఈ సంఘం కూడా పత్రికా ప్రకటనలకి,విమర్శలకు అంకితమయ్యిందే తప్ప మరేం చేయలేకపోతుంది. రాష్ట్రంలో సంఘ పదవిలేని నిరుద్యోగులను సేకరించి,వారికి డిజిగ్నేషన్ ఏర్పరచి వారిద్వారా సభలు,సమావేశాలు నిర్వహిస్తూ,సన్మానాలు పొందుతూ,పేపర్లలో,వాడ్సాఫ్,ఫేస్‌బుక్‌ల్లో ఫోటోలు పంపుతూ ఆనందిస్తున్నారు. ఇలా అన్నామని కాదు. మనం ఆత్మవిమర్శ చేసుకోవాలి. మనం ఏదైనా ఒక్క సమస్యను తీసుకొని,అది పరిష్కారం కోసం ఏమైనా చేయగలిగామా? చెప్పండి. విమర్శించాలన్నదే మా అభిమతం కాదు.మా ఆవేదనను గుర్తించండి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంఘానికి అధ్యక్షునిగా వున్న వెల్లంచేటి చంద్రమౌళి ఇప్పటికీ తాను త్రిబుల్ యస్ అధ్యక్షుడ్నే అంటూ పత్రికా ప్రకటనలు,వివిధ కార్యక్రమాల్లో అధ్యక్షుని ఘోదా (డిజిగ్నేషన్)తో వెళుతున్నారు. కాగా నెల్లూరు జిల్లాల వారి ప్రాతినిధ్యంతో విజయవాడకు చెందిన బలరాం కృష్ణమూర్తి నాయకత్వంలో ఒక బ్రాహ్మణ సేవా సంఘాల సమితిపేరుతో మరో రాష్ట్రస్థాయి సంఘాన్ని ఏర్పాటుచేశారు.ఇదిగాక  రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన అధ్యక్షులు వేమూరి ఆనంద సూర్య ఉన్నారు.యామిజాలకు ఓ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం ఉంది.ఇవిగాక లెక్కకు మించి రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల పేరుతో ఉన్నాయి.

ఈ సంఘనాయకులు సంఘటితమై మనవారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను చర్చించి ఒక్కొక్క సమస్య పరిష్కరించబడేవరకు పోరాడాల్సిఉంది. ఉమ్మడి రాష్ట్రంలో మన సంఘానికి ఒక స్థలం లేదు,ఒక బిల్డింగ్‌లేదు. ఇప్పటికీ ఇదే స్థితి. జిల్లాకో షెల్టర్ కావాలి.అందులో విద్యార్థులకు, ఇతర జిల్లాలు లేదా ఇతర రాష్ట్రాల నుండి వచ్చేవారికి వసతి ఏర్పాటు జరగాలి.జిల్లాకో వేదపాఠశాల అవసరం.బ్రాహ్మణ యువకుల్లో స్కిల్ డవలప్‌మెంట్‌కు ఆధ్యాత్మికతతో కూడి శిక్షణ ఇవ్వబడాలి. తెలంగాణాలో మాదిరిగా ఆంధ్రలో కూడా అర్చకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపుకు కృషిచేయాలి.బ్రాహ్మణ కార్పొరేషన్‌కు మరిన్ని నిధులు మంజూరు అయ్యేలా ఐక్యంగా కృషిచేయాలి.బ్రాహ్మణ సంస్థల్లో బ్రాహ్మణ యువతకు ఉద్యోగాలు పొందేలా కృషిచేయాలి.ఇవన్నీ మనం ఐక్యంగా ఉద్యమిస్తేగానీ మనం సాధించలేం.అందుకోసం ప్రతి బ్రాహ్మణుడూ ఉద్యమించక తప్పదు.

**- ఓరుగంటి మల్లిక్,సంపాదకులు**

మానవులందరూ ఒకటే.వారిని విభజించేది మతమే.

# వార్తా చిత్రాలు



విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య తొలిసారి కార్పొరేషన్ కార్యాలయానికి విచ్చేసిన యజ్ఞోపవీతం పత్రిక సంపాదకులు శ్రీ ఓరుగంటి మల్లిక్‌ను దుశ్శాలువతో సన్మానించినప్పటి దృశ్యం.

## అలరించిన నాగఫణిశర్మ అష్టావధానం




అష్టావధానం చేస్తున్న నాగఫణిశర్మ, కవులు

భీమవరం: గుణుపూడి విద్యా గణపతి ఆలయ ప్రాంగణంలో ప్రముఖ అవధాని డా॥ మాడుగుల నాగఫణిశర్మ ఆధ్వర్యంలో అష్టావధానం సాహిత్యప్రియులను విశేషంగా ఆకట్టుకున్నది. కవులు చెట్లపల్లి జగన్మోహన రాజు,సీనీగేయరచయిత రసరాజు,యన్.టి.వి. రాజగోపాలాచార్యులు,కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ,కందుకూరి లక్ష్మీపతిరాజు,ఈవని రామచంద్ర సోమయాజి ఘనాపాఠి,రాయప్రోలు సుబ్బరాయశాస్త్రి,రాయ ప్రోలు భగవాన్, డా॥పి.వి.రామకుమార్‌లు తమదైన శైలిలో అవధానంచేసి అందరినీ హాస్యపు జల్లుతో అలరించారు. ఈ కార్యక్రమం ఉద్దరాజు సూర్యనారాయణరాజు దంపతుల సహకారంతో ఏర్పాటుచేశారు.

## కందర్పసీతారత్నం వారి శతజయంతి వేడుక సందర్భంగా "యజ్ఞోపవీతం" పత్రిక శుభాకాంక్షలు!

ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరం శ్రీకోటిలింగాల క్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర కళ్యాణమండపంలో కీ॥శే॥ కందర్ప సీతారత్నం గారి శతజయంతి 25-11-2017న జరుగు సందర్భంగా 'అక్టోబరు నెల 'యజ్ఞోపవీతం"పత్రిక వంద ప్రతులను వారి ఆత్మీయులకు పంచేందుకు ఉత్సాహం చూపిన కందర్ప సోదరులకు మా అభినందనలు!!

-మేనేజర్.



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ అనుబంధమైన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సి.ఇ.ఓ. అభిజిత్ జయంతిని తొలగించినట్లు తెలిసింది

ఆంధ్రప్రదేశ్‌లోని కడపజిల్లాకు చెందిన సంగీసాగర సేవాసమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల కంచి,శంగేరి పీఠాలకు వెళ్ళి అక్కడి స్వాముల సమక్షంలో సంగీత విభావరి నిర్వహించినప్పటి దృశ్యాలు. ఈ కార్యక్రమాలకు శ్రీమతి కె.వి.సరోజిదేవి నాయకత్వం వహించారు.








# మహనీయులు: విజయకృష్ణ గోస్వామి



*గత సంచిక తరువాయి. ..*

**వి**జయకృష్ణగోస్వామి వైద్యకళాశాల నుండి బయటపడ్డాడు. శాంతిపుర్‌లోనే చికిత్స ప్రారంభించాడు. అతితక్కువ రుసుము తీసుకునేవాడు. మంచి హస్తవాచిగల వైద్యుడని పేరు తెచ్చుకున్నాడు డా. విజయకృష్ణ గోస్వామి. అయితే స్వర్గీయ డాక్టర్ దుర్గాదాస్ బెనర్జీగారి ఆత్మరోగుల చికిత్స విధానంలో సూచనలు చేసేది అని అందరూ అంటారు. అంటే దుర్గాదాస్ బెనర్జీగారి ఆత్మ శాంతిస్తుందన్నవాట.

ఒకసారి శాంతీపూర్ గంగానదిని దాటి ఒక తండ్రి తన బిడ్డను చికిత్సకోసం తీసుకొచ్చాడు. ఆ తండ్రి చాలా బీదవాడు. విజయకృష్ణ మందులను ఇచ్చాడు. మరునాడు సాయంకాలం రోగిని తీసుకువచ్చి చూపాలని చెప్పాడు. ఎందుకంటే ఆ చికిత్సను కొనసాగించాలి కాబట్టి. తండ్రి,రోగి వెళ్ళిపోయాడు. తెల్లవవారింది. యధావిధిగా ఎందరోవచ్చి మందులు తీసుకొనిపోతున్నారు. సాయంకాలమయ్యింది. ఆ తండ్రి తన బిడ్డను తీసుకరాలేదు. రోగులందరూ వెళ్ళిపోయారు. అయినా ఆతండ్రీ బిడ్డల జాడేలేదు.



డాక్టర్ విజయకృష్ణ వైద్యుడు మాత్రమేకాదు. మంచిమనసున్న మనిషి. వెంటనే ఆ తండ్రి ఇంటికి బయలుదేరాడు. కవాల్సిన మందులతో. అది రాత్రి సమయం. వాతావరణం బాగాలేదు. ఎవరూ గంగపై ప్రయాణం చేయవద్దని ఆ పడవలవారు నిర్ణయం తీసుకున్నారు. ఒడ్డుకు వచ్చిన విజయకృష్ణ ఆసంగతి విని దిగ్భ్రాంతిచెందాడు. ఒక క్షణం ఆలోచించాడు. అక్కడున్నవారు అంత సాహసం చేయవద్దంటున్నా వారి మాటలను లెక్క చేయకుండా మందులను తలపై కట్టుకొని నదిని ఈదడానికి గంగలోనికి ప్రవేశించాడు. ఆయన సామసానికి అందరూ ఆశ్చర్యపోయాడు. గంగమ్మ మాత్రం సంతసం కలుగకుండా ఎలా ఉంటుంది. అటువంటి వ్యక్తికి ఏమి అపకారం జరుగుతుంది. గంగా తరంగాలవల్ల నదిని దాటారు. నదీమతల్లికి కృతజ్ఞతలు చెప్పుకన్నాడు.

రోగి ఇంటికి వెళ్ళి తలుపు తట్టాడు. ఇంత రాత్రివేళ తన ఇంటికి ఎవరు వచ్చారా? అని తలుపుతీసి తడిబట్టలతో మందు పెట్టెతో ఉన్న డాక్టర్‌ను చూచి,ఆశ్చర్యపోయాడు. విజయకృష్ణ వైద్యం ప్రారంభించాడు. వ్యాధి తగ్గింది. ఇక తన తన గ్రామానికి శాంతీపూర్‌కు బయలుదేరాడు. ఆ రోగి కుటుంబము ఈయన రుణం ఎలా తీర్చుకోగలదు. అసలే పేద కుటుంబం. ఏమి ఆసించని ఆ డాక్టర్‌కు వారి కళ్ళల్లో కనపడే కృతజ్ఞతా భాష్పాలు చాలు.

***ఊరికి ఒక్కడున్నా చాలు అటువంటి డాక్టరు.*** **ఇంకావుంది.**

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:...........................................................

ఊరు:...........................................................

మీప్రశ్న:.......................................................

...................................................................

...................................................................

పంపినవారి సంతకము.

**యజ్ఞోపవీతం పత్రిక**
**ఉన్న ఇంట**
**సకల సౌభాగ్యాలే!**

## ఆరోగ్య యజ్ఞం

## రాళ్ల ఉప్పులో రహస్యాలు తెలిస్తే ఇంట్లో వాడే ఉప్పుని విసిరిపారేస్తారు!!

**రా**ళ్ల ఉప్పునే ఆయుర్వేద పరిభాషలో సైంధవ లవణంగా చెబుతారు. ఇది సముద్రపు నీటి నుంచి ఎటువంటి రసాయనాలు కలుపకుండా సహజ సిద్దంగా తయారయ్యే పదార్థం. నల్ల ఉప్పు (రాక్ సాల్ట్) కూడా రాళ్ళ ఉప్పే కానీ అందులో సోడియం క్లోరైడ్‌తోపాటు సల్ఫర్ కలిసి ఉంటుంది. రాళ్ళ ఉప్పులో ఉండే కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు ఆరోగ్యానికి మంచిది. లాలాజలం, జీర్ణరసాలను కో ఆర్డినేట్ చేయడంలో ఈ సాల్ట్ ఎంతగానో దోహదం చేస్తుంది. తద్వారా డైజేషన్ పార్ట్ చాలా యాక్టివ్‌గా జరుగుతుంది. ఈ ఉప్పు కడుపులో గ్యాస్ రాకుండా చేస్తుంది. యాంటాసిడ్ కూడా ఉన్నది ఇందులో. ఆయుర్వేదంలో ఈ సైంధవ లవణాన్ని సోంపు, కొత్తిమీర పొడి మరియు జీలకర్రతో కలిపి తీసుకుంటే అజీర్ణం తగ్గుతుందని చెబుతారు. ఇంకా మనం తినే మెత్తటి ఉప్పు కంటే రాళ్ల (గళ్లల) ఉప్పుతో ఎన్ని ప్రయోజనాలో కింద చూద్దాం..

*ఆయుర్వేదం ప్రకారం రాళ్ళ ఉప్పు. మిరియాలు, అల్లం, ఏలకులతో కలిపి వాడితే ఆకలిని పెంచుతుంది.

*ఉప్పు ఎక్కువగా తింటే బీపీ సమస్యలున్న వారికి ఒక్కసారిగా రక్తపోటు పెరుగుతుంది. అదే లో బిపిని నార్మల్ చేసేందుకు చిటికెడు రాళ్ళ ఉప్పును నీటిలో వేసి రోజుకు రెండు సార్లు తీసుకోటంతో పరిష్కరించవచ్చు. కానీ అధిక బిపి ఉన్నవారు మాత్రం దీన్ని ముట్టుకోకూడదు.

*ఆయుర్వేదం ప్రకారం రాళ్ళ ఉప్పు కొవ్వుని కరిగిస్తుంది.

*ఇందులో ఉండే ఖనిజ లవణాలు తీపిపై మక్కువను తగ్గించటమే కాక, కొవ్వు కణాలను కూడా తొలగిస్తాయి.

*గోరువెచ్చని ఉప్పునీరుతో పుక్కిటపట్టటం అనే ఈ ఇంటిచిట్కా గొంతునొప్పికి చాలా సాధారణం. ఇది గొంతునొప్పిని, వాపును తగ్గిస్తుంది. పై భాగం శ్వాసకోశం ఇన్ఫెక్షన్లు ఏమైనా ఉంటే అవి కూడా తగ్గించేందుకు ఉపయోగపడుతుంది.

*రక్తంలో ఉప్పుశాతం సరిగా ఉంటేనే కణాలు బాగా పనిచేస్తాయి. రాళ్ళ ఉప్పు శరీరంలో నీరుని పీల్చుకుంటుంది, దానివల్ల కణాలు లవణాలు, పోషకాలను పీల్చుకుంటాయి. కానీ అధిక బిపి వంటి సమస్యలకి దూరంగా కేవలం తగినంత ఉప్పుని మాత్రమే తీసుకోవడం శ్రేయస్కరం.

*రాళ్ళ ఉప్పును మన పెద్దలు పళ్ళను తెల్లగా చేయడానికి, నోటి దుర్వాసనకి పరిష్కారంగా వాడేవారు. త్రిఫల, వేప పౌడర్లతో కలిపి దీన్ని వాడితే చిగుళ్ల సమస్యలు నివారించవచ్చు.

*ఇప్పుడు మన కూరల్లో, వంటకాల్లో ప్యాకెట్ సాల్ట్‌కి బదులుగా రాళ్ల ఉప్పు, రాక్ సాల్ట్ వాడాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. ఉప్పదనం కాస్త తక్కువ అనిపించినా అనూహ్యమైన లాభాలు కలుగుతాయని చెబుతున్నారు.

## ఈ రెండు కలిపి ప్రధాన గుమ్మం దగ్గర పెడితే అదృష్టం ఆ ఇంటి తలుపు తడుతుందట!!

**ఇం**ట్లోని ప్రతికూల శక్తులను తొలగించే శక్తి రాళ్ల ఉప్పుకు ఉందంటున్నారు ఆధ్యాత్మికవేత్తలు. ప్రతికూల ప్రభావం. స్వభావం కలిగి వుండే వారు మీ చుట్టూ వున్నా.. ఇంట్లో ప్రతికూల శక్తులను వ్యాపించే శక్తులున్నా.. వాటికి ఉప్పుతో చెక్ పెట్టొచ్చని సలహా ఇస్తున్నారు. తద్వారా ఒత్తిడి తగ్గుతుందని, అనారోగ్య సమస్యలు ఉంటే తోలగిపోతాయని పేర్కొంటున్నారు. ఇంకా సానుకూల ఫలితాలు ఏర్పడతాయని చెబుతున్నారు. దరిద్రం వదిలిపోయి అదృష్ట మీ ఇంటిలోకి ప్రవేశిస్తుందని సెలవిస్తున్నారు. మెత్తటి ప్యాకెజ్ ఉప్పు రాళ్ల ఉప్పును తీసుకుని నీళ్లల్లో వేసి ఇంటిని తుడిచేయాలట. ఇలా చేస్తే ఇంట్లో నెగటివ్ శక్తులన్నీ తొలగిపోతాయి. ఇంకా శాస్త్ర నిపుణులు ఏం చెబుతున్నారంటే...

*ఒక గ్లాసు నీటిలో చిటికెడు ఉప్పును చేర్చి ఇంట్లోని నైరుతి దిశలో వుంచాలి. ఇలా వుంచిన నీరు రంగు మారితే ఆ ఇంట్లో ప్రతికూల శక్తులున్నాయని గ్రహించాలి. ఆ నీటిని అప్పుడప్పుడు మారుస్తూ..కొత్త నీటిలో ఉప్పు చేర్చి పెట్టడం చేస్తుండాలి.

*పిడికెడు రాళ్ల ఉప్పును తీసుకుని ఒక బౌల్‌లో వేసి.. దాన్ని బాత్రూమ్‌లోని ఓ మూలలో వుంచాలి. దీన్ని ఏడు రోజులకు ఓసారి మారుస్తూ వుండాలి. ఇలా చేస్తే ఇంట్లోని ప్రతికూల శక్తులు పరారవుతాయన్నారు. ఇక ఇంటికి ప్రధాన ద్వారంలో ఎరుపు రంగు గుడ్డలో కాస్త రాళ్ల ఉప్పు చేర్చి కట్టినట్లైతే.. ఇంట్లోని చెడు శక్తులు తొలగిపోయి.. సానుకూల ఫలితాలు వస్తాయి.

*ఆహారం తీసుకునే డైనింగ్ టేబుల్‌పై ఎప్పుడూ ఉప్పును ఉంచితే సిరిసంపదలు పెరుగుతాయని విశ్వాసం. స్నానం చేసే నీటిలో పిడికెడు ఉప్పు చేర్చి.. 20 నిమిషాల పాటు స్నానం చేస్తే.. ఇన్ఫెక్షన్లను దూరం చేసుకోవచ్చు.

మహిళా పేజి

# మర్రిచెట్టు ఆకులు, జీలకర్ర మిశ్రమం ఇలా తీసుకుంటే అబ్బాయి పుడతాడట ఆయుర్వేదం చెపుతోంది.!!!

ఎక్కువమంది మగబిడ్డ పుట్టాలని కోరుకుంటారు. ఇందుకోసం చేయని పూజంటూ ఉండదు. మొక్కని దేవుడంటూ ఉండరు. అంతేకాకుండా, తమకు తెలిసిన మంత్రగాళ్ళ వద్దకు వెళ్ళి... మగపిల్లాడు పుట్టేలా అంత్రాలు తాయిత్తులను చేతికట్టుకుంటారు. కానీ, మగపిల్లాడే పుట్టాలంటే ఇలా చేస్తే సరిపోతుందని సాక్షాత్ ఆయుర్వేదిక్ కోర్సులో ఉన్న ఓ పుస్తకంలో పేర్కొన్నారు. అంతేగాదు మగ పిల్లాడు పుట్టాలంటే ఇలా చేయండంటూ కొన్ని టిప్స్ కూడా సూచించారు. ఈ పుస్తకం **బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్, మెడిసిన్ అండ్ సర్జరీ** మూడో యేడాది టెక్ట్సబుక్‌లో ఉంది. ఇందులో ఓ చిన్న చిట్కా పేర్కొన్నారు. అదేంటంటే తూర్పు లేదా ఉత్తరం దిక్కుగా ఉన్న రెండు మర్రిచెట్టు ఆకులను తీసుకొని అందులో ఖచ్చితంగా రెండు జీలకర్ర గింజలను వేసి నూరి, ఆ మిశ్రమాన్ని గర్భవతి అయిన మహిళ పుష్య నక్షత్ర సమయంలో పెరుగుతో కలిపి తినాలని ఆ బుక్కులో రాశారు. ఇదొక్కటే కాదు మగ పిల్లాడు. పుట్టాలంటే మరో ఐదు ప్రక్రియలను కూడా ఆ బుక్కులో వివరించడం గమనార్హం. గర్భవతి అయిన మహిళకు అధిక మోతాదులో బంగారం, వెండి ఇత్తడి మిశ్రమాన్ని తినిపించాలన్నది అందులో ఒక ప్రక్రియ. ఈ మూడింటి మిశ్రమంతో ఓ బాలుని ప్రతిమ చేసి దానిని కరిగించి పెరుగు, పాల మిశ్రమంలో కలిపి అదే పుష్య నక్షత్ర సమయంలో తీసుకుంటే ఫలితం ఉంటుందని ఆ పుస్తకంలో వివరించారు. అయితే, ఈ పుస్తకంలో పేర్కొన్న చిట్కాలు, మూఢ నమ్మకాలను మరింత పెంచేలా ఉన్నాయని పలువురు సామాజిక కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పుస్తకం రాజ్యాంగ విరుద్ధమని ప్రముఖ సామాజిక కార్యకర్త వర్ష దేశ్‌పాండే అన్నారు. ఇలాంటి మూఢనమ్మకాలను వ్యాప్తి చేయడం చాలా ప్రమాదకరమని, రాజ్యాంగం మనకు ఇచ్చిన సమానత్వానికి ఇది విరుద్ధమని ఆమె స్పష్టంచేశారు.

'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.

యజ్ఞోపవీతం వివాహబంధం -5

విడుదల అయ్యింది.






వెల రూ.300/- తెలుగులో వధూవరుల వివరాలు కలవు.మ (డి.టి.డి.సి కొరియర్‌లో) పంపబడుతుంది.

# ఏదేవుళ్ళకు ఏనైవేద్యంపెట్టాలి!

హిందూ సాంప్రదాయాలను పాటించే వారు,ఆ మతానికి చెందిన వారు తమ అభిరుచులు,ఇష్టాలకు అనుగుణంగా తమ ఇష్ట దైవాలను పూజిస్తుంటారు.అందులో భాగంగా చాలామంది ఒళ్ళలో ఆయా దైవాలకు ఉప్పటికప్పుడు పూజలు చేస్తుంటారు. వారంలో దేవుడికి ఇష్టమైన రోజున పూజ చేస అనంతరం నైవేద్యం పెడతారు.అయితే వారంలో ఓక్కో రోజున ఒక్కో దైవాన్ని పూజించినట్టే ఆయా దైవాలకు పెట్టే నైవేథ్యాలు కూడా దేరేగా ఉంటాయి.మరి ఏ దేవుడికౌనా లేదా దేవతకైనా పూజ చేసేటప్పుడు ఏ నైవేద్యం పెట్టాలో ఇపుడు తెలుసుకుందాం!



**1.శ్రీరాముడు:-**పానకం,వడపప్పును నైవేద్యంగా పెట్టి పూజ చేస్తే అంతా మంచే జరుగుతుంది. కోరుకున్నవి నెరవేరుతాయి. దంపతులు కలిసి పూజ చేస్తే ఇంకా మంచిది. వారి వైవాహిక జీవితం బాగుంటుంది.



**2.శివుడు:-**శివుడ్ని సోమవారంపూజిస్తారు.కోరిన కోర్కెలను వెంటనే తీర్చే,పిలిచిన వెంటనే పలికే భోళాశంకరుడిగా శివుడ్ని భక్తులు ఆరాధిస్తారు. ఈయనకు దద్దోజనం అంటే ఇష్టం.ఆ వంటకాన్ని నైవేద్యంగా పెట్టి పూజించాలి.



3.అయ్యప్ప స్వామి:-చాలామంది భక్తులు ఏటా అయ్యప్ప మాలను ధరించి మాల తీయడం కోసం శబరిమల వెళ్తారు. కోరిన కోర్కెలు నెరవేర్చేదైవంగా అయ్యప్ప స్వామిని భక్తులు కొలుస్తారు.వీరికి పేలాలు అంటే ఇష్టం. అందుకని పూజ చేసినప్పుడు నైవేధ్యంగా పేలాలు సమర్పిస్తే ఎక్కువమంది మగబిడ్డ పుట్టాలని కోరుకుంటారు. ఇందుకోసం చేయని పూజంటూ ఉండదు. మొక్కని దేవుడంటూ ఉండరు.భక్తుల కోరుకున్నవి జరుగుతాయి.



**4.శ్రీకృష్ణుడు:-**శ్రీకృష్ణునికి ఏ ఆహారం ఇష్టమో అందరికీ తెలిసిందే. ఆయనను భక్తులు వెన్న దొంగ అని పిలుస్తారు. వెన్న అంటే కృష్ణునికి బాగా ఇష్టం.అందుకే ఆయన్ను పూజించేటప్పుడు వెన్నను నైవేద్యంగా సమర్పించాలి.దీంతో భక్తులు కోరుకున్నవి నెరవేరుతాయి.




**5.ఆంజనేయస్వామి:-**ఆంజనేయస్వామి గొప్ప రామభక్తుడు.రాముడ్ని ఆయన పూజించినట్టుగా ఎవరూ పూజించలేరు. ఆయనకు బెల్లం లేదా లడ్డూను నైవేద్యంగా పెట్టాలి.



**6.లక్ష్మీదేవి:-**చాలామంది కేవలం శ్రావణ మాసంలోనే కాకుండా ప్రతి శు క్రవారం లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. వ్యాపారులు రోజూ ఆ దేవిని కొలుస్తారు.అయితే ఈమెకు పూర్ణాలు లేదా బూరెలు నైవేద్యంగా పెడితే దేవి అనుగ్రహం లభిస్తుంది.

**7.వినాయకుడు:-**వినాయక చవితిని భక్తులు ఏటా ఎంతో గొప్పగా జరుపుకుంటారు.



నవరాత్రులపాటు పూజలు చేసి,ఆయన విగ్రహాలను అంగరంగ వైభవంగా నిమజ్జనం చేస్తారు. అయితే వినాయకుని ఎవరైనా తప్పక పూజించాలి.వీరికి పూజలు చేసేటప్పుడు కుడుములు,ఉండ్రాళ్ళు పెడితే మంయితి.అనుకున్న పనులు సకాలంలో ఏ ఆటంకాలు లేకుండా నెరవేరతాయి.

**ఆహారము అవసరమే కానీ,ఎప్పుడు తింటే అదే నిన్ను తినేస్తుంది.**

## విద్యా,ఉద్యోగ సమాచారం

### ఆంధ్రప్రదేశ్‌లో. ..

ఏ.పి.పియస్.సి ద్వారా వర్శిటీలో పోస్టుర్తీకి త్వరలో నోటిఫికేషన్
ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 14 విశ్వవిద్యాలయాల్లో 3వేల259పోస్టులు మంజూరుకాగా,వేయి 7వందల11పోస్టులు ఖాళీగా ఉన్నాయి.మొదటి దశలో 1104పోస్టులు,రెండవ దశలో 281పోస్టులు భర్తీ చేయనున్నారు.
అక్టోబరు నెలఖరులోగా ఏ.పి.పి.యస్.సి.రివైజ్డ్ రిక్రూట్‌మెంటు క్యాలెండరు విడుదల చేయనున్నారు.
గ్రూపు 4,పోస్టుల నోటిఫికేషన్ నవంబరులోగా వెలువడనున్నట్లు తెలుస్తున్నది.గ్రూప్-1ఎ/1బి ఉద్యోగాల నోటిఫికేషన్ అక్టోబరులో ఇవ్వాలని తగిన ప్రతిపాదనలు తయారయ్యాయి.

### తెలంగాణాలో. ..

సి.డి.పి.ఓ నోటిఫికేషన్ తెలంగాణాలో వెలువడనున్నది.మొత్తం 68పోస్టులు ఖాళీగా ఉండగాఆన్‌లైన్ సబ్‌మిషన్ చివరితేది: 16-10-2017.
తెలంగాణా సింగరేణి సంస్థలో 750పోస్టులకు నోటిఫికేషన్
అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ (మెకానికల్)69పోస్టులు
అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ) 24పోస్టులు.
ఫిట్టర్‌ట్రైనీ 268పోస్టులు.
ఎలక్ట్రిషియన్ ట్రైనీ 143పోస్టులు.
టుర్‌మర్/మెకానిస్ట్ ట్రైనీ-51పోస్టులు.
సబ్-ఓవర్ ట్రైనీ(సివిల్)-35పోస్టులు.మెల్‌టర్-1పోస్టు,మైల్‌డర్ ట్రైనీ-24పోస్టులు,మోటార్ మెకానిక్ ట్రైనీ8పోస్టులు, దరకాస్తులకు చివరి తేది:అక్టోబరు-1వతేది.
అక్టోబరులో టి.ఎస్.పిఎస్.సి ద్వారా టీచర్‌పోస్టులకు నోటిఫికేషన్-8వేల792,తెలుగు మీడియంలో-స్కూలు అసిస్టెంట్స్-1754,భాషాపండితులు-985,పీ.ఈ.టీలు-378,సెకండరీ గ్రేడ్ టీచర్లు-4,779.
ఉర్దుమీడియం:-స్కూలు అసిస్టెంట్స్-196,పీ.ఈ.టి.లు-42,భాషాపండితులు-26,సెకండరీ గ్రేడ్ టీచర్లు-632,తెలంగాణాలో త్వరలో గ్రూప్-3,గ్రూప్-4 మరియు వి.ఆర్.ఓ 2వేల500పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

### కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు:-

బి.ఎస్.ఎన్.యల్‌లో 996 జే.ఏ.వో పోస్టులు-అక్టోబరు 15వతేది దరకాస్తులకు చివరితేది.తెలంగాణాలో-19పోస్టులు ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో 72పోస్టులు ఉన్నాయి.ఇతర రాష్ట్రాల్లోనే ఖాళీలు ఉన్నాయి.పరీక్ష:5-11-2017.
ఇస్రోలో 80సైటిస్ట్/ఇంజనీర్ల పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది.మొత్తం 80పోస్టులు.
దరకాస్తుకు చివరితేది:5-10-2017,పరీక్ష-24-12-2017.
బి.యస్.యఫ్ 1074కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్,దరకాస్తులకు చివరి తేది-అక్టోబరు 11.
అగ్రికల్చర్ ఇన్సూరెన్స్‌లో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్స్‌పోస్టులకు నోటిఫికేషన్-
59పోస్టులు,ఆన్‌లైన్ దరకాస్తుకు చివరితేది-అక్టోబరు10వతేది.పరీక్ష-నవంబరు-10.
ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు-200 రిజిస్ట్రేషన్ చివరి తేది:17-10-2017.
నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో డిప్యూటీ మేనేజర్(టెక్నికల్) పోస్టులు-40,
దరకాస్తుకు చివరితేది-28-10-2017.
ఎస్‌బిఐలో స్పెషల్ క్యాడర్ ఆఫీసరు పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది.
41పోస్టులు,దరకాస్తుకు చివరితేది-6-10-2017.
బి.యస్.యన్‌లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ పోస్టులు-మొత్తం 996పోస్టులలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణాలో 72పోస్టులు,దరకాస్తుకు చివరి తేది-15-10-2017.

రెగ్యులర్

చిన్నారుల పేజి

# ఆశ్రయ పరిత్యాగ దోషం

శ్రీ స్కాంధపురాణములోని కథ



**ఒ**కసారి బ్రహ్మదేవుని ఉపదేశంపై ఇంద్రాది దేవతలు మహర్షులతో కలిసి విష్ణు అవతారమైన వామన మూర్తితో సహా లక్ష్మీకటాక్షం కొఱకు తీర్థయాత్రలకు బయలుదేరారు. అట్టి మహనీయులు దర్శింప కోరిన పుణ్యక్షేత్రాలు తీర్థాలు ఉన్న మన భారతదేశం ధన్యం. అట్టి అమ్మ కడుపున పుట్టిన మనమూ ధన్యులం.

మహదానందంతో వారెన్నో తీర్థాలు దర్శించినారు. ఒకచోట బాగా ఎండిపోయిన వృక్షం ఒకటి వారికి కనబడింది. ఆ చెట్టు తొఱ్ఱలో ఓ. శుష్కించిన చిలుక కాపురమున్నది. అది చూచి ఇంద్రాది దేవతలు **"పక్షీశ్వరా! ఈ వృక్షం బాగా శుష్కించియున్నది. పూలూ ఆకులు పండ్లు ఏమీ లేకుండా ఉన్నది. ఐనను నీవెందులకు ఈ వృక్ష ఆశ్రయాన్ని విడువలేదో తెలుసుకోవాలని ఉన్నది మాకు"** అని అడిగినారు. చిలుక ఇలా బదులిచ్చింది.

**"ఓ దేవతలారా! ఇది చాలా పురాతనమైన వృక్షం. ఇది ఓ కల్పవృక్షం. అమృత మాధుర్యంగల దీని ఫలములు భుజించి నేను చిరకాలం జీవించాను. కాలగమనం వల్ల ఈ కల్పవృక్షం ఈనాడు ఇలాగున్నది. కాలగతిని ఆపడం ఎవరి తరం? ఒకప్పుడు నాకు ఆశ్రయమిచ్చి నన్ను ఎండ వాన నుండి కాపాడి నాకు మంచి ఆహారం ఇచ్చిన ఈ వృక్షమును నేనీనాడు శుష్కించినదని విడనాడలేను. అట్లు చేసిన అది కృతఘ్నత అవుతుంది. కృతఘ్నతకు మించిన మహాపాపం మరొకటి లేదు కదా! నిజాశ్రయమైన ఈ కల్పవృక్షమే నాకు సర్వలోకాలున్నూ"**


ఇలా ధర్మ్యం మాట్లాడిన శుకరాజుని చూచి దేవేంద్రుడిలా అన్నాడు **"ఓ శుక రాజమా ! నీకు ఇంతటి విజ్ఞానం ధర్మం ఎలా తెలిసినాయో వినాలని ఉంది మాకు"**. అప్పుడు చిలుక ఇలా చెప్పింది **"నేను ఎన్నడూ మిత్రద్రోహం చేయలేదు. తల్లిదండ్రులయందు అనురాగం కలవాడను. నా భార్యను బాగా చూసుకుంటాను. నాతో సహజీవనం చేస్తున్నవారిని ఎన్నడూ అవమానించను. ఈ కారణాలవలన నాకు నిర్మలజ్ఞానం కలిగింది."**

చిలుక మాటలకు సంతోషించి దేవేంద్రుడు తన అభీష్టం కోరుకోమని అడిగాడు. **" అయ్యా ! నేను ఏ లోకాలనీ కోరను. నాకు ఈ వృక్షమే కైవల్యం. అయితే నాకు ఈ చెట్టు ఇవ్వడమే కాని నేన్నడును దీనికేమీ ఇవ్వలేదు. ఈ చెట్టుని మళ్ళీ సజీవంగా చేయండి"** అని శుకం బదులిచ్చింది. దేవేంద్రుడు చిలుక యొక్క సద్భావాన్ని కృతజ్ఞతాభావాన్ని మెచ్చి ఆ కల్పవృక్షాన్ని సర్వగుణాన్వితంగా చేశాడు. ఇలా ఆ శుకరాజమును ఆశీర్వదించి అందరు తీర్థయాత్రలు కొనసాగించి చివరకు లక్ష్మీకటాక్షం సంపాదించారు.

తన నిజాశ్రయాన్ని పరిత్యజించని చిలకకు తన ధర్మవర్తనం వలన కడకు బ్రహ్మలోకం ప్రాప్తించింది.

***పిల్లలూ ! ఈ కథలోని నీతిని మరొక్కమాఱు చూద్దాం:***

మనకు నీడనిచ్చిన ఇంటిని మనకు అన్నంపెట్టిన నేలతల్లిని (దేశాన్ని)ఎన్నడూ పరిత్యజించకూడదని ఈ కథ మనకు చెబుతున్నది. అట్లు త్యజించినవాడు కృతఘ్నుడౌతాడని శుకరాజం చెప్పింది. అలాగే మనం మనకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయపడ్డ వారందరితో కృతజ్ఞతా భావంతో మెలగాలని శుకరాజు మనకు చెప్పాడు.



# అక్టోబర్ నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (ద్రివమ్ సౌజన్యంతో)

**మేషం :**



సుఖసౌఖ్యాలు ఉన్నాయి. తలపెట్టిన కార్యాలను మనోధైర్యంతో పూర్తిచేస్తారు.ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. తోటివారితో ఆనందంగా గడుపుతారు. విద్యా,వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధుమిత్రలతో సత్‌సబంధాలు ఏర్పడతాయి. కీలకమైన చర్చలు ఫలిస్తాయి. విదేశీ ప్రయాణాలు ఉన్నాయి. రుణ సమస్యలు లేకుండా చూసుకోవాలి. ఇష్టదైవప్రార్ధన శుభాన్ని ఇస్తుంది.

**వృషభం:**



కార్యసాధనలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా మనోధైర్యంతో ముందడుగువేసి సఫలీకృతులవుతారు. విందువినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. వ్యయభారం పెరగకుండా చూసుకోవాలి. కొన్ని విషయాల్లో చెంచలబుద్ధివల్ల మనస్తాపం చెందుతారు. విదేశీయానం సూచితం. అప్పులు బాధిస్తాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆంజనేయస్వామి ఆరాధన శుభదాయకం.

**మిధునం:**



ధర్మచింతనతో వ్యవహరిస్తారు. ఆరోగ్యం సహకరిస్తుంది. గొప్పవారితో పరిచయం ఏర్పడుతుంది. నలుగురికిఈ ఆదర్శంగా నిలుస్తారు. మాతృసౌఖ్యం,సంతోషం,ధనధాన్యవృద్ధి,బుద్ధిబలం కార్యసిద్ధి ఉన్నాయి. దైవబలం సంపూర్ణంగా రక్షిస్తుంది. ఎంత ఒత్తిడి ఉన్నా ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకండి. సూర్యనారాయణమూర్తి ఆరాధన శుభదాయకం.

**కర్కాటకం:**



మంచి ఆలోచనా సారమే అదృష్ట ప్రాప్తి అని గుర్తిస్తారు. గొప్పకార్యాలకు శ్రీకారం చుడతారు. మనప్రక్కనే ఉండి ఆరోపణలు చేసేవారు ఉన్నారు. తెలివిగా వ్యవహరిస్తే సరిపోతుంది. భోజన సౌఖ్యం ఉంటుంది. కుటుంబ వ్యక్తులతో సమాచార లోపం రాకుండాచూసుకోవాలి. మనశ్శాంతి తగ్గకుండా కాపాడుకోవాలి. ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తే మంచి జరుగుతుంది.

**సింహం:**



మీ సామరధ్యం గణనీయంగా పెరుగుతుంది. పనులలో విజయం సాధిస్తారు. ఆనందించే సన్నివేశాలు ఉన్నాయి. వస్త్రధాన్యాధి లాభాలు ఉంటాయి. మనోధైర్యంతో వ్యవహరించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు. విద్య.వినోద సుఖం పొందుతారు. బంధుమిత్రలతో వాగ్వివాదాలకు పోకూడదు. కుటుంబసభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. స్ధానచలన సూచితం. సూర్యభగవానుని ఆరాధన సుభప్రదం.

**కన్య :**



అభిప్రాయబేధాలు రాకుండా చూసుకోవాలి. అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. బద్ధకం ఆవరిస్తుంది. మొహమాటంతో డబ్బులు ఖర్చుచేయకండి. బంధుమిత్రలతో మాటపట్టింపులకు పోరాదు. చెడు సహవాసాలు చేయరాదు. ఆరోగ్యం పేరు ప్రఖ్యాతులు వంటి విషయాల్లో అశ్రద్ధగా వ్యవహరిస్తే ఇబ్బందులు ఎదురవుతాయి. విష్ణు సహస్రనామాన్ని పఠించాలి.

**తుల :**



మీ మీ రంగాల్లో న్యాబద్దంగా వ్యవహరిస్తూ సత్‌ఫలితాలు సాధిస్తారు. విజయప్రాప్తి కలదు. కీర్తి పెరుగుతుంది. ఆర్థిక లాభాలు కలవు. ఆదాయానికి మించిన ఖర్చులు లేకుండా చూసుకోవాలి. భోజన సౌఖ్యం కలదు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. శ్రమ అధికమవుతుంది. అనారోగ్యసమస్యలు బాధిస్తాయి. శ్రీసూర్యనారాయణ మూర్తి ఆరాధన శుభాన్ని ఇస్తుంది.

**వృశ్చికం:**




ఉత్సాహంతో పనిచేసి,తలపెట్టిన కార్యాలను విజయం సాధిస్తారు. ఆర్థికంగా సుభఫలితాలు ఉన్నాయి. ఆచారాలకు పెద్దపీట వేస్తారు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆత్మీయులతో ఆనందంగా గడుపుతారు. కొందరు అదేపనిగా మిమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తారు. సలహాలకు తావివ్వకండి. స్ధానచలన సూచన. సుబ్రహ్మణ్యస్వామిని దర్శించండి.

మిగతా ప్రక్క పేజీలో . . .

34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు :**



అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తారు. చేపట్టే పనుల్లో వేగం అవసరం. కక్ష సాధనలో నలుగురినీ కలుపుకోవలసిన అవసరం ఉంది. ఆచారసంప్రదాయాలను గౌరవిస్తారు. నూతన వస్తు ప్రాప్తి కలదు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. చిన్నపాటి ఆరోగ్య సమస్యలు ఇబ్బందినిస్తాయి. చెడు సహవాసాలకు దూరంగా ఉండండి. **ఓం నమోనారాయణాయ** అంటూ జపించాలి.

**మకరం :**



అవరోధాలను పట్టించుకోక,పనిచేసుకపోతే అంతా సుఖమే. ప్రతి విషయంలోనూ లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ప్రణాళికద్వారా విజయాలకు దగ్గరవుతారు. ఒక వార్త మనసుకు సంతోషాన్ని ఇస్తుంది.ఖర్చులు, శత్రువులు పెరగకుండా చూసుకోవాలి. వృధాప్రయాణాలవల్ల కాలహరణం కాకుండా జాగ్రత్త పడాలి. తొందరపాటి నిర్ణయాలు పనికిరాదు. ఆరోగ్యంపై శ్రద్ధ పెంచాలి. శివారాధన సుభప్రదం.

**కుంభం :**



రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలి. వృధాప్రయాణాలు తప్పవు. ఒకవార్త మానసిక ప్రశాంతతను తగ్గిస్తుంది.ఇబ్బంది పెట్టేవారిని దరి చేరనీయరాదు. ముఖ్యమైన విషయాల్లో అనుభవజ్ఞులు సలహాలు అమృత గుళికల్లా పనిచేస్తాయి. ధైర్యసాహసాలతో విజయం సాధిస్తారు. అనారోగ్య సమస్యలు రాకండా జాగ్రత్తపడాలి. చక్కటి ఆర్థిక ప్రణాళికలతో సమస్యలు తగ్గుతాయి. శివారాధన శుభప్రదం.

**మీనం :**



అడుగడుగున ఆటంకాలు తొంగిచూస్తుంటాయి. కొన్ని విషయాల్లో స్పష్టత లోపిస్తుంది. అయినా కూడా విజయం మీదే అవుతుంది. ధనలాభం కలుగుతుంది. జాగ్రత్త పడకపోతే ఖర్చులు అధికమవుతాయి. మాటలు అదుపులో ఉంచుకోవాలి. శత్రువుల వల్ల ఒకటీ, రెండూ ఆటంకాలు ఉన్నా అది మిమ్మల్ని ఏమీ చేయలేవు. దగ్గరి వారి వల్ల మోసం జరిగే ఆస్కారం ఉంది. ఆరోగ్యమే మహాభాగ్యమని మరువరాదు. విఘ్నేశ్వరుని ప్రార్థన సుభప్రదం.


**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4+5**

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వివాహబంధ:-4.

600మంది వధూవరుల జాబితా అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి

ఉపయోగపడుతుంది. **రెండూకలిపి**

వెల రూ.500/-,కావలసిన వారు సంప్రదించగలరు-

*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*


## సంపాదకునితో ముఖాముఖి

ఈ శీర్షికను అతి త్వరలో ప్రారంభిస్తున్నాము. ఏ విషయాలపై అయినా మీరు క్లుప్తంగా, గుండ్రటి అక్షరాలతో వ్రాసి పంపండి.

ప్రశ్న అర్ధవంతంగా ఉండాలి.

ఒక పోస్టుకార్డు మీద మాత్రమే వ్రాసి పంపాలి.

*సంపాదకులనితో ముఖాముఖి,కేరాఫ్ యజ్ఞోపవీతం,శివాలయం వాధి,మార్కాపురం-523313,ప్రకాశంజిల్లా,ఏ.పి,కు పంపండి.*


**ఇంటర్‌నెట్‌లో**

**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,3నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.

కేవలం **రూ.1050/-** మాత్రమే.

**వివరాలకు:**

సెల్:9966250595

## యజ్ఞోపవీతం వివాహబంధం

## వధువు కావలెను

**1.**వైదికి-వెలనాడు-కౌసికస-మల్లాది రాజా వంశీకృష్ణ-8-9-1991-ఉదు॥ 10.30ని॥లకు-సింహరాశి-పుబ్బా-2వ పాదం-బి.టెక్-కార్జినెంట్ సాఫ్టవేర్ కంపెని-నెలకు రూ. 25వేలు-**కా.వి:** బి.టెక్/బి.యస్.సి., సాంప్రదాయం,**కాంటాక్టు:** యం.శ్రీనివాస మూర్తి,సెల్:9989578337. మేనత్త: చింతలపాటి అమరనాథ్, రామకృష్ణాపురం,3వలైన్,దేవీనగర్ రోడ్,విజయవాడ-సెల్:9247806695, తల్లి:8179495262.(6-3)

**2.**వైదికి-తెలగాణ్యులు-శ్రీవత్సస--జిగురు అపర్ణ-17-4-1987-ఉదు॥ 9.10-అనూరాధ-3వ పాదం-హైదరాబాద్-5.3" -యం.యస్.సి.,(కెమిస్ట్రీ),లెకచరర్ సాయిచైతన్య,సత్తెనపల్లి,నెలకు.రూ. 12వేలు,**కా.వి:**సాఫ్టవేర్,బ్యాంకు/డైవర్స్ గాని **కాంటాక్టు:** ప్రతాపసింహశాస్త్రి,4-5-71,గోపిరెడ్డి వీధి,సత్తెనపల్లి,సెల్:9293134990.9246333360.

**3.**వైదికి-వెలనాడు-హరితస-వేమూరి లక్ష్మీప్రసూన-6-5-1992-ఉదు॥10.25-మృగశిర-4వ పాదం-కాకినాడ-ఎరుపు- 4.11",యం.టెక్.,(ఫుడ్ టెక్నాలజి),**కా.వి:** సాప్టవేర్ ఇంజనీర్,**కాంటాక్టు:** వి.కృష్ణమోహన్,ప్లాట్ నెం.201,సీతారామా ఎన్‌క్లేవ్, నిజామ్‌పేట,హైదరాబాద్,సెల్: 8008504601,9717266868.

**4.**వైదికి-తెలగాణ్యులు-కౌండిన్యస-లంకా లక్ష్మీసాయిభారతి-10-1-1995-మధ్యా॥ 3.40-ఒంగోలు-భరణి-1వపా॥ ఎరుపు-5.4"-యం.యస్.సి.,(ఫిజిక్స్),**కాంటాక్టు:** లంకాశ్రీమన్నారాయణ,కరస్పాండెంట్ మరియు హెడ్మాస్టర్, యు.పి.స్కూలు, రామకూర్-పంగలూరు మండలం,ప్రకాశంజిల్లా-సెల్:9492278771.**కా.వి:** ప్రభుత్వ/బ్యాంకు,

**5.**వైదీకి-తెలగాణ్యులు-ఆత్రేయస-రామప్రోలు తేజస్విని-17-2-1992-ఉదు॥2.42- విజయవాడ-పుష్యమి-5.3" -బి.టెక్., -సాఫ్టవేర్ ఇంజనీర్, టి.సి.యస్,**కాంటాక్టు:** ఆర్.శ్రీనివాస,2ఏ,రోహిత్ రెసిడెన్సీ,ఏ.యస్.రావు నగర్,కూకట్ పల్లి -72,సెల్:9849653098,8330900300.**కా.వి:** సాఫ్టవేర్ ఇంజనీర్.

## వరుడు కావలెను

**1.**హరితస-నీలమరాజు సంతోషిణి రూప-28-6-1989-ఉదు॥ 9.10-చిలుకలూరి పేట-అశ్వని-3వ పాదం-5.5"-బి.యస్.సి.,యం.యస్,సి,(మొదటి సం॥)-**కా.వి:** సాఫ్టవేర్ ఇంజనీర్/ప్రభుత్వ ఉద్యోగి,**కాంటాక్టు:** యన్.యస్.కె.మూర్తి, సీనియర్ జర్నలిస్ట్, హిందూ పత్రిక,ఇం.నెం.4-7,హెచ్/ఓ యాడవల్లి వెంకట సుబ్బయ్యశాస్త్రి,నియర్ మాంటిస్సోరి పబ్లిక్ స్కూలు,కొత్తపేట,ఒంగోలు-2,సెల్:9052706192.

**2.**హరితస-తొండపి వెంకటసాయిదీప్తి-22-11-1998-మధ్యా॥2.45-పూర్వాషాఢ-4వ పాదం-4.8"-ఇంటర్- **కా.వి:** ప్రభుత్వ ఉద్యోగి-**కాంటాక్టు:** తొండపి మల్లికార్జునరావు,కేరాఫ్ అగశ్యరాజు వెంకట కృష్ణరావు,రిటైర్డ్ వి.ఆర్.ఓ,నియర్ జూనియర్ కాలేజి,కనిగిరి రోడ్,పామూరు,ప్రకాశంజిల్లా-సెల్:9948658673.

3.ఆత్రేయస-ప్రతిపాటి సాయిలక్ష్మీసుగుణ- 21-6-1996-మధ్యా॥ 1గంట-సంతనూతలపాడు-మఖ-2వ పాదం,5.4"-తెలుపు-బి.యస్.సి,**కా.వి:** 4-5వయసు తేడా,ప్రభుత్వ ఉద్యోగి/సాఫ్టవేర్ ఇంజనీర్,**కాంటాక్టు:**పి.వి.సత్య నారాయణ మూర్తి, పోలీసు డిపార్టుమెంట్ పంచవటి అపార్టుమెంట్,ప్లాట్ నెం.303,సమతా నగర్,7వలైన్,ఒంగోలు ,సెల్:9177571937.టవర్స్-6-2,11వ లైన్,సిమ్లానగర్, గుంటూరు,సెల్:9441376264.

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన**
**సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .**
**ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా **20**వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స మాత్రమే పంపండి.*
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు

# వధువుల సమాచారం

**1.**వైదికి,తెలగాణ్యులు,దీపాల వెంకటనాగ శ్రీవిద్యాపావని,ద్వితీయ వివాహం,కాశ్యపస,20-12-89,ఉదు॥ 10.30 లకుచతెనాలి, ఉత్తర 3వ పాదం, చామనఛాయ,5.6", బి.యస్.సి,కంప్యూటర్స్,**కా.వి:** ఏ ఉద్యోగమైనా ఫర్వా లేదు.ఏశాఖయైనా ఫర్వాలేదు. ఒక కుమార్తె ఉంది. ఆపిల్ల ను మా తల్లితండ్రులు చూసుకుంటారు.**కాంటాక్టు:** వి.సుబ్రహ్మణ్యం, ఇం.నెం.7-564/1,నియర్ యం.ఆర్.ఓ. ఆఫీసు, గుంటూరు జిల్లా,సెల్: 996615 9512. 9703 239442.

**2.**వైదికి-వెలనాడు-వడపల్లి వెంకట శ్రీవల్లి-కాశ్యపస-18-3-1992-పుబ్బా-4వ పాదం-5.2"- బి.టెక్., -ఫెయిర్- ఎగ్జిగ్యూటివ్ అపోలో-నెలకు.50వేలు,**కా.వి:** బి.టెక్:/పి.జి/సాఫ్టువేర్/,వైదికి,**కాంటాక్టు:** వి.వి. రమణప్రసాద్,యల్.ఐ.జి-2/10,బి.కె. గూడా,యస్.ఆర్.నగర్,హైదరాబాద్,సెల్:9391067577.

**3.**వైదికి-వెలనాడు-కాపూరి లలిత-**డైవర్సీ**-గౌతమస-17-7-1980-మధ్యా॥ 1.30-విజయవాడ-ఉత్తర-2వ పాదం,చామనఛాయ-5.1"-యం.యస్.సి.,-**కా.వి:** ఏదైనా ఉద్యోగం,**కాంటాక్టు:** కె.సరస్వతి,స్రవంతి అపార్టు మెంట్-ప్లాట్ నెం.104,2/17,బ్రాడీపేట,గుంటూరు,సెల్:9133613060.

**4.**వైదికి-వెలనాడు-సోమయాజుల లక్ష్మీ శ్రీదేవి-ఆత్రేయస-22-5-1992- 7.10పి.యం,-గుంటూరు- శ్రవణా-2వ పాదం,తెలుపు-5.5"-బి.యస్.సి.,యం.బి.ఏ.,-మద్రాస్‌లో ఉద్యోగం-**కా.వి:** సాఫ్టువేర్/ ప్రభుత్వ ఉద్యోగం చెన్నైయ్‌లోనే ఉండాలి,**కాంటాక్టు:** యస్.శ్రీరామమూర్తి,ఇం.నెం.16-27-26,పాత గుంటూరు-522501 ,సెల్:9032900680,970 4078572.

**5.**వైదికి-వెలనాడు-కంభ:పాటి మానససాయిశ్రీ-శాండిల్యస-11-4-1995-2.10పి.యం,గుంటూరు-మఖ-2వ పాదం-ఎరుపు-5.4"-యం.ఏ(హింది) యం.బి.ఏ,**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగం,మంచి అందం,మాశాఖే ఉండాలి, **కాంటాక్టు:**కె.యస్.వి.యస్.భానుమూర్తి,2వలైన్,5వ క్రాస్‌రోడ్,ఇంటి.నెం.6-2-5,శివా అపార్టుమెంట్,జి.యఫ్-1, (ఫ్లాట్),కెనడీస్కూలు ఎదురుగా,గుంటూరు-2,సెల్:9949915074.

**6.**వైదికి-తెలగాణ్యులు-బట్టుపల్లి దీప్తి-శ్రీవత్సస-27-3-1992-ఉదు॥ 6.35-గుంటూరు-పూర్వాషాడ-3వ పాదం,తెలుపు -5.6"-యం.టెక్.,కమ్యూనికేషన్ అండ్ సిగ్నల్ ప్రాసెసింగ్,చెన్నైయ్,**కా.వి:** యం.యస్/ యం.టెక్,5.6"పైన ఎత్తు,అన్ని శాఖలూ ఆమోదమే.**కాంటాక్టు:** జి.తివిక్రమశర్మ,ఇం.నెం.డబ్ల్యు.బి.3-93/ 1ఏ,వివేకానంద కాలని రోడ్,బాపట్ల,గుంటూరు జిల్లా, సెల్:7386510364.0863-224548.

**7.**వైదిక-వెలనాడు-ఇంగువ సావిత్రి-శవనస-20-5-1987-5.05పి.యం-గుంటూరు,శతభిషా-1వ పాదం- చామన ఛాయ-5.6"-***యం.బి.బి.యస్.***,అనస్టేస్టియా,యం.డి.,-**కా.వి:** మాశాఖవారే కావలెను,**కాంటాక్టు:** వి.దత్తా త్రేయశర్మ, ఇం.నెం.1-36-10,మారుతీనగర్,2వలైన్,గుంటూరు-6, సెల్:9985364400, 998972 7011.

**8.**వైదికి-వెలనాడు-కౌసికసస-శ్రీపాద లలిత అలేఖ్య-2-1-1993-6.29 పి.యం-రేపల్లి-అశ్వని-2వ పాదం-5.2"- బి.టెక్-కాగ్నిజెన్ట్ టెక్నాలజీస్-చెన్నయ్-వార్షికంగా రూ.3.85లక్షలు,**కా.వి:** బి.టెక్/యం.టెక్/ యం.సి.ఏ,సాఫ్టువేర్ ఇంజనీర్, **కాంటాక్టు:**రామచంద్రావు,సెల్:9246422057,9849229449.

**9.**వైదికి-వెలనాడు-కౌండిన్యస-లంకా ప్రసన్న-21-10-1993-1.55ఏ.యం-రావులపాలెం-పూర్వాషాడ-1వ పాదం- చామనచాయ-5.4"-యం.యస్.సి(స్టాటిస్టిక్స్),-గ్రామీణబ్యాంకు పి.ఓ,స్కేల్ ఆఫీసర్--**కా.వి:** పి.యఫ్.యు/బ్యాంకు/ప్రభుత్వ ఉద్యోగం,**కాంటాక్టు:** యల్.వి.సుబ్బారావు,రాజమండ్రి, సెల్:9440263036, 9491068657.

**10.**వైదికి-తెలగాణ్యులు-కామకాయన-కొలచలం సౌమ్య-30-1-1991-5.2"- బి.టెక్-(సి.యస్.సి)-తెలుపు -సాఫ్టువేర్ ఇన్‌ఫోసిస్-వార్షికంగా రూ.4లక్షలు,**కా.వి:** వైదికి/వెలనాడు,బి.టెక్,లేదా అంతకంటే ఎక్కువ, 5.6"-హైదరాబాద్ లేదా బెంగళూరు లేదా మైసూరులో వుండాలి,సాంప్రదాయ కుటుంబం,**కాంటాక్టు:** కె.యస్.ఆర్.శర్మ,రిటైర్డ్ టెక్నికల్ మేనేజర్, ఇ.సి.హెచ్, హైదరాబాద్,సెల్:9666169098,040-27122139.

# వరుల సమాచారం

**1.** వైదీకులు-వెలనాడు-శిష్ఠా సాయికృష్ణ-కౌండిన్యస-15-4-1990-మధ్యా॥ 2.30-గుంటూరు-జ్యేష్ఠ-4,ఛామనచాయ -5.4"-ఐ.ఐ.టి.ఎలక్ట్రికల్ మైవా గ్రూప్స్,పి.ఆర్.ఓ,నెలకు రూ.22వేలు,**కాంటాక్టు:** ఎస్.ఉమాదేవి,1/12,బ్రాడీపేట,బ్రాహ్మణ సేవా సంఘం, గుంటూరు,సెల్: 9618741425,0863-2241429.

**2.** వైదీకి-వెలనాడు-లంకా రవికిరణ్-18-10-1988-ఉద॥3.45-గుంటూరు-పూర్వాషాడా-3,ఛామనచాయ-5.7"-బి.టెక్.,(సి.యస్.ఐ.టి),సాఫ్టవేర్ ఇంజనీర్-(సి.టి.యస్),వార్షికంగా రూ.14లక్షలు,**కా.వి:** మాశాఖవారే కావలెను,**కాంటాక్టు:** యల్.విజయలక్ష్మి,ఇం.నె.12-23-10,పువ్వాడవారివీధి,కొత్తపేట,గుంటూరు,సెల్:9704718322.

**3.** వైదీకి-వెలనాడు-హరిపవన్ కుమర్-శాండిల్యస-18-9-1986-12.87పి.యం- పూర్వాభద్ర-4,ఛామనచాయ- 5.3"-బి.టెక్., ఆడిటర్ (రైల్వే),వారిషకంగా రూ.5లక్షల50వేలు,**కా.వి:** ఉద్యోగి,గుంటూరు/కృష్ణాజిల్లా,మాశాఖ వారే కావలెను.**కాంటాక్టు:**బి. అప్పాజి,డిప్యూటీమేనేజర్,యస్.బి.ఐ.,టి.యన్.ఆర్.ఫన్క్షన్‌హాలు,గాంధీనగర్,ఐ.టి.సి బిల్డింగ్ వెనుక వైపు,యలమంచిలి-531055,సెల్:9989942076,08931-231213.

**4.** వైదీకి-వెలనాడు-ఆలమూరి శివనాగరాజు-భారద్వాజస-18-2-1990-రాత్రి॥ 9.30-గుంటూరు-చిత్త-3,5.5"- డిప్లొమా, ఇ.సి.ఇ., మరియు బి.టెక్,డా॥రెడ్డి మెరికల్,రూ.6లక్షల47వేలు,**కా.వి:** ఏదైనా డిగ్రీ,మాశాఖవారే కావలెను, **కాంటాక్టు:** ఏ.శివరామకృష్ణమూర్తి,ఇంనెం.26-41-62/3,4/6,,ఏ.టి.అగ్రహారం,గుంటూరు- 522004,సెల్:9849 514265.

**5.** వైదికి-వెలనాడు-కప్పగంతు గౌరీరవిశంకర్,కౌశికస-15-3-1985-4.45పి.యం,నరసరావుపేట- పూర్వాషాడ-3, చామనచాయ-5.5"-బి.కామ్.,(యం.బి.ఏ)-ఫైనాన్షియల్ అకౌంటెంట్,స్వంత ఇల్లు,సం॥కి.2లక్షల 90వేలు,**కా.వి:** ఇంటర్, గృహిణి,5.3" ఎత్తు,మాశాఖవారే కావలెను,**కాంటాక్టు:** కె.ఆంజనేయశాస్త్రి,ఇం.నె.34-658,భావన రుషీనగర్,ఏ.యం.జి.వైద్య శాల,ఎదురుగా,చిలుకలూరిపేట,సెల్: 9642273276.

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:........................................................................................

పుట్టిన తేది:.........................

నెల:..............................సంవత్సరం:..................................

శాఖ.................................. గోత్రం:..............................

నక్షత్రం:..................................

చదువు:........................................

ఎత్తు:..................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:...................................................................

.............................................................................................................................

పూర్తి చిరునామా::-........................................................................................

.............................................................................................................................

ఫోన్:...........................సెల్:...................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

**Type-5**

## బ్రాహ్మణ సేవా సంఘ నిర్వాహకులకు శుభవార్త.

యజ్ఞోపవీతం పత్రికకు 10 మంది వార్షిక చందాలు రూ. 2000/- కట్టించిన వారికి ఒకరికి ఏడాది పాటు పత్రిక ఉచితంగా పంపగలం. అలా 20 మందికి ఇద్దరికి, 30 మందికి ముగ్గురికి, 40 మందికి 4 గురికి, 50 మందికి 5 మందికి యజ్ఞోపవీతం పత్రిక ఉచితంగా పంపబడును. అంతేగాక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారుల ఫోటోలతో సంఘం గురించి, సంఘ కార్యక్రమాలను ఒక పేజీల్లో ఉచితంగా ప్రచురించబడును.

**Type-6**

## యజ్ఞోపవీతం మరియు సాయిసన్నిధి రెండు పత్రికలకు

జీవిత చందా రూ. 2000/-. రూ. 2000/- మొత్తం రూ. 4000/- చెల్లిస్తే యజుర్వేద సంధ్యా వందనం వి.సి.డి. + సంధ్యా వందన పుస్తకం + గాయిత్రిమాత ఫోటో + శ్రీ సాయి సత్‌చరిత్ర పారాయణ గ్రంథం + బాబా ఒరిజనల్ ఫోటో + బాబా మల్టీకలర్ ఫోటో పంపుతూ మీరు సూచించే ఇద్దరు వ్యక్తులకు సాయిసన్నిధి, యజ్ఞోపవీతం పత్రికలు ఏడాది పాటు ఉచితంగా పంపబడును.

ఈ సదవకాశం అక్టోబరు 1 నుండి డిశంబరు 31 వరకు మాత్రమే.

యజ్ఞోపవీతం + సాయిసన్నిధి పత్రికలు 2 సం॥రాలు రూ. 800/-లు చెల్లించిన సాయిబాబా పారాయణ గ్రంథం + బాబా ఫోటో ఉచితంగా పంపబడును.

# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 5

విడుదలయ్యింది!




ఈ ప్రత్యేక సంచికలో
సుమారు 600 మంది అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు,
వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.
ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును.
ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.



ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును.

ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాల వారు 320/- కట్టిన రిజిస్టర్ పోస్టు ద్వారా పంపబడును

Licenced to Post Without Prepayment No. PMGM/RNP/Yagnopaveetham -2016-2018 Despatch Date : every Month 4th
October 2017 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postal Licence No. L/RNP/YV/NDL-2/1-1-2017 to 31-12-2019




ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ

# విజయవంతంగా నిర్వహించబడుతున్న బ్రాహ్మణ సంక్షేమ పథకాలు





















ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ, ఎండోమెంట్ కమిషనరేట్ కార్యాలయ ప్రాంగణం, గొల్లపూడి, విజయవాడ-1.
వివరణాత్మక మార్గదర్శకాలు మరియు నమోదు కొరకు : WWW.andhrabrahmin.ap.gov.in Toll Free No. 1800 108 3579


Edited, Printed, Published & Owned by :Oruganti Mallik, 5/51, Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor : ORUGANTI MALLIK

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.